

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటిp11 | సంచిక 95a

మంగళవారం | 30 జనవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : చతుర్దశి రా.10.12, పునర్వసు రా.8.18, వర్జ్యం ఉ.9.07 నుంచి 10.35 వరకు, తిరిగి తె.3.45 నుంచి 5.15 వరకు రాహుకాలం: సా.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు సూర్యోదయం : ఉ.6.52 గం; సూర్యాస్తమయం: సా. 6.06 గం.


ఏకాభిప్రాయంతోనే జమిలి

సాధికారతే నా ప్రభుత్వ మంత్రం

- ఉభయ సభలను ఉద్దేశించి తొలిసారి ప్రసంగించిన రాష్ట్రపతి
- ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- ప్రభుత్వ విజయాలను కొనియాడిన రామ్‌నాథ్ కోవింద్
- దేశం అభివృద్ధి బాటలో నడుస్తోందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత తొలిసారి రామ్‌నాథ్ కోవింద్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, పథకాల గురించి ఆయన ప్రస్తావించారు. పేదలు, ఉన్నత వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, రైతులకు ప్రభుత్వం అండగా ఉండి, వారి ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. వారి అవసరార్థం ప్రవేశపెట్టిన ఇనామ్ పోర్టల్‌కు మంచి ఆదరణ లభించిందని పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలను ప్రోత్సహిస్తూ, దేశ అభివృద్ధిలో వారిని భాగం చేయాలని రామ్‌నాథ్ కోవింద్ వివరించారు. దేశ స్వప్నాలను సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని, ట్రిపుల్ తలాక్ బిల్లు ఆమోదం పొందుతుందని తాను ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల గురించి తన ప్రసంగంలో ఎక్కువగా ప్రస్తావించారు. ఆదివాసీలు, గ్రామీణులు, వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, మైనారిటీల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, ప్రయోజనాలు, వాటిలో సాధించిన విజయాల గురించి ఆయన చెప్పారు. ముస్లిం హజ్ యాత్రలో ప్రభుత్వం చేసిన మార్పుల కారణంగా ముస్లిం మహిళలకు ప్రయోజనం చేకూరిందని ఆయన అన్నారు. రామ్‌నాథ్ కోవింద్ ప్రభుత్వ విజయాలను వివరిస్తుండగా, సభ్యులంతా బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు.





పార్లమెంట్‌లో తొలిసారిగా రాష్ట్రపతి కోవింద్ ప్రసంగం: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలిసారిగా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కోవింద్ మాట్లాడుతూ, మైనారిటీ, పేద ప్రజలను బుజ్జగించేందుకు ప్రభుత్వం పని చేయడం లేదని, వారి సాధికారతే తమ ప్రభుత్వ మంత్రమని చెప్పారు. 'ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం స్థిరపడలేదని

మిగతా 6లో

కుర్రోళ్లకు ఆల్ ది బెస్ట్



6లో

- నేడు అండర్ 19 వరల్డ్ కప్ క్రికెట్ సెమీ ఫైనల్
- భారత్, పాక్ మధ్య మ్యాచ్

పశ్చిమ బెంగాల్‌లో ఘోర ప్రమాదం



11లో

- బస్సు నదిలో పడి 36 మంది దుర్మరణం
- పలువురి ఆచూకీ గల్లంతు
- సహాయక చర్యలు ముమ్మరం

హైదరాబాద్‌లో దారుణం



6లో

- భార్య, అత్త, కుమార్తెను హత్య చేసిన వ్యక్తి
- భార్యపై అనుమానంతోనే
- పరారీలో నిందితుడు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


వచ్చే ఏడాది 7.5 శాతం

లోక్‌సభలో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన జైట్లీ

- ఆర్థిక సర్వేను లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి
- 2018-19లో జీడీపీ వృద్ధి 7-7.5 శాతం మధ్య ఉండవచ్చని అంచనా
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇది 6.5 శాతం
- లోక్‌సభ సమావేశాలు గురువారానికి వాయిదా

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ 2018 ఆర్థిక సర్వేను సోమవారం మధ్యాహ్నం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ 2018 ఆర్థిక సర్వేను లోక్ సభలో ప్రవేశపెట్టారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనని సర్వేలో తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గానూ 6.75 శాతం వృద్ధి రేటు నమోదు అయ్యే అవకాశముందని పేర్కొన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు 7 నుంచి 7.5 శాతం ఉండవచ్చని అంచనా వేశారు. దేశంలో ఇటీవల చోటు చేసుకున్న జీఎస్టీ, బ్యాంకుల రీక్యాపిటలైజేషన్ వంటి భారీ సంస్కరణ వల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోందని, వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ మరింత బలోపేతమయ్యే అవకాశముందని సర్వేలో

మిగతా 6లో



రెండేళ్లలో బ్యాంకు ఖాతాలకు సొమ్ము

సార్వత్రిక ఆదాయ పథకం రానుంది : అరవింద్ సుబ్రమణియన్

సర్వే ముఖ్యాంశాలు :



- 2018-19 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 7 నుంచి 7.5 శాతం మధ్య ఉండవచ్చు.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇది 6.5 శాతానికి చేరుకుంటుంది.
- మధ్య కాలికంగా దృష్టి సారించాల్సిన రంగాలు - వ్యవసాయం, విద్య, ఉపాధి. వీటికి అధిక ప్రాధాన్యత ఇస్తాం.



- పెరుగుతున్న చమురు ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి.
- సౌదీ ఆరామ్‌కో లిస్టయితే చమురు ధరలు మరింత పెరగవచ్చు.
- ప్రత్యక్ష పన్నుల వసూలు లక్ష్యాన్ని ఈ ఆర్థిక సంవత్సరం చేరుకునే అవకాశం.



- జీడీపీ వృద్ధి కోసం గత ఏడాది కాలంగా అనేక సంస్కరణలు చేపట్టాం.
- 2017-18లో ఎగుమతులు వృద్ధి రేటు 12.1 శాతంగా ఉండనున్నట్లు తెలిపింది.
- తొలిసారి భారతీయ చరిత్రలో మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు దేశీయ ఎగుమతుల్లో 70 శాతాన్ని నమోదు చేసినట్టు పేర్కొంది.



- 2019 ఆర్థిక సంవత్సరంలో సగటున క్రూడ్ ఆయిల్ ధరలు 12 శాతం పెరిగే అవకాశం ఉందని సూచించింది.

ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన అనంతరం లోక్‌సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు.

ఉద్యమంగా జల సంరక్షణ

- 116 రోజులు ముమ్మరంగా నీటి నిర్వహణ పనులు
- చెరువుల నుంచి చెక్‌డ్యాంల వరకు మరమ్మతులు
- వచ్చే నెల నుంచి చేపట్టాలని చంద్రబాబు ఆదేశం




(అమరావతి-సూర్య ప్రధాన ప్రతినిధి) : జలవనరుల సంరక్షణతో ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 400 కోట్ల విలువైన విద్యుత్ ఆదా చేశామని, ఇదే స్ఫూర్తితో సమర్థ నీటి నిర్వహణ పనులను వచ్చే నెల నుంచి 116 రోజుల పాటు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలు పెంచగలగడం ద్వారా వ్యవసాయ విద్యుత్ వినియోగంలో మిగులు సాధించడం ప్రభుత్వ విజయంగా అభివర్ణించిన ముఖ్యమంత్రి నీరు-ప్రగతి కింద కాలువలు, చెరువులు పటిష్ట పరచడంతో పాటు చెక్‌డ్యాంలకు మరమ్మతులు వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్దేశించారు. నీటి నిర్వహణ కమిటీలను తక్షణం నియమించి ఈ పనుల పర్యవేక్షణ బాధ్యతను అప్పగించాలని చెప్పారు. 116 రోజుల లక్ష్యం పూర్తయిన వెంటనే జూన్‌లో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సగటున 10.45 మీటర్ల లోతున భూగర్భజలాలు వున్నాయని అధికారులు వివరించగా, వంద మీటర్ల కన్నా

మిగతా 6లో

ప్రపంచం దృష్టికి తీసుకెళ్తా

- చేనేత కార్మికులకు పవన్ హామీ
- ధర్మవరంలో పర్యటించిన పవన్ కల్యాణ్
- అంతకుముందు పుట్టపర్తి సత్యసాయి సమాధి దర్శనం



6లో

అంత ఇంతే!



ఆయన సిఎం అవడానికి ఇంకెన్ని కిలోమీటర్లు దూరముందో సార్...

అమరావతికి రండి

- లాస్ ఏంజెల్స్‌లో లోకేశ్ పెట్టుబడుల వేట
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించండి
- ఎన్ఆర్ఐలను ఆహ్వానించిన మంత్రి లోకేశ్



(వెలగపూడి-సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌లో కాలుష్యం తగ్గించేందుకు రానున్న రోజుల్లో ప్రభుత్వ పరంగానూ ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించనున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన లాస్ ఏంజెల్స్‌లో ఇన్వెస్ట్మెంట్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. సిస్ ఇంటెలి

మిగతా 6లో

జగన్ పాదయాత్ర @1000 కిమీ

- ప్రజాసంకల్పయాత్ర 1000 కిలోమీటర్లు
- జనసంద్రమైన సైదాపురం
- వెంకటగిరిలో పైలాన్ ఆవిష్కరించిన వై.ఎస్.జగన్
- ఇప్పటికే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో ప్రజాసంకల్పయాత్ర పూర్తి
- ప్రజాసంకల్పయాత్ర 74వ రోజు దిగ్విజయం



నెల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రజాసంకల్పయాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. మూడువేల కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని ఆయన సోమవారం వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం వద్ద దాటారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, గ్రామస్థులు వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన సైదాపురంలో పైలాన్‌ను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్యాయాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలను సావధానంగా వింటూ వైఎస్ జగన్ పాదయాత్రను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. వైసీపీ అధికారంలోకి రాగానే రాజన్న తనయుడిగా ప్రజామోద పాలన అందిస్తామని భరోసానిస్తూ ముందు కెళ్తున్నారు. స్ఫూర్తిదాయక హామీలతో కొనసాగుతున్న వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో

మిగతా 6లో



కేటీఆర్‌కు దావోస్ ఆహ్వానం బూటకం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు (వరల్డ్ ఎకనమిక్ ఫోరం) రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం రాలేదని, ఆ సదస్సులో పాల్గొనే వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అలాగే కేటీఆర్ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకొని అక్కడ పాల్గొన్నారని అక్కడ ఆయనకు అపూర్వ స్వాగతం, అరుదైన అవకాశం అంటు బూటకపు ప్రచారాలు చేసుకొని మోసం చేస్తున్నారని, దావోస్ ఆహ్వానం బూటకమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. అక్కడ వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని చెబుతున్న మాటలు పూర్తిగా అబద్దం, నాటకాలు ఆడుతున్నారని బి.ఆర్ శెట్టి అనే వ్యాపారి 4 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారని ఇదంతా బూటక ప్రచారమని ఆయన దుయ్యబట్టారు. సోమవారం గాంధీభవన్‌లో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామ సర్పంచ్ టిఆర్ ఎస్ నాయకులు పద్మ, జహంగీర్లతోపాటు పలువురు వార్డు సభ్యులు వందలాది మంది టిఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలు చేరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బి.ఆర్ శెట్టి అనే వ్యాపారి పెట్టుబడులు పెట్టినట్టు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన గతంలో ప్రదానమంత్రి మోడీ నియోజవకర్గంలో వారణాసిలో 3 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టినట్టు ప్రచారం చేశారని అక్కడ మూడు రూపాయలు కూడా రాలేదని, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కూడా పెట్టుబడులు పెట్టినట్టు ప్రచారం చేశారని అక్కడ ఒక్క పైసా రాలేదని అన్నారు. ఇకపోతే కర్నాటకలో గతంలో యద్యురప్పతో కలిసి భూకుంభకోణంలో బి.ఆర్ శెట్టి ఇరుక్కున్నారని అలాంటి వ్యక్తి ఇక్కడ పెట్టుబడులు పెట్టినట్టు ప్రచారం చేసుకోవడం మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేటిఆర్, కేసిఆర్ కుటుంబం విలాసాలకు అలవాటు పడ్డారని ప్రజల సమస్యలు వారికి పట్టింపులేదని, కేటిఆర్ సూటు, బూటు వేసుకొని జపాన్, ఉత్తర కొరియా అంటు తిరిగుతున్నారని, కేసిఆర్ ఏమో 500 కోట్లతో ప్రగతి భవన్ నిర్మించుకొని విలాసాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

15 శాతం వృద్ధి సాధించడం సులభమే

- నీరు - ప్రగతి,వ్యవసాయంపై

టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

(అమరావతి-సూర్య ప్రత్యేక ప్రతినిధి): ఈ ఏడాది తొలి అర్ధసంవత్సరంలో 11.5శాతం వృద్ధి సాధించాం, 62 శాతం ప్రజల్లో సంతృప్తికి చేరుకున్నాం. ఇంకా 18శాతం సంతృప్తి సాధించాలి. ఈ స్ఫూర్తిని ఇదేవిధంగా కొనసాగించాలి. 15శాతం వృద్ధి, 80శాతం ప్రజా సంతృప్తి లక్ష్యంగా అందరూ పనిచేయాలి. సక్రమంగా పనిచేస్తే 15శాతం వృద్ధి సాధించడం సులభమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం తన నివాసం నుంచి నీరు-ప్రగతి, వ్యవసాయం పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గతనెలలో 5శాతం సంతృప్తి ప్రజల్లో పెరిగిందని, ఏప్రిల్ నాటికి మరో 5శాతం సంతృప్తి చెందేలా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. పెన్షన్లపై సంతృప్తి గతనెలలో ఉన్నట్లే 79శాతం ఉండగా, ఈనెలలో రేషన్ పై సంతృప్తి 69శాతం నుంచి 76 శాతంకు పెరగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జన్మభూమిలో వచ్చిన వినతుల పరిష్కారంపై శ్రద్ధ చూపిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. జనవరి 31లోపుగా వినతులన్నీ పరిష్కారం అయ్యేలా కృషిచేయాలన్నారు.

ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ప్రకృతి వ్యవసాయం

ఇటీవల జరిగిన దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయం-ఆహార భద్రతపై ఫలప్రదమైన చర్చ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పెట్టుబడులు లేని ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ నమూనా ప్రపంచ దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రపంచంలో మేలైన విధానాలు, మెరుగైన పద్ధతులను అధ్యయనం చేసి వాటిని రాష్ట్రానికి తెస్తున్నామన్నారు. సకాలంలో సాగునీరు అందించాం, తొలకరికే సేద్యం పనులు ప్రారంభించాం,అందుకే పంట దిగుబడులు పెంచగలిగాం. ఈ ఏడాది వర్షాభావాన్ని అధిగమించి రాయలసీమ రైతాంగానికి సాగునీరు అందించడం సంతృప్తిగా ఉందని



ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ ఏడాది వేరుశనగ దిగుబడులు గణనీయంగా పెరిగాయంటూ వేరుశనగ, మినుము, అపరాల రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలన్నారు. పెరుగుతున్న పంట దిగుబడులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలలో గోడౌన్ల అందుబాటుపై కలెక్టర్లు శ్రద్ధ వహించాలన్నారు. ఎక్కడెక్కడ ఎంత విస్తీర్ణంలో గోడౌన్ల సదుపాయం ఉందో, ఎంత పెంచవచ్చో నివేదిక రూపొందించాలన్నారు. ఆక్వాలో కాలుష్యం బెడదను పూర్తిగా నిర్మూలించాలన్నారు.కాలుష్యం కారణంగా మన ఆక్వా ఉత్పత్తులకున్న ప్రాధాన్యత తగ్గే ప్రమాదం ఉందంటూ అజాగ్రత్తగా ఉంటే వృద్ధిరేటుపై గణనీయ ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అజాగ్రత్తగా ఉన్న చోట వెనుకబడుతున్నామని, జాగ్రత్తగా ఉన్న చోట ముందంజలో ఉన్నామని సోదాహరణంగా వివరించారు.

సొంతింటి కల నిజం చేయాలి

సొంత ఇల్లు ఉండాలన్న ఆలోచన అందరిలో ఉంటుంది. వారి కల నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇళ్ల నిర్మాణానికి ప్రజల్లో డిమాండ్ అధికంగా ఉంది. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నిజం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2016-17 ఎన్టీఆర్ గ్రామీణ్ ఇళ్ల నిర్మాణం 64శాతం మాత్రమే చేశారంటూ వందశాతం లక్ష్యం చేరుకోవాలని ఆదేశించారు. 2017-18, 2018-19 ఇళ్ల కేటాయింపులు వేగవంతం చేయాలన్నారు. ఫిబ్రవరిలో రెండవ విడత సామూహిక గృహ ప్రవేశాలు పండుగగా నిర్వహించాలన్నారు. అంగన్ వాడి భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని, నిర్మించిన ప్రతి అంగన్ వాడి భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆస్తుల కల్పన జరుగుతోంది ఆంధ్రప్రదేశ్ లోనే

ఇతర రాష్ట్రాలలో ఉపాధికి మాత్రమే నరేగా వినియోగిస్తున్నారు. మన రాష్ట్రంలో అటు ఉపాధి, ఇటు ఆస్తుల కల్పనకు నరేగా నిధులు సద్వినియోగం చేసుకుంటున్నాం. పంటకుంటల తవ్వకంలో మొదటిస్థానంలో ఉన్నాం. నరేగా నిధుల వ్యయంలో 3వస్థానంలో ఉన్నాం. పనిదినాల సంఖ్య మరింతగా పెంచుకోవాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జియో ట్యాగింగ్ చేశాకే నరేగా పనులను ప్రారంభించాలని, లేకపోతే ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. మెటీరియల్ కాంపోనెంట్ పనులు ఎక్కువ జరిగిన జిల్లాలలో లేబర్ కాంపోనెంట్ పెంచుకోవాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కల పెరుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో వ్యవసాయ, ఉద్యాన, పశుగణాభివృద్ధి, జలవనరులు, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల ముఖ్య కార్మదర్శులు రాజశేఖర్, చిరంజీవి చౌదరి, గోపాలకృష్ణ ద్వివేది, శశిభూషణ్,జవహర్ రెడ్డి, అనంత రాము, మల్లికార్జున రావు, హౌసింగ్ ఎండీ కాంతిలాల్ దండే, ఆర్థిక శాఖ అధికారిణి సునీత, సెర్ప్ సీఈవో కృష్ణమోహన్, రియల్ టైం గవర్నెన్స్ ప్రతినిధి బాలాజి, ఇతర అధికారులు,వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరిస్తాం

మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధి: వనపర్తి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. వనపర్తి జిల్లాలను అన్ని రకాలు అభివృద్ధి చేస్తామని ఆయన ఉద్ఘాటించారు. పెద్ద మందడి వెల్టూరు గ్రామంలో రూ. 3 కోట్లతో, చిట్యాల మండలంలో రూ. 6 కోట్లతో నిర్మించిన 5 వేల మెట్రిక్ టన్నుల వ్యవసాయ మార్కెట్ గోదాంను హరీష్‌రావు ప్రారంభిం చారు. బుద్దారం పెద్ద చెరువు నుంచి పెద్దమందడి మండలంలోని 21 గ్రామాలకు సాగునీరు అందించే బ్రాంచ్ కాలువలకు హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పామిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హరీష్‌రావు మాట్లాడారు.

రాష్ట్రంలోనే కరువు మండలాల్లో పెద్దమందడి మండలం ఒకటి. అలాంటి పెద్దమందడిలో కరువును తరిమేందుకు నిరంజన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పెద్దమందడి బ్రాంచ్ కెనాల్‌కు రూ. 20 కోట్లు నిధులు కేటాయించామని చెప్పారు. అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించారు. ఇటీవలే ఘనపురం బ్రాంచ్ కెనాల్‌ను రూ. 180 కోట్లతో రికార్డ్ టైంలో పూర్తి చేశామన్నారు. తిండి లేకపోయిన బతుకవచ్చు కానీ నీరు లేకపోతే కష్టమవుతుందన్నారు.

గడ్డి మొలవని పాలమూరు సస్యశ్యామలం

బీమా, కల్వకుర్తి, మైనర్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా వనపర్తి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరిస్తామని స్పష్టం చేశారు. ఒకప్పుడు గడ్డి మొలవని పాలమూరు జిల్లాలో ఇప్పుడు తుంగ మొలుస్తుందంటే.. నీటి ప్రవాహం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. ఈ జిల్లాలో వేరుశనగ అధికంగా పండుతుండటంతో.. ఎక్కువ మద్దతు ధర వచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. త్వరలోనే ఇక్కడే రాష్ట్ర ప్రభుత్వం.. వేరుశనగను కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. వనపర్తి మార్కెట్‌ను అన్ని రకాల వసతులతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

శంకర సముద్రం, కృష్ణ సముద్రం చెరువులను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. పెబ్బేరులో రూ. 6 కోట్లతో, వనపర్తిలో రూ. 6 కోట్లతో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలు, పెద్దమందడిలో రూ. 3 కోట్లతో, ఘనపురంలో రూ. 3 కోట్లతో ఐదు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించుకున్నామని హరీష్‌రావు వెల్లడించారు. సాగునీటి రంగంలో ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. నికర జలాలు పాలమూరు జిల్లాకు దక్కాలన్నదే సీఎం కేసీఆర్ తపన అని హరీష్‌రావు స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నరేళ్లలోనే ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించిందని గుర్తు చేశారు.

ఫిబ్రవరి 2న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పర్యటన

వెలగపూడి, సూర్య బ్యూరో : భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి మూడు రోజులపాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పర్యటించనున్నట్లు ప్రభుత్వ అదనపు కార్యదర్శి లెఫ్టినెంట్ కల్నల్ ఎం.అశోక్ బాబు తెలిపారు. ఆయన పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిబ్రవరి 2వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 1.55 గంటలకు ఢిల్లీ విమానాశ్రయం నుంచి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కి చెందిన ప్రత్యేక విమానంలో బయలుదేరతారు. సాయంత్రం 4.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ ఆయనకు ప్రముఖులు స్వాగతం పలుకుతారు. ఆ తరువాత అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి సాయంత్రం 4.50 గంటలకు విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలోని శంకర్ నేత్ర చికిత్సాలయానికి చేరుకుంటారు. 5 గంటలకు ఆ చికిత్సాలయంలో అదనపు సౌకర్యాలను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు ఆత్కూరు గ్రామం చేరుకుంటారు. ఆ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంతోపాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడ నుంచి బయలుదేరి సాయంత్రం 6.50 గంటలకు సర్వర్ణభారతి ట్రస్ట్ చేరుకుంటారు. ఆ రాత్రికి అక్కడే బస చేస్తారు. 3వ తేదీ శనివారం ఉదయం 7.45 గంటలకు సర్వర్ణభారతి ట్రస్ట్ నుంచి రోడ్డు మార్గంలో భయలుదేరి 8 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 8.30 గంటలకు పెదనందిపాడు హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 8.50 గంటలకు పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చేరుకుంటారు. 9.30 గంటలకు జరిగే కాలేజీ స్వర్ణోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 10.15 గంటలకు హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి 10.45 గంటలకు గుంటూరులోని ఓమెగా ఆస్పత్రి సమీపంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి



రోడ్డు మార్గంలో అగతవరప్పాడు ఒమేగా ఆస్పత్రికి చేరుకొని 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆంకాలజీ సెంటర్ ను ప్రారంభిస్తారు. ఆ తరువాత అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 12 గంటలకు జెకెసీ కాలేజీ వద్దకు చేరుకొని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ స్వర్ణోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. జెకెసి కాలేజీ నుంచి 2.15 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 3.15 గంటలకు స్వర్ణభారతి ట్రస్ట్ చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. 4వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు స్వర్ణభారతి ట్రస్ట్ నుంచి రోడ్డు మార్గంలో గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ ఆయనకు ప్రముఖులు వీడ్కోలు పలుకుతారు. అక్కడ 10 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుని, 12.35 గంటలకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాసానికి చేరుకుంటారు.

సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

అనంతపురం, మేజర్‌న్యూస్: జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన మూడో రోజు కొనసాగుతోంది. సోమవారంనాడు పుట్టపర్తిలో సత్యసాయి మహాసమాధిని పవన్ దర్శించుకున్నారు. అదే విధంగా సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. పుట్టపర్తి తర్వాత పవన్ హిందూపురం, ధర్మవరంలో పర్యటించారు. ధర్మవరంలో చేనేత కార్మికులను కలుసుకొన్న పవన్ వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఆ తరువాత హిందూపురంలో జనసేన కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

సత్యసాయి బాటలోనే జనసేన పయనం : పవన్‌కళ్యాణ్

సత్యసాయిబాబా చూపిన బాటలోనే జనసేన పయనిస్తుందని ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ వెల్లడించారు. సత్యసాయి సమాదిని దర్శించుకొన్న అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వాలు చేయలేని ఎన్నో పనులను



సత్యసాయిబాబా చేసి చూపించారన్నారు. సత్యసాయి స్ఫూర్తితోనే జనసేన సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా, రాష్ట్రం, దేశానికే పరిమితం కాకుండా సత్యసాయి సేవాసంస్థలు ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. రామకృష్ణ పరమహంస, సత్యసాయిబాబా ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇచ్చిన మహనీయులని కొనియాడారు. సత్యసాయిబాబా పేరుతో ఓ జిల్లాను ఏర్పాటు చేయాలనేది జనసేన పార్టీ అభిలాషని పవన్ పేర్కొన్నారు.

అరకువ్యాలీ కాఫీ రుచి చూడండి

- గిరిజనులను ఆదుకోండి
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు
- మార్కెట్ లోకి అరకువ్యాలీ ఇన్‌స్టంట్ కాఫీ ప్యాకెట్లు విడుదల
- కాఫీ బాగుంది, రోజూ తాగుతా: మంత్రి జవహర్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : అరకువ్యాలీ ఇన్ స్టంట్ కాఫీ సేవించి, రుచి చూసి, ఆస్వాదించి గిరిజనులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు. సచివాలయం 3వ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ సమావేశమందిరంలో సోమవారం మధ్యాహ్నం ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్ జవహర్ తో కలసి ఆయన అరకువ్యాలీ ఇన్ స్టంట్ కాఫీ 2 గ్రాములు, 10 గ్రాముల ప్యాకెట్లను మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులతోపాటు కాఫీ గింజలను సేకరించి, ప్రాసెసింగ్ చేయించి, మార్కెటింగ్ చేసి వచ్చిన లాభాలను వారికి అందించడమే గిరిజన సహకార సంస్థ(జీసీసీ) విధి అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ, ప్రోత్సాహంతో 2014లో రూ.90 కోట్ల టర్నోవర్ ఉన్న జీసీసీ వ్యాపారం రూ.247 కోట్లకు చేరుకుందన్నారు. ఈ ఏడాది రూ.317 కోట్లు, వచ్చే రెండేళ్లలో రూ.500 కోట్లు లక్ష్యం అని తెలిపారు. మూడు ఏళ్ల నుంచి అరకు కాఫీకి ప్రాచుర్యం లభిస్తోందన్నారు. ఈ రోజు అరకువ్యాలీ ఇన్ స్టంట్ కాఫీ 2 గ్రాముల ప్యాకెట్లు 4 లక్షలు, 10 గ్రాముల ప్యాకెట్లు లక్ష విడుదల చేస్తున్నట్లు



తెలిపారు. రెండు లక్షల ఎకరాల్లో కాఫీ సాగును ప్రోత్సహిస్తూ గిరిజనుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉంచడానికి రిటైల్ షాపులను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో సచివాలయంలో కూడా ఒక షాపును ఏర్పాటు చేస్తామని మంత్రి ఆనందబాబు చెప్పారు. మంత్రి జవహర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అరకు కాఫీ రుచిని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. పోడు, గంజాయి సాగు చేసుకొనో గిరిజనులను ఆదుకోవడానికి కాఫీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన కుటుంబాలు నెలకు రూ.10వేలు సంపాదించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాఫీ ప్యాకెట్లు విడుదల సందర్భంగా అందించిన కాఫీ రుచి చూసి బాగుందని, ఇక తాను రోజూ ఈ కాఫీనే తాగుతానని చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్ మాట్లాడుతూ 1993 నుంచి అరకుయ కాఫీ మార్కెటింగ్ ప్రయత్నాలు జరుగుతున్నాయని, 25 ఏళ్లకు ఆ ప్రయత్నాలు ఫలించాయని చెప్పారు. భాగస్వామ్య సదస్సులలో దేశవిదేశీయులకు అరకు కాఫీ రుచి చూపించినట్లు తెలిపారు. అరకు కాఫీ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. జీసీసీ ఎండి రవిప్రకాష్ మాట్లాడుతూ గత మూడేళ్లలో జీసిసి అభివృద్ధి క్రమాన్ని వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ జీసీసీ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న 25 లక్షల మంది గిరిజనులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సేవలందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గిరిజనుల అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ పంటలను వారికి తగు గిట్టుబాటు ధరలను చెల్లించి కొనుగోళ్ళు చేసి, వాటిని ప్రాసెస్ చేసి మార్కెట్లో అమ్మకాలు చేయటంలో దేశం మొత్తంలోని గిరిజన సహకార సంస్థల్లో జీసీసీ అగ్రగామిగా ఉందన్నారు. గత 3 ఏళ్లుగా జీసిసి లాభాల్లో నడుస్తున్నట్లు చెప్పారు. ఇన్ స్టంట్ కాఫీని ఏలూరు దగ్గర వున్న వేహన్ కాఫీ వారి ప్రాసెసింగ్ యూనిట్లో తయారు చేయించినట్లు రవిప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాఫీ డీలర్లు అరకువ్యాలీ ఇన్ స్టంట్ కాఫీ ప్యాకెట్ల కోసం అడ్వాన్స్ గా రూ.30 లక్షల రూపాయల చెక్ ని మంత్రి ఆనందబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ ఎం.రామారావు, వేహన్ కాఫీ సంస్థ యజమాని శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు వ్యతిరేకంగా అన్ని శక్తులు ఏకం కావాలి: వీహెచ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యతిరేకంగా అన్నీ శక్తులు ఏకం కావాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు పిలుపు ఇచ్చారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరికి వారుగా వెళితే ఓట్లు చీలతాయని అన్నారు. తమతో కలిసి వచ్చేందుకు సీపీఐ అంగీకరించిందని, అలాగే అన్ని పార్టీలు కలిసి రావాలని ఆయన ఆహ్వానించారు. సీపీఎం ఆలోచన వేరుగా ఉన్నట్టుందని వీహెచ్ వ్యాఖ్యానించారు.

విభజన హామీలను వెంటనే నెరవేర్చాలి

న్యూఢిల్లీ, సూర్య బ్యూరో : విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎన్డీఏ సమావేశంలో కేంద్రమంత్రి సుజనా చౌదరి, ఎంపీ తోట నరసింహం కోరారు. జమిలీ ఎన్నికలపై ప్రతిపక్షాలతో చర్చిద్దామని ప్రధాని మోడీ అన్నారని, అసెంబ్లీసీట్ల పెంపుపై ఒకటి రెండు రోజుల్లో అమిత్‌షాతో భేటీ అవుతామని వారు చెప్పారు. విభజన సమస్యలపై త్వరలో ప్రధాని మోడీని కలుస్తామని, విభజన సమస్యలపై మోడీ కోరిన అదనపు సమాచారాన్ని అందజేస్తామని సుజనా చౌదరి, ఎంపీ తోట నరసింహం చెప్పారు.

మిత్రధర్మాన్ని మేమూ పాటిస్తున్నాం

ఏపీ దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు



వెలగపూడి, సూర్య బ్యూరో : తెలుగుదేశంతో తాము కూడా మిత్ర ధర్మాన్ని పాటిస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. టీడీపీ నేతలను చంద్రబాబు ఏ విధంగా నియంత్రిస్తున్నారో తామూ అదే తరహాలో కంట్రోల్ చేస్తున్నామన్నారు. చిన్నపాటి గొడవలుంటే ఎప్పటికప్పుడు సర్దుబాటు చేసుకుంటామని స్పష్టం చేశారు. దుర్గగుడి వివాదంపై శాఖపరమైన విచారణ పూర్త్తయిందని, దీనిపై ముఖ్యమంత్రికి త్వరలోనే నివేదిక ఇస్తామన్నారు. దుర్గ గుడి లాంటి ఆలయాల్లో తాంత్రిక పూజలు జరగవని మంత్రి స్పష్టంచేశారు. రూ.100 కోట్లతో శ్రీకాళహస్తి ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖలోని ఉద్యోగుల్లో ఎవరైనా అనారోగ్య కారణాలతో విధులు నిర్వహించలేని స్థితిలో ఉంటే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు మాణిక్యాలరావు చెప్పారు.

టీటీడీపీని వీడే ప్రశ్నే లేదు

నామా, సండ్ర స్పష్టం

ఖమ్మంః తెదేపాను వీడే ప్రశ్నే లేదని ఆ పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, పార్టీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. ఖమ్మంలో జిల్లా టీడీపీ కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ 14ఏళ్లుగా తెదేపాలో ఉన్నానని‌అన్నారు. ఖమ్మం ఎంపీగా ఉన్న సమయంలో 2.64లక్షల సంతకాలు చేశానని, అందులో 1.20లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు, 60వేల మందికి రైల్వే పాస్‌లు ఇచ్చానని చెప్పారు. ఎంపీగా తాను చేసిన పర్యటనలు ఎవరూ చేయలేదన్నారు. తనపై జరుగుతున్న రాజకీయ కుట్రలను ఖండించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ పల్లెపల్లెకూ తెదేపా పేరుతో అన్ని మండలాల్లో పెద్దఎత్తున్న కార్యక్రమాలు చేస్తుంటే పార్టీ మారతారంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియని తెదేపా నేత మోత్కుపల్లి నర్సింహులు తెరాసలో తెతెదేపాను విలీనం చేయాలని అనడం సరికాదన్నారు.

దళితులపై దాడులు చేస్తూ దళిత తేజం కార్యక్రమమాం

ఏపీ పీసీసీ విమర్శ

విజయవాడ, మేజర్‌న్యూస్: దళితులపై దాడులు చేస్తూ టీడీపీ దళిత తేజం కార్యక్రమం చేయడం సిగ్గుచేటని ఏపీ పీసీసీ ప్రధానకార్యదర్శి మీసాల రాజేశ్వరరావు వ్యాఖ్యానించారు. విజయవాడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దళితులపై దాడులు చేస్తూ ఏ మొహం పెట్టుకుని టీడీపీ నేతలు దళితుల దగ్గరకు వెళ్లారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో దళితులపై విపరీతంగా దాడులు పెరిగాయన్నారు. గరపగర్రు, దేవరపల్లి, జెర్రిపోతులపాలెం, పెదగట్టుపాడుల్లో దళితులపై జరిగిన దాడులకు సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఒక బ్యాక్ లాగ్ పోస్టు కూడా భర్తీ చేయలేదని వెల్లడించారు. చంద్రబాబు ఎస్సీ సబ్ ప్లాన్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.

శ్రీనివాస్ హత్యపై రగులుతున్న రాజకీయం

- సర్కార్ తీరుపై సర్వత్రా విమర్శ
- సిబిఐ విచారణకు కాంగ్రెస్ డిమాండ్
- కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొడుతున్న టీఆర్ఎస్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కాంగ్రెస్ నేత శ్రీనివాస్ హత్యపై రాజకీయ రగడ కొనసాగుతోంది. మిర్చి బండి వద్ద జరిగిన చిన్న గొడవే శ్రీనివాస్ హత్యకు దారితీసిందన్న పోలీసుల వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన స్క్రిప్టును ఎస్పీ చదివి వినిపించారని విమర్శించారు. శ్రీనివాస్ హత్యపై సీబీఐ విచారణ కోరుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను టీఆర్ఎస్ తిప్పికొడుతోంది. ప్రభుత్వం ప్లాన్ వేసుకుని, ఒక ఎమ్మెల్యే, పోలీస్ అధికారిని ముందుపెట్టి, కాంగ్రెస్ నేతను హత్య చేయించిన తర్వాత... డీజీపీ నుంచి ఎస్పీ వరకు కుమ్మక్కయి, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హత్యపై అల్లిన కట్టుకత అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. హత్య తర్వాత జిల్లా ఎస్పీ చేసిన వ్యాఖ్యలు.. ప్రూఫ్‌లు ఇవ్వడంలో కూడా తప్పులు చేశారని, అన్ని అబద్దాలే చెప్పారని వి.హనుమంతరావు అన్నారు.

బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యా కేసుకు సంబంధించి నల్గొండ జిల్లా పోలీసులు వరుసక్రమంలో ఏం జరిగింది, ఎవరెవరు ఉన్నది.. ఆధారాలతో సహా బయట పెట్టా రని టీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అయినా కాంగ్రెస్ నేతలు చెప్పిన అబద్దాలను పదే పదే చెబుతూ అనుమానం రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తన అనుచరులను నమ్మకుండ వాళ్లలో వాళ్లకు గొడవలు పెట్టి, వాళ్లను ఒక టూల్‌గా కోమటిరెడ్డి సోదరులు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. శ్రీనివాస్‌కు టీఆర్ఎస్ మధ్య ఎలాంటి శత్రుత్వం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు కావాలనే ఉద్దేశపూర్వకంగా టీఆర్ఎస్ ఎమ్మెల్యే వీరేశంపై నిందలు మోవుతున్నారని ఆయన విమర్శించారు. శ్రీనివాస్ హత్యపై కాంగ్రెస్ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు.

ఫిబ్రవరి 2న మంత్రి మండలి సమావేశం

వెలగపూడి, సూర్య బ్యూరో : అమరావతిలోని ఏపీ సచివాలయం 1వ బ్లాక్ మొదటి అంతస్తులోని మంత్రి మండలి సమావేశ మందిరంలో ఫిబ్రవరి 2వ తేదీ శుక్రవారం సాయంత్రం 3 గంటలకు మంత్రి మండలి సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ తెలిపారు. అన్ని శాఖల కార్యదర్శులు తమ ఎజెండా అంశాలను ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం 3 గంటల లోపల సాధారణ పరిపాలనా శాఖకు పంపించాలని కోరారు.

కిలిమంజారో అధిరోహించిన ఏపీ విద్యార్థులు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆఫ్రికా ఖండంలోని అతిఎత్తైన కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులను సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద బాబు అభినందించారు. సచివాలయం 3వ బ్లాక్ మొదటి అంతస్తులోని తన ఛాంబర్ లో సోమవారం మధ్యాహ్నం మంత్రి ఆ విద్యార్థినీ, విద్యార్థులను, వారి కోచ్ లను శాలువాలు, పూలమాలలతో సత్కరించి, సర్టిఫికెట్లు అందజేశారు. పది మంది విద్యార్థినులు ఎస్.శిరీష, కె.రమ్యశ్రీ, బి.ఇందిరాబాయి, వై.కవిత, ?.పద్మావతి, కె.మహాలక్ష్మి, జీ.హేమలత, బి.సునీత, కె.అమ్ములు, ఎ.సి.మహాలక్ష్మి, అయిదుగురు విద్యార్థులు డి.లక్ష్మణ్, బి.రమేష్, వి.శ్రీకాంత్, డి. కృష్ణ కుమార్, బి.సురేష్ మొత్తం 15 మంది ఆఫ్రికా ఖండం టాంజానియా దేశంలోని 19,341 అడుగుల కిలిమంజారో పర్వత శిఖరం అధిరోహించి ఈ నెల 26న భారత గణతంత్ర దినోత్సవం రోజు 1350 అడుగుల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతేకాకుండా గౌరవ సూచకంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనందబాబు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జెండా చిత్రపటాలను అక్కడ ఉంచారు. విద్యార్థులకు శేఖర్ బాబు, పరమేష్ కుమార్, రఘునాథ్ లు కోచ్ లుగా శిక్షణ ఇచ్చారు. కోచ్ రఘునాథ్ టీమ్ లీడర్ గా, నీలిమ గైడ్ గా వ్యవహరించి వారిని కిలిమంజారో పర్వత శిఖరం వరకు తీసుకువెళ్లి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ తమ గురుకుల పాఠశాలల విద్యార్థులు చదువులోనే కాకుండా అనేక సాహస కార్యక్రమాలలో పాల్గొంటూ విజయశిఖరాలను అధిరోహిస్తున్నందుకు తనకు సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్థులు కూచిపూడి నృత్యంలో, కోలాటంలో, మారథాన్ లో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించారని, 9 మంది విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరం అధిరోహించారని గుర్తు చేశారు. తమ విద్యార్థులు అందరూ మట్టిలో మాణిక్యాలన్నారు. ఈ విద్యార్థులు కిలిమంజారో శిఖరంపైన ప్రపంచంలోనే అత్యంత నిడివి గల 1350 అడుగుల జాతీయ పతాకాన్ని ఎగురవేశారని తెలిపారు. గతంలో తెలంగాణ విద్యార్థులు 600 అడుగుల పతాకాన్ని ఎగురవేశారని చెప్పారు. ఇటువంటి సాహస కార్యక్రమాలకు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సొసైటీ కార్యదర్శి కల్నల్ వి.రాములు, కోచ్ లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

జగన్ కోసం కదలిన తెలుగు రాష్ట్రాల వైసీపీ నేతలు

- అట్టహాసంగా సాగిన వాక్ విత్ జగన్ అన్న కార్యక్రమం
- జనం సంద్రమైన తెలుగు రాష్ట్రాలు
- ఉత్సాహంలో వైసీపీ శ్రేణులు
- తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఉనికి చాటుకొన్న వైసీపీ

(ఏపీ-పొలిటికల్ బ్యూరో): రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు స్వయంగా తెలుసుకోవడానికి ప్రతిపక్ష నేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని అధిగమిస్తున్న నేపథ్యంలో వాక్ విత్ జగనన్న (జగనన్నతో కలిసి నడుద్దాం) కార్యక్రమాన్ని సోమవారం భారీఎత్తున నిర్వహిస్తున్నారు. ఏపీ, తెలంగాణతో పాటు దేశంలోని పలు నగరాల్లోనూ ఈ కార్యక్రమం జరుగుతుంది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. విదేశాల్లోనూ అభిమానులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

అనంతలో: వైసీపీ కార్యాలయం నుంచి జెడ్పీ ఆఫీసు దాకా నిర్వహించిన వాక్ విత్ జగనన్న కార్యక్రమంలో మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి, అనంతపురం సమన్వయకర్త నదీం అహ్మద్ పాల్గొన్నారు. అదేవిధంగా ఉరవకొండలో ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వాక్ విత్ జగన్ అన్న కార్యక్రమం చేపట్టి ఉరవకొండ నుంచి బుదగవి వరకు పాదయాత్ర కొనసాగిస్తున్నారు. తాడిపత్రిలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి అన్నదానం, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. యాడికిలో సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి వాక్ వీత్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు.

పశ్చిమ గోదావరిలో: గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాక్ విత్ జగనన్న పేరుతో పాదయాత్ర భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో నిర్వహించారు. ఇందులో వైసీపీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త కొఠారు అబ్బాయి చౌదరి, కొఠారు రామచంద్రరావుల ఆధ్వర్యంలో పెదవేగి మండలం విజయరాయి గ్రామం నుంచి బలివే జంక్షన్ వరకు వాక్ విత్ జగన్ కార్యక్రమం నిర్వహంచారు. నరసాపురంలో ఆ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ కన్వీనర్ కొట్టు సత్యనారాయణ బస్టాండ్ వద్ద నుంచి జయలక్ష్మి థియేటర్ వరకు రెండు కిలోమీటర్ల పాదయాత్ర చేశారు.

పాలకొల్లులో నియోజకవర్గ సమన్వయకర్త గుణ్ణం నాగబాబు ఆధ్వర్యంలో వాక్ విత్ జగనన్న పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శి చెల్లెం ఆనందప్రకాశ్, మండల కన్వీనర్లు పాల్గొన్నారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులో నియోజకవర్గ కన్వీనర్ పుప్పాల వాసుబాబు వైఎస్సార్ విగ్రహం వద్ద నుంచి నారాయణ పురం మీదుగా ఉంగుటూరు సెంటర్కి పాదయాత్ర చేశారు. ఏలూరు నగరం ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు వాక్ విత్ జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కోటగిరి శ్రీధర్, ఏలూరు నియోజకవర్గ సమన్వయకర్త మధ్యాహ్నపు ఈశ్వరి బలరామ్, ఏలూరు సిటీ కన్వీనర్ బొద్దాని శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, ఉంగుటూరు సమన్వయకర్త పుప్పాల వాసుబాబు, దెందులూరు కన్వీనర్ కొఠారు అబ్బాయ్ చౌదరి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు దినేష్ రెడ్డి, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లాలో: శాసనసభ్యులు కొడాలి నాని అధ్వర్యంలో జిల్లాలోని గుడివాడ నియోజకవర్గంలో గుడివాడ రూరల్, గుడ్లవల్లేరు, నందివాడ మండలాల్లో వాక్ విత్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

కడప జిల్లాలో: పార్లమెంట్ అధ్యక్షుడు సురేష్ బాబు, ఎమ్మెల్యే అంజాద్ బాషా, నగర అధ్యక్షుడు పులి సునీల్ కుమార్జిల్లా పార్టీ కార్యాలయం నుంచి వాక్ విత్ జగనన్న ర్యాలీని ప్రారంభించారు. పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వద్ద గల వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వాక్ విత్ జగన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, ప్రజలు భారీగా హాజరయ్యారు. రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు ఆకెపాటి అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రాజంపేటలో వాక్ విత్ జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలాపురంలో సంఘీభావ పాదయాత్రను ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి చేపట్టారు. జమ్మలమడుగులో పార్టీ సమన్వయ కర్త డా.సుదీర్ రెడ్డి ఆద్వర్యలో కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఆద్వర్యంలో వాక్ విత్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నందలూరు మండల కేంద్రంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వాక్ విత్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు.

కర్నూలు జిల్లాలో: వైఎస్ జగన్ ప్రజాసంకల్ప పాదయాత్ర వెయ్యి కిలో మీటర్లలు పూర్తికానున్న నేపథ్యంలో నందికొట్కూరులో వాక్ విత్ జగనన్న పేరుతో ఎమ్మెల్యే ఐజయ్య ఆధ్వర్యంలో నందికొట్కూరు నుంచి తర్తురు వరకు పాదయాత్ర చేశారు. ఆత్మకూర్‌లో శ్రీశైలం నియోజక వర్గ ఇన్ చార్జ్ వైసీపీ నేత బుడ్డా శేషారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల టర్నింగ్ నుంచి పెద్ద బజార్ మీదుగా గౌడ్ సెంటర్ వరకు పాదయాత్ర చేశారు. డోన్ లో ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యం లో జగన్ ప్రజాసంకల్పయాత్రకు మద్దతుగా



సంఘీభావ యాత్ర చేశారు. బనగానపల్లె నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణం వైఎస్సార్ పార్టీ కార్యాలయం నుంచి వైసీపీ నాయకులు,కార్యకర్తలు 2 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు.

ఢిల్లీలోనూ: ఢిల్లీలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి వాక్ విత్ జగనన్న కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఏపీ భవన్ నుంచి పండిట్ రవిశంకర్ శుక్లా లేన్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్రలో జగన్ లక్షల మందితో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటున్నారిన, జగన్ దృష్టికి తెచ్చిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తుతామని పేర్కొన్నారు.



ప్రజాభివృద్ధి అంశాలు వదిలిపెట్టి అసెంబ్లీ సీట్ల కోసం టీడీపీ కేంద్రాన్ని అడగడం విడ్డూరమని, ఫిరాయింపుల ప్రోత్సహానికే సీట్ల పెంపు అడుగుతున్నారని వ్యాఖ్యానించారు. ఏపీకి ప్రత్యేక హోదా, పోలవరం, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ అంశాలు పార్లమెంటులో లేవనెత్తుతామని మరోసారి గుర్తు చేశారు.

విజయనగరంజిల్లాలో: ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి , అరకు పార్లమెంటరీ అధ్యక్షుడు పరీక్షిత్ రాజు వాక్ విత్ జగనన్న కార్యక్రమాన్ని చేపట్టి కురుపాం నుంచి చినమేరంగి వరకు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోలగట్ల, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో కొత్తవలస నుంచి పాత బస్టాండ్ మీదుగా వైఎస్సార్ విగ్రహం వరకు వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు జోగారావు, ప్రసన్న కుమార్ ఆద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుంటూరుజిల్లాలో: జిల్లా వ్యాప్తంగా వాక్ విత్ జగనన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లిలో అంబటి రాంబాబు ఆధ్వర్యంలో నందిగం క్రాస్ రోడ్డు నుంచి చెక్ పోస్టు వరకు భారీ ర్యాలీ చేపట్టారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కారంపూడి వరకు 35 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. పెదకూరపాడు సమన్వయకర్త కావటి మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో అమరావతి బస్టాండ్ నుంచి అమరలింగేశ్వరుని ఆలయం వరకు భారీ ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముస్తఫా, సమన్వయకర్తలు ఎల్.అప్పిరెడ్డి, రావి వెంకటరమణ పాదయాత్ర చేశారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇస్సప్పాలెం అమ్మవారి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

నెల్లూరుజిల్లాలో: ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వాక్ విత్ జగనన్న కార్యక్రమంలో భాగంగా నెల్లూరులో కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పాదయాత్ర చేశారు. ఉదయగిరిలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి చెంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. వరికుంటపాడులో వైసీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి షేక్ అలీ అహ్మద్ ఆధ్వర్యంలో కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు.

శ్రీకాకుళంజిల్లాలో: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధర్మాన ప్రసాద రావు శ్రీకాకుళం పట్టణంలో వైఎస్ఆర్ అభిమానులతో వాక్ విత్ జగన్ కార్యక్రమంలో భాగంగా 3కిలో మీటర్లు పాదయాత్ర చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త నర్తు రామారావు ఇచ్ఛాపురంలో వందలాదిమంది కార్యకర్తలతో కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కంబాల జోగులు రాజాం టౌన్ నుంచి వస్త్రపురి కాలని వరకు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో: వైఎస్ జగన్ పాదయాత్రకు మద్దత్తుగా కొత్తపేట సాయిబాబా గుడి నుండి పలివెల వరకూ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వాక్ విత్ జగనన్న కార్యక్రమాన్ని చేపట్టారు. కె గంగవరం మండలంలో తామరపల్లి నుంచి గంగవరం సెంటర్ వరకు ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు.

చిత్తూరుజిల్లాలో: పుంగనూరులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పించి బూరుగా పల్లి నరసింహ స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. మదనపల్లిలో ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి ఆధ్వర్యంలో అంబెద్కర్ సర్కిల్ నుంచి నీరుగట్టివారి పల్లి మార్కెట్ వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ

ప్రకాశంజిల్లాలో: కనిగిరి వైసీపీ ఇంచార్జి బుర్రా,మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వాక్ విత్ జగనన్న పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. చీరాలలో వైసీపీ ఇంచార్జీ యడంబాలాజి నాయకత్వంలో పట్టణ పురవీదుల్లో పార్టీ నాయకు లు కార్యకర్తలు భారి ర్యాలీ నిర్వహించారు.

తెలంగాణరాష్టంలోనూ విత్ జగన్ అన్న కార్యక్రమం

రాష్ట్రవిభజన అనంతరం ఇక తెలంగాణలో వైసీపీ పని అయిపోయిందను కొంటున్న తరుణంలో ఈ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో విత్ జగన్ అన్న కార్యక్రమాన్ని వైసీపీ తెలంగాణ నేతలు చేపట్టారు.

హైదరాబాద్‌లో: వైసీపీ తెలంగాణ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం వరకు పాదయాత్ర, పాల్గొన్న వాసిరెడ్డి పద్మ, కార్యకర్తలు.

సంగారెడ్డిలో: జోగిపేటలో రెండు కిలోమీటర్ల పాదయాత్ర చేసిన వైసీపీ నాయకులు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహం నుంచి అన్నసాగర్ దర్గా వరకు పాదయాత్ర నిర్వహించి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అన్నాసాగర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, రాష్ట్ర సంయుక్త నాయకులు బాలకృష్ణ రెడ్డి, నాయకులు రమేష్, పరిపూర్ణ, ప్రవీణ్, అరవింద్ పవన్ కుమార్.

మహబూబ్‌నగర్‌లో: వైఎస్ జగన్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా జిల్లా కమిటీ వైసీపీ అధ్యక్షురాలు మరియమ్మ మరియు కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కిలోమీటర్ పాదయాత్రగా బయల్దేరి వైఎస్ విగ్రహానికి పూల మాల వేశారు.

ఖమ్మం: జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం నుంచి నర్సింహస్వామిగుట్ట వరకు పాదయాత్ర చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు. పెద్దఎత్తున పాల్గొన్న జగన్ అభిమానులు, స్థానిక ప్రజలు. **రంగారెడి:** ఇబ్రహీంపట్టణంలో టీ వైఎస్ఆర్‌సీపీ మహిళా అధ్యక్షురాలు అమృతసాగర్ ఆధ్వర్యంలో వాక్‌విత్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర విజయవంతం కావాలని కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వికారాబాద్: కొడంగల్‌లో టీ వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాను టీ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ సమన్వయకర్త బాలరాజు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

వణికిపోతున్న చంద్రబాబు

వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి



తిరుపతి, మేజర్‌న్యూస్: వైఎస్ జగన్ నిర్వహిస్తున్న ప్రజాసంకల్పయాత్ర టీడీపీకి అంతిమయాత్ర కాబోతున్నదని వైసీపీ ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం వేలాది మందితో కలిసి వాక్ విత్ జగనన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి చంద్రబాబు వణికిపోతు న్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వానికి అంతిమ గడియలు ప్రారంభం అయ్యాయని ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా నగరిలో ఎమ్మెల్యే ఆర్కే రోజా వాక్ విత్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేటలోని వినాయక గుడి నుండి ఓంశక్తి ఆలయం వరకు ఆమె పాదయాత్ర చేశారు. పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తవణంపల్లిలో డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వాక్ విత్ జగనన్న కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

వైసీపీ ర్యాలీలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

కనిగిరి, మేజర్‌న్యూస్: తుపాకులతో తిరుగుతున్న బిట్ కాయిన్ నిర్వాహకుడు సైకం రామకృష్ణారెడ్డి సహా ఆయన అనుచరులను ప్రకాశం జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత కొంతకాలంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ బుర్రా మధుసూధన్ యాదవ్ వర్గానికి, రామకృష్ణారెడ్డి వర్గానికి పొసగడంలేదు. ఈ గొడవలు నడుస్తుండగానే సోమవారం కనిగిరిలో జగన్‌కు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా రెండు వర్గాలు ఘర్షణకు దిగాయి. ఈ దశలో రామకృష్ణారెడ్డి ప్రైవేటు సెక్యురిటీ వద్ద నాటు తుపాకులు ఉండడంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి రామకృష్ణారెడ్డి సహా పలువురిని అదుపులోకి తీసుకున్నారు

ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా : ఎమ్మెల్యే చల్లా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో మహా కూటమిని ఏర్పాటు దిశగా కాంగ్రెస్ యోచిస్తున్నట్లు కనబడుతోందని టీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడు తూ ఎన్ని కూటములు జత కట్టినా వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డితో బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ చేశారు. దమ్ముంటే పరకాలలో ఉత్తమ్ లేదా రేవంత్ రెడ్డి అయినా తనపై పోటీ చేయాలన్నారు. ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చల్లా ధర్మారెడ్డి సవాల్ విసిరారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరనీ క్రమబద్ధీకరించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎన్నికల వాగ్దానం మేరకు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రవీంద్రభారతిలో మున్సిపాలిటీలలో వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలతో పాటు కార్పొరేషన్‌లో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం నామ మాత్రంగా 15వేల మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేశారని చెప్పారు. ఏళ్ల తరబడి 15 నుంచి 20 సంవత్సరాల సర్వీస్‌తో పనిచేస్తున్నవారి గరిష్ట వయోపరిమితి దాటిపోయిందని, అనాటి ప్రభుత్వం వీరిని రోస్టర్ ప్రకారం భర్తీ చేశారని, వీరిని కూడా రెగ్యులరైజ్ చేయకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేసి వీరికి ఇఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, రామలింగం, భూపేష్ సాగర్, కే.నర్సింహగౌడ్, అనంతయ్య, జయంతి, మన్సూర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

భక్త జన సంద్రంగా మేడారం



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మేడారం భక్త జనసంద్రంగా మారింది. జాతర ప్రారంభానికి ముందే భక్తులు పెద్ద ఎత్తున మేడారం చేరుకుని గద్దెల దగ్గర మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇప్పటికే 25 లక్షల మంది భక్తులు వచ్చారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జాతర జరగనుంది. 31న సారలమ్మను, ఫిబ్రవరి 1న సమ్మక్కను, 2న మొక్కుబడుల పర్వం, 3న వనప్రవేశం.. నాలుగు రోజులు నాలుగు రకాల పరవాలు ముగుస్తాయి. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమ్మక్క ప్రధాన పూజార్ల సంఘం అధ్మక్షుడు జగ్గారావు మాట్లాడుతూ మూడు వారాల్లో చేసిన పూజా కార్యక్రమాల్లో తప్పొప్పులు ఉంటే క్షమించుతల్లీ అని కోరతామని అన్నారు.

మేడారం జాతరకు ఏర్పాట్లు పూర్తి – ఇంద్రకరణ్ రెడ్డి

మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడం తప్ప, ఆదివాసీల సంస్కృతి , సంప్రదాయాలకు ప్రభుత్వం ఎటువంటి ఆటంకం కలిగించదన్నారు. మేడారానికి సమ్మక్క సారాలమ్మ జాతరకు సామాన్య భక్తులతో పాటు వీఐపీల తాకిడి పెరిగింది. జాతరకు ముందుగానే ప్రముఖులు అడవి తల్లులను దర్శించుకుంటున్నారు. తెలంగాణ శాసనసభా స్పీకర్ మధుసూధనాచారి సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అనంతరం జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు స్పీకర్. జాతర సమయంలో ఇక్కడే ఉండి ఏర్పాట్లను సమీక్షిస్తానన్నారు.

మేడారం జాతర వన్‌వే రూట్ వివరాలు ఇవే!

ఈనెల 31 నుంచి వచ్చే నెల 3 వరకు మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర జరగనున్న విషయం తెలిసిందే. జాతర ఇంకా ప్రారంభం కాకముందే వన దేవతలను దర్శించుకోవడానికి భక్తులు మేడారానికి బారులు తీరుతున్నారు. దీంతో మేడారం జన సంద్రంగా మారుతున్నది. ఈ నేపథ్యంలో మేడారం జాతర రాకపోకలకై సమస్యలు ఉండకూడదని అధికారులు జాతరకు వచ్చే రూట్‌ను, జాతర నుంచి తిరిగి వెళ్లే రూట్‌ను వన్‌వే రూట్‌గా మార్చారు. వరంగల్, హన్మకొండ మీదుగా వచ్చే వాహనాలు ములుగు, పస్ర, నార్లాపూర్ మీదుగా మేడారానికి వెళతాయి. తిరుగు ప్రయాణంలో ఒక రూట్‌లో.. నార్లాపూర్, బయ్యక్కపేట, గోళ్లబుద్ధారం, కమలాపురం క్రాస్ మీదుగా హన్మకొండకు వాహనాలను పంపిస్తారు. మరో రూట్‌లో... భూపాలపల్లి, రేగొండ, పరకాల, గుడేపాడ్ మీదుగా హన్మకొండకు వాహనాలను పంపిస్తారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి తప్పని సరిగా తెలుగు

- భాషా పండితుల అప్ గ్రేడేషన్‌ను న్యాయ సలహా తీసుకుంటాం
- తెలుగు భాష ఆసక్తికర, మార్కుల స్కోరింగ్ సబ్జెక్టుగా మార్పులు
- సిబిఎస్ఈ, ఐసిఎస్ఈలలో కూడా విద్యార్థులకు ఇబ్బంది లేని విధంగా తెలుగు అమలు
- తెలుగు భాష తప్పనిసరి సబ్జెక్టు అమలుపై సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి సమీక్ష

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలుగు భాషను తప్పనిసరి సబ్జెక్టుగా మొదటి తరగతి నుంచి ఇంటర్ వరకు అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. అన్ని స్థాయిల్లో విద్యార్థులకు ఇబ్బంది కలగని రీతిలో తెలుగు భాషను తప్పనిసరిగా అమలు చేసేలా తెలుగు భాషను ఆసక్తికర సబ్జెక్టుగా,



స్కోరింగ్ సబ్జెక్టుగా రూపొందించాలన్నారు. తెలుగు భాషను తప్పనిసరి సబ్జెక్టుగా చేయడంపై ఈ రోజు సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలుగు భాష తప్పనిసరి అమలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ సభ్యులు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష చేశారు. తమిళనాడు, పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాలలో మాతృభాషను తప్పనిసరి సబ్జెక్టుగా అమలు చేస్తున్న విధానాన్ని, సిబిఎస్ఈ, ఐసిఎస్ఈలలో కూడా తెలుగు భాష తప్పనిసరి సబ్జెక్టుగా అమలు చేయడంపై తీసుకుంటున్న చర్యలను, వాటిన్నింకటే మన రాష్ట్రంలో ఇంకా మంచిగా తెలుగు భాషను సబ్జెక్టుగా అమలు చేయడంపై రూపొందిస్తున్న విధానాలను వివరించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు తెలుగు భాష తప్పనిసరి సబ్జెక్టుగా అమలు చేయడంపై ఈ సబ్ కమిటీ వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధ్యయనం చేసి తమ ప్రతిపాదనలను ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరికి వివరించింది.

మొదటి తరగతి నుంచి ఇంటర్ వరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా, ఐదో తరగతి వరకు తెలుగు భాషను చదువుకోని వారికి ఆరో తరగతిలో అత్యంత సులభమైన పద్ధతిలో సబ్జెక్టును నేర్చుకునే విధంగా పాఠ్యపుస్తకాలు రూపొందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఏడో తరగతి వరకు తెలుగు చదువుకోని వారికి ఎనిమిదో తరగతిలో, పదో తరగతి వరకు చదువుకోని వారికి ఇంటర్ మొదటి సంవత్సరంలో తెలుగు భాషను సులభంగా నేర్చుకునేందుకు పుస్తకాలను రూపొందిస్తున్నామన్నారు.

సిబిఎస్ఈ, ఐసిఎస్ఈలలో కూడా తెలుగు భాషను తప్పనిసరి సబ్జెక్టుగా అమలు చేయడంపై ఆయా ఉన్నతాధికారులతో మాట్లాడామని, అమలులో తమకెలాంటి అభ్యంతర లేదని చెప్పినట్లు ఉప ముఖ్యమంత్రికి సబ్ కమిటీ వివరించింది. తెలుగు భాషను తప్పనిసరి సబ్జెక్టుగా మార్చడంలో అది విద్యార్థులకు ఆసక్తికరంగా అభివృద్ధి చేయడంతో పాటు స్కోరింగ్ సబ్జెక్టుగా మార్చాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కమిటీ సభ్యులతో చర్చించారు. 2018-19విద్యా సంవత్సరంలో తెలుగు భాషను తప్పనిసరి సబ్జెక్టుగా అమలు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇందుకు కావల్సిన సిలబస్, పుస్తకాలు తయారు చేయాలన్నారు.

భాషా పండితుల అప్ గ్రేడేషన్ పై అధికారులతో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చర్చించారు. ఈ భాషా పండితులకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇటీవల తెలుగు ప్రపంచ మహా సభల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. దీనికోసం న్యాయ సలహా తీసుకుని అప్ గ్రేడేషన్ జరిగేవిధంగా పరిష్కార మార్గాలను సూచించాలన్నారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రంజీవ్ ఆర్. ఆచార్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు కిషన్, తెలుగు భాష తప్పనిసరి సబ్జెక్టు అమలు సబ్ కమిటీ ఛైర్మన్ తెలుగు విశ్వవిద్యాలయం వీసి సత్యనారాయణ, కన్వీనర్ , ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్, సభ్యులు, ముఖ్యమంత్రి ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, తెలుగు అధికార భాష కమిషన్ చైర్మన్ దేవులపల్లి ప్రభాకర్ రావు, ఎస్.సి.ఈ.ఆర్.టి డైరెక్టర్ శేషుకుమారి, తెలుగు అకాడమీ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సువర్ణ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

యాగ ప్రసాదం అందుకున్న వైఎస్ జగన్



నెల్లూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ముందుకు సాగుతున్న వేళ ఆయన ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. ఆరిమండ వర్రపసాద్ రెడ్డి యాగం నిర్వహిస్తున్నారు. ఎన్నికల దాకా ఈ మహారుద్ర సహిత సహస్ర చండి యాగ మహోత్సవం కొనసాగుతుంది. ఈ మహోత్సవంలో భాగంగా జనవరి 28న తేదీన ద్విశత రుదహ్రోమం, త్రిశత చండీహోమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ప్రజాసంకల్పయాత్ర ప్రారంభించిన జగన్‌ను వర్రపసాద్‌రెడ్డి కలిసి ప్రసాదం అందజేశారు. వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ, నిజామాబాద్
ఇప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.19/ఇఇ/ఎన్‌జడ్‌బి/2017-18/1659 తేది: 23-01-2018
ఆర్ & బి డివిజన్, నిజామాబాద్‌లో 3 అత్యవసర మరమ్మతులు పనులను చేపట్టడానికి దిగువ సంతకం దారు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. అంచనా కాంట్రాక్టు విలువ: రూ 18.00 లక్షలు. బిడ్ సమర్పించుటకు ముగింపు తేది: 31-01-2018 మ॥ 3.30 గం॥లు. ఫోన్ నెం. 08462-220853. మిగిలిన వివరముల కొరకు: www.tender.telangana.gov.in
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్&బి) డివిజన్, నిజామాబాద్
DIPR.RO.No.2846/CL/Advt/1/1/2017-18, Dt : 29-01-2018

సూర్య
హైదరాబాద్
మంగళవారం
30 జనవరి 2018

సంపాదకీయం

editpage@suryaa.com

“ చిట్టచివరి వ్యక్తి దాకా అభివృద్ధి ఫలాలు చేరాలన్న దీన్దయాళ్ ఉపాధ్యాయ మార్గంలో కేంద్ర ప్రభుత్వం పయనిస్తున్నదని రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ అన్నారు. పేదరికాన్ని నిర్మూలించి, ఆర్థిక అంతరాలను తగ్గించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తున్నదని, అవకాశాలను అంది వుచ్చుకుంటూ అంతర్జాతీయ యవనికపైనా సత్తాచాటుతున్నదన్నారు. సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఆయన ఉభయ సభ లను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. రామనాథ్ కోవింద్ రాష్ట్రపతి పదవి చేపట్టిన తర్వాత జరుగు తున్న తొలి బడ్జెట్ సమావేశాలు ఇవే కావడంతో ఆయన ప్రసంగంపై ఆసక్తినెల కొంది. అనాగరికంగా విడాకులు పొందుతూ మానసికంగా మరణిస్తున్న ముస్లిం మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తిపుల్ తలాక్ చట్టం వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపిందన్న అధ్యక్షుని వాక్కులతో ఈ సమావేశాలలో బిల్లుకు ఆమోదం లభించే ఆస్కారం కనిపిస్తోంది. ఇక గర్భందాల్చే ఉద్యోగినులకు 26 వారాల పాటు వేతనంతో కూడిన సెలవులు మంజూరుచేశాం. బేటీ బచావో, బేటీ పడావో లాంటి కార్యక్రమాలతో బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నాం. ప్రధాన మంత్రి ముద్ర యోజన ద్వారా సుమారు రూ4లక్షల కోట్ల రుణాలను అందించాం. దేశంలో ఏదొఒక చోట నిరంతరం ఎన్నికలు జరుతుంటాయి. ఆ విధానానికి స్వస్తిపలకి, జమిలి ఎన్నికలు నిర్వహించాలనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారాయన. ”

విజయాలు వినిపించిన రాష్ట్రపతి

సమాజంలోని చిట్టచివరి వ్యక్తి దాకా అభివృద్ధి ఫలాలు చేరాలన్న దీన్దయాళ్ ఉపాధ్యాయ మార్గంలో కేంద్ర ప్రభుత్వం పయనిస్తున్నదని రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ అన్నారు. పేదరికాన్ని నిర్మూలించి, ఆర్థిక అంతరాలను తగ్గించేందుకు ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తున్నదని, అవకాశాలను అంది వుచ్చుకుంటూ అంతర్జాతీయ యవనికపైనా సత్తాచాటుతున్నదన్నారు. సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఆయన ఉభయ సభ లను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, లోక్సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఈ సమా వేశానికి హాజరయ్యారు. రామనాథ్ కోవింద్ రాష్ట్రపతి పదవి చేపట్టిన తర్వాత జరుగు తున్న తొలి బడ్జెట్ సమావేశాలు ఇవే కావడంతో ఆయన ప్రసంగంపై ఆసక్తినెల కొంది.


రాష్ట్రపతి ప్రసంగం యావత్తు దేశంలో ప్రస్తుత పరిస్థితులతో పాటు ఆర్థిక రంగాల అభివృద్ధిని విశ్లేషిస్తూ సాగటం విశేషం. 2022 నాటికి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తవుతున్నందున, అప్పటికి అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించడమే లక్ష్యం కావాలని, నాటి నుంచి ఈ దేశం నూతన భారతంగా రూపాంతరం చెందుతుండటం ఖాయంగా కనిపిస్తోందన్న ధీమా వ్యక్తం చేసారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రభుత్వానికి అండగా నిలవాలనిపిలుపు నిచ్చారు. ఈ క్రమంలోనే ఇటీవలే మనం సంక్రాంతి, పొంగల్ తదితర పండుగలు చేసుకున్నాం. అలాగే ఇటీవల జరుపుకున్న గణతంత్రదినోత్సవం కూడా మన దేశ ప్రజలకు చాలా ముఖ్యమైన పండుగగా అభివర్ణించడంతో పాటు ఈ పండుగలో పాల్గొనేందుకు ఆసియాన్ దేశాల ప్రతినిధులను ఆహ్వానించి, వసుధైక కుటుంబాన్ని నిర్మించే ప్రయత్నం చేశామని, తద్వారా ఇతర దేశాలు ఇప్పుడు భారత్తో చెలిమి చేసేందుకు ముందుకు వస్తున్నట్లు తన మనసులోని మాటల్ని ఆవిష్కరించారాయన. నూతన భారత స్వప్నాన్ని సాకారం చేసుకునే క్రమంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన మీరంతా(సభ్యులు) కీలక భూమిక పోషిస్తున్నారు.. అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన రాష్ట్రపతి. ఈ దేశంలో ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించలేక పోతే రాజకీయ ప్రజాస్వామ్య అంతిమ లక్ష్యం పూర్తికాదన్న బీఆర్ అంబేద్కర్ ఆశయాన్ని కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళుతున్నదని వివరించారు. ఈ క్రమంలోనే దేశంలోని అన్ని వర్గాలనకు అనుకూలమైన సామాజిక న్యాయంతో పాటు ఆర్థిక స్వావలంబనకు ప్రధానప్రాధాన్యం ఇస్తు విశేషంగా నిధులు ఖర్చు చేస్తున్న విషయాన్ని వివరించారు.

మహాత్మాగాంధీ 150వ జయంతి నాటికి భారతదేశాన్ని పరిపూర్ణ స్వచ్ఛభారత్ పరిశుభ్రమైన దేశంగా మార్చేయటమే లక్ష్యంగా పెద్ద ఎత్తున మరుగుదొడ్లను నిర్మించి స్త్రీల గౌరవాన్ని కాపాడుకుంటున్నామని, ఇది కూడా సామాజిక న్యాయమేనని దేశం పరిగణిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వివిధ పథకాల గురించి తెలియజేస్తూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాలోని పేద మహిళలు కట్టెలు, బొగ్గులపై వంట చేస్తే బాధను తొలగించచేందుకు వీలుగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా ప్రభుత్వం లక్షల సంఖ్యలో గ్యాస్ కనెక్షన్లు ఇవ్వటం ద్వారా అటు వారి ఆరోగ్య పరిస్థితిని కాపాడటంతో పాటు వంట చెరుకు కోసం నరుకుతున్న అటవీ సంపదని రక్షించగలిగామని, ఈ క్రమం =లోనే పెద్ద ఎత్తున పర్యావరణాన్ని కాపాడేందుకు వీలు కలిగిందన్న రాష్ట్రపతి వ్యాఖ్యలు వాస్తవమే. ఇక అనాగరికంగా విడాకులు పొందుతూ మానసికంగా మరణిస్తున్న ముస్లిం మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తివుల్ తలాక్ చట్టం వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపిందన్న అధ్యక్షుని వాక్కులతో ఈ సమావేశాలలో బిల్లుకు ఆమోదం లభించే ఆస్కారం కనిపిస్తోంది. ఇక గర్భందాల్చే ఉద్యోగినులకు 26 వారాల పాటు వేతనంతో కూడిన సెలవులు మంజూరుచేశాం. బేటీ బచావో, బేటీ పడావో లాంటి కార్యక్రమాలతో బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నాం. ప్రధాన మంత్రి ముద్ర యోజన ద్వారా సుమారు రూ4లక్షల కోట్ల రుణాలను అందించాం. వ్యవసాయ, విద్యుత్, విద్యా రంగాల్లో మునుపటికంటే ఘనమైన ప్రగతిని సాధించాం. దేశంలో ఏదొఒక చోట నిరంతరం ఎన్నికలు జరుతుంటాయి. ఆ విధానానికి స్వస్తిపలకి, జమిలి ఎన్నికలు నిర్వహించాలనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఆర్థికాభివృద్ధి, స్వావలంబనకు ప్రాధాన్యం ఇస్తున్నాం. బీసీ కమిషన్ రాజ్యాంగబద్ధత కల్పించడమేకాక ఆ వర్గాలకు అవసరమైన చేయూత అందించడంలో ప్రభుత్వం ఎల్లవుడూ ముందుంటుంది. 2022లోగా దేశంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ప్రజలకు సేవలను దగ్గరచేశాం. ప్రధాన మంత్రి జన్ ఔషధి యోజన ద్వారా సుమారు 800 రకాల మందులను అతి తక్కువ ధరకు అందిస్తున్నాం. స్టంట్ల ధరలను తగ్గించి, దాదావు 500 జిల్లాల్లో డయాలసీస్ కేంద్రాలను ఏర్పాటుచేశాం. రైల్వే వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకున్నాం. ముంబై-అహ్మదాబాద్ల మధ్య హైస్పీడ్ రైలును ఏర్పాటుచేశాం. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలకు వైమానిక సేవలను దగ్గరచేసే క్రమంలో ద్వితీయశ్రేణి నగరాల్లో విమానాశ్రయాలను ప్రారంభించాం. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. అసోం-అరుణాచల్ను అనుసంధానించే డోలా సాధియా వంతెను ఇటీవలే ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశంలో వామపక్ష తీవ్రవాదం క్రమంగా బలహీనపడుతున్నది. గత మూడేళ్లలో పెద్ద సంఖ్యలో నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిశారు. జమ్ముకశ్మీర్లో శాంతి స్థాపన కోసం అన్ని వర్గాలనూ చర్చలకు ఆహ్వానించాం. సైనిక, అర్థసైనిక బలగాలు చొరబాట్లను గట్టిగా తిప్పికొడుతున్నారని చెప్పారు.

‘మిత్ర ధర్మం’ మాటున మిత్రుల సిగపట్లు

సత్య, ఎంవిఎస్, హైదరాబాద్- 633 011972

- బిజెపి, తెలుగుదేశం పార్టీల మధ్య పెరుగుతున్న దూరం
- జగన్ చెంతకు చేరాలన్నది కమలనాథుల యోచన
- కేంద్రం నిధులు ఇవ్వకున్నా సహనంతో ఉన్నాం
- లెక్కలు లేనందునే నిధులు ఆగాయంటున్న బిజెపి నేతలు
- ఇదే పరిస్థితి కొనసాగితే ఇరు పార్టీలకు క్షవరం తప్పదు



ఆంధ్రప్రదేశ్లో అధికారాన్ని పంచుకుంటున్న తెలుగుదేశం-బీజేపీల మధ్య ఉన్న మిత్రత్వం మసక బారుతున్నదా? అంటే తాజా పరిణామాలు ఇలాంటి సంకేతాలనే ఇస్తున్నాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు. 2014 ఎన్నికలలో కలసి పోటీ చేయాలని నిర్ణయించుకున్న బిజెపి, టిడిపిలు పొత్తు పెట్టు కున్నాయి. ఇందుకు అనుగుణంగా సినీ నటుడు, జనసేప పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యా ణ్ మద్దతు కూడా తీసుకుని పోటీ చేసాయి. అప్పటికి రాష్ట్రం వీడి పోవటం, తనని ముఖ్య మంత్రిని చేయాలంటూ నినదించినా కాంగ్రెస్ అధిష్టానాన్ని నిందించి ఆ ఆపార్టీ నుంచి బైటకు వచ్చి తన తండ్రి రాజశేఖర్ రెడ్డికున్న పేరు ప్రఖ్యాతులు తనకే సొంతం కావాలని వైఎస్సార్ పేరుతో పార్టీ పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగిన జగన్పై అప్పటికే అనేక ఆరోపణలు రావటం, జైలుకు కూడా వెళ్లటంతో కొత్త ఆంధ్రప్రదేశ్ను ఖచ్చితంగా అనుభవజ్ఞుడైన రాజకీయ నేత సారధ్యంలో కొత్త అందాలు సంతరించుకుని ముందుకు వెళ్తుందన్న తీరుగా ప్రజలుకూడా తెలుగుదేశం బిజెపి కూటమికి ఓటు కురిపించడంతో అధికారంలోకి వచ్చింది.

మిత్రధర్మాన్ని పాటించి బిజెపికి పూర్తి మెజార్టీ ఉన్నా కేంద్రంలో తెలుగుదేశం, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బిజెపిలు అధికారం పంచుకున్నాయి. తొలి ఏడాది బాగానే సాగినా తాజా పరిణామాలను చూస్తుంటే ఇద్దరి మధ్య పెద్ద అగాధమే ఏర్పడినట్లు కనిపిస్తున్నాయి.

2014ఎన్నికల్లో బిజెపికి సపోర్ట్ చేసిన పవన్ కళ్యాణ్ ప్రత్యేక హోదా విషయంలో రెండు విమర్శలు చేయగానే పవన్ పై రెచ్చిపోయిన బిజెపి నేతలు, తమ మిత్ర పక్షం టిడిపికి ఆగర్భ శత్రువు, అనుకూల మీడియా కూడా రాక్షసుడు, రక్తపిపాసి, అవినీతి సామ్రాట్ అని ఇంకా ఎన్నో బిరుదులిచ్చేసి చంద్రబాబు నాయుడుని అనరాని మాటలు అంటున్నా వైసిపిని కానీ, జగన్ని కానీ బిజెపి నేతలు ఎందుకు విమర్శించడం లేదన్నది తొలి నాటి నుంచి తెలుగుదేశం పార్టీలో వినిపిస్తున్న అంశమే. ఈ క్రమంలో కనీసం జగన్ చేస్తున్న విమర్శలకు అయినా తెలుగుదేశం పార్టీ నేతలు మినహా కనీసం మంత్రి వర్గంలోని బిజెపి మంత్రులుకానీ బిజెపి సీనియర్లు కానీ గట్టిగా ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారన్నది టిడిపి నేత ప్రశ్న. ఆంధ్రప్రదేశ్లో బలపడేందుకు బిజెపి ఆడుతున్న ఈ పొలిటికల్ డ్రామానే ఇలా వ్యవహరిస్తోందని, తను పోయినా పర్వాలేదు. చంద్రబాబు అధికారంలో ఉంటే తమని ఎదగనీయడన్న ఆలోచన వారిలో భయాందోళనలకు గురిచేయటం వల్ల జగన్తో అంటకాగేందుకు సిద్ధమైపోతున్నట్లు కనిపిస్తోందన్నది మరికొందరి వాదన.

ప్రజాప్రయోజనాలు, ప్రత్యేక హోదా లాంటి విషయాలను పక్కన పెడితే ఎవరు ఏ పార్టీ అయినా వారి సొంత ప్రయోజనాలకు, రాజకీయ ప్రయోజనాలకు నష్టం చేకూర్చేలా ఎవరు ప్రయత్నించినా కూడా మన నాయకులు అస్సలు భరించలేరు. అత్యంత అనుభవజ్ఞుడైన చంద్రబాబుకు వైఎస్ జగన్ కలిసి బిజెపి ఆడుతున్న పొలిటికల్ డ్రామాలు తెలియకుండా ఉంటాయని అస్సలు అనుకోలేం అన్నది రాజకీయ వర్గాల భావన.

చూడబోతే రాష్ట్రం ఒక్క అడుగు ముందుకు వెళ్లటం లేదు. ఇది ఆర్థికమంత్రే మొత్తుకుంటున్న విషయం తెలిసిందే. అంటే ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇట్టే చెపుతోంది. రెవెన్యూ లోటు, రాజధాని నిర్మాణం, పన్నుల వాటా అంతా కలిపి సంబంధించి రాష్ట్రం నుంచి ప్రతిపాదనలు మాత్రం వేల కోట్లలో ఉన్నాయి. అందులో కనీసం పది శాతం నిధులను కూడా కేంద్రం విడుదల చేయలేదు. నిధుల విషయంలో కేంద్రం నాటకాలు ఆడుతోందని తెలుగుదేశం తొలి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక హోదా 10 ఏళ్లు కావాలని పార్లమెంటు సాక్షిగా నినదించిన బిజెపి 14వ ఫైనాన్స్ కమిషన్ వచ్చింది కాబట్టి హోదా లేదని దీనికి బదులుగా ప్రత్యేక ప్యాకేజీని ఇస్తామని చెప్పేసింది. దీంతో రాష్ట్ర అభివృద్ధి ముఖ్యంగా ప్యాకేజికి అంగీకరించినా యిప్పటికే మీకు చాలా యిచ్చామంటు తప్పించుకునే ధోరనిలో కేంద్రంలో ఉందన్నది దేశం వర్గాల ప్రధాన అసంతృప్తి, ఇక ప్రధాని వచ్చి రాజధానికి శంకు స్థాపన చేసినా రాళ్లు వేసిన ప్రాజెక్టులను చూపించి లక్షలు లక్షలు కుమ్మరించామంటున్నారంటూ. ప్రస్తుతానికి బడ్జెట్లో కేటాయింపులు లేవు, నిధులు పంపలేదని ఒకసారి, మళ్లీ గుర్తు చేస్తే మీకు మేం వేసిన క్వైరీలకు సమాధానాలు యిచ్చాకనే నిధులు అడగండి అనో, డిపిఆర్లు లేవనో నిధులు మళ్లించారనో ఆరోపణలతో తొక్కి పెడుతున్నారు మినహా కేంద్రం యిచ్చిన నిధులేవైనా వుంటే అవి తక్కిన రాష్ట్రాలతో సమానంగా న్యాయప్రకారం రావలసినవే తప్ప, దెబ్బ తిన్న రాష్ట్రం కదాని విడిగా చేతిలో పెట్టినదేమీ లేదన్నది తెలుగుదేశం వర్గాల వాదన. బిజెపి నాయకులు మాత్రం కేంద్రం నుంచి నిధులు రాకపోవడానికి టిడిపియే కారణం అనేస్తున్నారు. 'రాజధానికి నిధులివ్వలేదేం?' అంటే 'ఇల్లు కట్టుకుంటానంటే డబ్బిస్తారు కానీ ఆకాశహర్మ్యాలు కడతానంటే ఎవరిస్తారండి?' 'డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు పంపించి ఫండ్స్ అడగాలి, ఆ రిపోర్టు ఎక్కడ?' 'అయినా దానికై యిచ్చిన నిధులను వేరే పథకాలకు మళ్లిస్తే ఎందుకిస్తాం?' అంటున్నారు. 'అనుమతి లేకుండా పట్టిసీమ ఎవరు కట్టమన్నారు?' 'ఇచ్చిన వాటికి లెక్కలడిగితే దిక్కులు చూస్తే ఎలా?' 'బడ్జెట్లో నికరమైన లోటుంటే తీరుస్తామన్నాం కానీ ఋణ మాఫీ అని, చంద్రన్న కానుక అని, మరోటనీ ఖర్చు పెట్టేసి దాన్నే లోటు అనుకోమంటే ఎందుకిస్తాం?' 'పారదర్శకత లేకుండా, ఖర్చులు పెట్టేసి కేంద్రాన్ని నిందిస్తే సబబుగా వుంటుందా?' యిలాటి ప్రశ్నలు వేస్తున్నారు. వీరెవరినీ కేంద్రనాయకత్వం మందలించటం లేదు. బిజెపిని విమర్శించడానికి యత్నిస్తున్న టిడిపివారిని బాబు కట్టడి చేస్తున్నారు తప్ప టిడిపి వ్యవహారశైలిని తప్పు పట్టే బిజెపి నాయకులను అమిత్ షా అదలించటం లేదు. మిత్రధర్మం అంటూ టిడిపి కలవరిస్తోంది కానీ బిజెపికి అలాటి శషభిషలు లేనట్టున్నాయన్నవాదన వినిపిస్తోంది

కేంద్రం ఏపికి ఎలాంటి సాయం చేయడం లేదని..సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని టిడిపి అంటుంటే..మిగతా రాష్ట్రాల కన్నా ఏపికే ఎక్కువ సాయం చేస్తున్నామని..అయితే కేంద్రానికి పేరు రాకుండా ఏపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని బిజెపి ఆరోపిస్తున్నది. అంతేగాక కేంద్రం ఇచ్చే నిధులను చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న తీరుపై పర్యవేక్షణ చేయాలని బిజెపి కోర్ కమిటి తీర్మానించిన రోజు నుంచే రెండు మిత్రపక్షాల మధ్య దూరం పెరగటం ప్రారంభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. దీనికితోడు తెలుగుదేశం పార్టీని అనేక విధాలుగా అవమానిస్తున్నా చంద్రబాబు సమర్థతపైన అనుమానాల కంటే కూడా బిజెపి డ్రామాలకు ఆయన తలవొంచుతున్న వైనమే ఆంధ్రప్రదేశ్ కొంపముంచుతుందని అనిపిస్తోందన్న ఆందోళన దేశం వర్గాలలొ కనిపిస్తోంది. తాము జరుగుతున్న అవమానాలను బయటకు చెప్పుకోకుండా మిత్ర ధర్మాన్ని కొనసాగిస్తుండగా బిజెపి మాత్రం తామెంతో గొప్పగా మేలు చేస్తున్నట్టు చంద్రబాబు ప్రభుత్వం దానిని దుర్వినియోగం చేసున్నట్టు ప్రచారం చేసుకోవడాన్ని అడ్డుకోవడమెలాగన్న దానిపై తెలుగుదేశం సీనియర్ నేతలు వ్యూహరచనలో మునిగి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

రెండేళ్ల తదుపరి ప్రధాని అపాయింట్మెంట్ ఇచ్చి చంద్రబాబుని అవమానించడంతో పాటు రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై ఇచ్చిన హామీలు నెరవేర్చేలా కనిపించడంలేదన్న ఆవేదం తెలుగుదేశం పార్టీ వర్గాలలో ఉంది. దీనికితోడు విపక్ష నేత జగనకు, కాంగ్రెస ఎంపి కెవిపి రామచంద్రరావులకు అపాయింట్మెంట్ ఇచ్చి రాష్ట్ర ప్రజలను కించపరిచేలా వ్యవహరించారన్నది దేశం వర్గాల మాట. బయటికి కనిపించేలా ఎన్ని తిట్లు తిట్టుకుంటూ ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా బిజెపి, టిడిపిల మధ్య పొత్తు గట్టిగానే ఉంది. రెండు పార్టీల మధ్య ఉన్నట్టుండి ఒక్కసారిగా విబేధాలు తలెత్తాయి. ఒకపార్టీపై మరొక పార్టీ బురద చల్లుకునే దశకు చేరుకున్నాయి. దీన్ని బట్టి కొన్నాళ్లు పోయిన తర్వాతైనా బిజెపి టిడిపిని విరోధి పక్షంగా చూస్తుందన్న ఊహలు వస్తున్నాయి. తమ సహాయనిరాకరణ చేత, సొంత తప్పిదాలచేత బాబు విఫలం చెందడం ఖాయం కాబట్టి, 2019 నాటికి టిడిపికి ప్రత్యామ్నాయంగా ఎదుగుదామని చూస్తోందని వారి అంచనా. దానికి గాను వైసిపితో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పొత్తు లేదా అవగాహన పెట్టుకోవచ్చని కూడా అంటున్నారు. కేంద్రంలో వున్న కాంగ్రెసు తమకు అన్యాయం చేసిందనుకున్న ఆంధ్రులు దానికి తిరుక్షవరం చేశారని అందరూ చూశారు. ఇప్పుడు బిజెపి చేస్తూ వుంటే చూస్తూ కూర్చుంటారా? మళ్లీ కత్తెర చేత్తో పట్టుకుని వెయిట్ చేయరా? ఎన్నికల సమయం వచ్చేసరికి టిడిపి తన వైఫల్యాలన్నిటికీ కేంద్ర సహాయనిరాకరణే అంటే బిజెపిపై నేరాన్ని నెట్టేస్తే బిజెపి గతేమిటి? వాళ్లకా భయం లేదా? అంతకుముందు పట్టులేని తమిళనాడు, కేరళలలో కాలూనడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారే, కాస్తో కూస్తో బేస్ వున్న ఆంధ్రలో వున్నది వదులుకుంటారా? టీవీ చర్చల్లో పాల్గొనే బిజెపి నాయకులు యీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నారు. రాష్ట్రాన్ని ఇబ్బందులు పెట్టే బిజెపితో ఈ మొహమాటాలెందుకు అని సొంత పక్షాలు అడుగుతున్న క్రమంలోనే ఎవరికితోచిన ఊహాగానాలను జత చేస్తున్నాయి. అవేమీ కాదంటారీయన. కాకపోవచ్చు, మరి మౌనానికి అసలు కారణం ఏమిటో చెప్పాలి. కేంద్రం పట్ల మెతక వైఖరి అవలంబించే ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలూ మెచ్చరు.

ముందస్తు ఎన్నికలు సమైక్య స్ఫూర్తికి వ్యతిరేకం

నిజానికి బిజెపికి రాబోయే ఎన్నికలలో అనుకున్న అని లేదా ముందు వచ్చిన అన్ని సీట్లు రావు మొన్న గుజరాత్లో జరిగిన ఎన్నికలు మరియు వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ వుంజుకుంది అనే చెప్పాలి. ప్రభుత్వ వ్యతిరేకత వాళ్ళ గత ఎన్నికలలో వచ్చినన్ని సీట్లు రావు మరియు నోట్ల రద్దు వాళ్ళ సామాన్యులు పడిన బాధలు తీర ఇంతా చేసి ఏమి ఉపయోగం లేకపోవడం,మోడీ ప్రభుత్వం వచ్చిన కూడా బీదల కష్టాలు తీరలేదు నిజానికి మోడీ మీద చాలా ఆశలు పెట్టుకున్నారు కాని మోడీ తీవ్ర నిరాశ పరచారు. అధికారంలోకి వచ్చిన సంవత్స రానికే నల్లధనం దేశానికి తెచ్చి పెడతాను అని చెప్పాడు ఇప్పుడు ఆ ఊసే లేదు, మత కల్లోలాలు,దళితుల పై దాడులు,ధరలు అమాంతంగా పెరిగిపోవడం ఇలా ప్రతి ఒక్కటి పేద మధ్య తరగతి నడ్డి విరిచయనే చెప్పాలి.

బాగా చెప్పుకోదగ్గ ఒక పథకం కూడా మోడీ ప్రభుత్వం తీసుకు రాలేదు ఏవిధంగాను పేదలకు న్యా యం చేయలేకపోయారు. దేశంలో పెద్ద ఎత్తున వచ్చిన అసహనానికి కూడా కరకులైయ్యారు వరుసగా మేధావులు,సాహిత్యకరులపై దాడులు హత్యలు జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇన్ని కారణాలు ఉండటం వల్ల దేశం మొత్తం మీద ఒకేసారి ఎన్నికలకు పొతే కాస్త పంచుకొని అసలు ప్రతిపక్ష మే లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు దీని ద్వారా కేంద్రంలో,రాష్ట్రంలో గెలిచిన ప్రభుత్వాలను ప్రతిపక్షాలు అడ్డుకట్ట వెయ్యలేవు అప్పుడు ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంది అది దేశ ఔన్నత్యానికి భాగం ఏర్పడుతుంది. ఇప్పుడు ముదంస్తూ ఎన్నికలకు పోయి మొత్తం తన చెప్పు చేతల్లో పెట్టుకోవాలని పన్నిన పన్నాగమే ఇది.

-విరాజిత (విజ్జు), 9700747280

ఉద్యోగాల భర్తీ ఎప్పుడు?

తెలంగాణలో నిరుద్యోగ యువకుల పరిస్థితి చాల దారుణంగా తయారు అయింది .ఒకవైవు ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికెషన్స్ ప్రకటించటం లేదు మరియొక వైవు రంగంలో ఉద్యోగులను తొలగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఉద్యోగాలు భర్తీ విషయంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. నీళ్లు,నిధులు,నియామకాలు అన్న ట్యాగ్లైన్తో తెలంగాణ ఉద్యమం జరిగింది .2014 నుంచి 2017 ఆఖరి వరకు అన్ని ప్రభుత్వ నియామక సంస్థల ద్వారా దాదావు7800 ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రభుత్వం ప్రక టించింది .ప్రభుత్వ మేనిఫెస్టో ప్రకారం 1 లక్ష 7 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినా కానీ 2017 ఆఖరి వరకు 7800 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసింది . మిగిలిన 15 నెలల కాలంలో మిగిలిన ఉద్యోగాలు

ప్రభుత్వం ఎలా భర్తీ చేస్తుం దో మేధావులకు సైతం అంతుబడుటం లేదు లక్షలాది నిరుద్యోగులు ఆతృతగా ఎదురుచూస్తున్న రాష్ట్ర అటున్నత ఉద్యోగాలైనా గ్రూప్-1 నోటిఫికేషన్ తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్ ఇంతవరకు ప్రకటించ లేదు. 2015 డిసెంబర్ 31 తారీఖున వెలువడిన గ్రూప్-2 ఉద్యో గాలు ఇంతవరకు భర్తీ కాలేదు. గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి దారుణం గా తయారయింది సాధారణ డిగ్రీ కలి గిన నిరు ద్యోగులు పరిస్థితి చాల దారుణంగా వుంది. వారి కొరకై ప్రభుత్వము ఇంత వరకు ఎటువంటి నోటిఫికేషన్ విడుదలచేయలేదు. ప్రకటించిన ఒక్క గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ ఇంతవరకు నోచుకోలేదు. 2 సంవత్సరాలు కావొస్తు న్నా గ్రూప్- 2 ఉద్యోగాలు ఇంకా భర్తీ కాలేదు. ఏంతో మంది నిరుద్యోగులు తమ బలిదానాలు మిగిలిన జీవితాలను ఉద్ధరించాలని ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమం కొరకై పోరాడారు. తమ ఉద్యోగాల తమకు దక్కుతా యని ఏంతో ఆశ పడ్డారు .కానీ వారి ఆశ లన్ని ఆడియా శలు అయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి.

– కె. శేఖర్ బాబు, హైదరాబాద్

అవకతవకల అభివృద్ధి మంత్రం

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ని గుర్తుకు తెచ్చుకొంటూ 68వ గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని దేశం జరుపుకుంటుంది. అత్యున్నత ప్రమాణాలు కలిగిన రాజ్యాంగం లోని ఆదర్శాలకు అనుగుణంగా దేశం ఎంత దూరం ప్రయాణించిందో ఇలాంటి సందర్భాల్లోనే బేరీజు వేసుకోవాలి. రాజ్యాంగ పీఠికలోనే ప్రజలందరికీ అవకాశాల్లోను,స్థితిలోనూ సమానత్వం సాధించాలని సంకల్పం ఉంది. అయితే ఆర్థిక సమానత్వం గురించి చూద్దాం. అవకాశాలు కూడా అనుసరించే ఉంటాయి కాబట్టి ఒకటి చూస్తే రెండోది అర్థమైపోతుంది. తాజాగా ఆక్స్ ఫామ్ సంస్థ 2017లో సంపద లేదా ఆదాయం పంపిణీ గురించి వివరాలు తెలిపింది.

దాని ప్రకారం వచ్చిన ఆదాయంలో 73% ఒకరి (ఒక శాతం)దగ్గరే పోగుపడింది. మిగతా తొంభైతొమ్మిది మంది కి మిగిలిన 27శాతం దక్కిందన్న మాట. అంటే వందరూపాయలు దొరికితే అందులో ఒక్కడే డెబ్బైమూడు రూపాయలు జేబులో వేసుకోగా,మిగతా 99మందికి చెరో పావలా మిగిలిందన్నమాట. ఒక వస్త్ర వ్యాపారంలో పనిచేసే పెద్ద అధికారి ఏడాదిలో సంపాదించే మొత్తాన్ని,ఒక గ్రామీణ శ్రామికుడు తాను సంపాదించా లంటే అతనికి 941ఏళ్ళు పడుతుందట. అంటే ఒకడి పది మాసాల జీతానికి మరొకడి పది తరాల శ్రమ సమానమన్నమాట. ఈ దేశంలో సగం జనాభా కి అంటే 62 కోట్ల మంది ఆదాయంలో పెరుగుదల కేవలం ఒక్క శాతం. వ్యత్యా సాల్ని మరింత పెంచే ఈ రకం అభివృద్ధి దేశ ప్రగతికి ప్రమాదకారి. సామాజిక అశాంతికి బీజం వెయ్యడంతో బాటు అంతిమంగా దేశాన్ని వెనక్కి నెడుతుంది. ప్రభుత్వం విద్యా,ఆరోగ్యం,అందరికీ ఉపాధి గీటురాళ్ళుగా సమ్మిళిత అభివృద్ధి దిశగా ఆలోచించాలి. సంపద సృష్టి,వికేంద్రీకరణ,పంపిణీ అన్నీ న్యాయంగా ఉండాలి. లేదంటే ప్రజలే ప్రభువులన్న గణతంత్ర స్ఫూర్తికి అర్థం ఉండదు.

-డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీ పురం.

ఇవి ఓట్లు రాల్చే సర్వేలేనా?



ఇస్కా రాజేష్బాబు, 96520 39780
‘సూర్య’ అమరావతి బ్యూరో చీఫ్

- దేశం-కమలం భాగస్వామ్యంపై చర్చలు
- గతం కన్నా ఎక్కువ సీట్లు వస్తాయంటున్న సొంత సర్వే
- కాపుల రిజర్వేషన్ ఇచ్చినా సానుకూలతపై ఆందోళన
- అధికార పార్టీ శాసనసభ్యుల పనితీరుపై అసంతృప్తి
- అన్నకే లేదు, తమ్ముడికా ఛాన్సులుండవన్న రాములమ్మ



(నిన్నటి తరువాయి)

ఇక బీజేపీ-టీడీపీ ఒకే భాగస్వామ్యంతో వెళ్లే వీలుందని అంచనా వేసింది. ఒకవేళ బీజేపీ విడిగా పోటీ చేసినా టీడీపీకి వచ్చే నష్టం లేదని ఆ సర్వేలు చెబుతున్నాయి

అధికార పార్టీ సర్వేపై ఆసక్తి...

తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సర్వే ఫలితాలు ఆ పార్టీలో నూతనేత్తేజాన్ని నింపాయి. రెండు ప్రైవేట్ ఏజెన్సీలతో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సర్వే చేయించినట్లు తెలిసింది. ఈ సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.

2014లో కంటే ఎక్కువ సీట్లను టీడీపీ కైవసం చేసుకుంటుందని సర్వే తేల్చింది. 2019లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి 140 నుంచి 145సీట్లు వస్తాయని సర్వేలో వెల్లడైంది. అంతేకాదు, రాయలసీమలో తెలుగు దేశం పార్టీ బలం పుంజుకుందని సర్వే ఫలితాలు చెప్పుకొచ్చాయి. రాయల సీమలో 2014లో కంటే అత్యధిక సీట్లు దక్కుతాయని సర్వే తేల్చింది. అయితే రెడ్డి సామాజిక వర్గం అత్యధికంగా ఉన్న ప్రకాశం జిల్లాలోని కొన్ని నియోజక వర్గాల్లో, నెల్లూరు జిల్లాలో టీడీపీ పరిస్థితి కొంత బలహీనంగానే ఉందని సర్వేలో తేలింది. కాపుల రిజర్వేషన్ అంశంపై సీఎం చంద్రబాబు సానుకూలంగా ఉండటంతో గోదావరి జిల్లాల్లో ఆ పార్టీకి 2019 లో ఎదురులేదని తెలిసింది. 2014 ఎన్నికల్లో రాయలసీమలోని 52సీట్లలో టీడీపీకి 23 సీట్లు మాత్రమే దక్కాయి. కానీ ఇప్పుడా పరిస్థితి మారినట్లు, సీమలో టీడీపీ ప్రభావం చూపనున్నట్లు సర్వే చెబుతోంది. కడప, కర్నూలు జిల్లాల్లో వైసీపీ కీలక నేతలు టీడీపీలో చేరడంతో పార్టీ పరిస్థితి మెరుగుపడినట్లు సర్వేలో వెల్లడైంది. ఇక రాష్ట్రంలో ప్రజలు టీడీపీ పాలనపై సంతృప్తితో ఉన్నారో, లేదో కూడా సర్వే చెప్పింది.

ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్లు, రేషన్ సరుకుల పంపిణీపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని టీడీపీ చేయించిన సర్వేలో తెలిసింది. కొన్ని ప్రాంతాల్లో యువత నిరుద్యోగ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపలేకపోయిందని అసంతృప్తితో ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది. మరికొన్ని నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీ మారడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిసింది. ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సానుకూలంగానే ఉన్నారని కానీ కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు నిరాశాజనకంగా ఉందని టీడీపీ చేయించిన సర్వేలో తెలిసింది.

పవన్ పార్టీ 9 సీట్లే గెలుస్తుందట...

తెలుగు రాష్ట్రాల రాజకీయాలు రోజు రోజుకు మారుతున్నాయి. కీలక మలుపులు తిరుగుతున్నాయి. అధికార పార్టీకి గొడుగు పట్టేలా ఉంది పవన్ పార్టీ పరిస్థితి. చంద్రబాబు ఏపీని అభివృద్ధి చేసేందుకు తన వంతుగా పాటు ఎడుతున్నాడు. వైసీపీ అధినేత జగన్ అదే ప్రజల కోసం ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్నారు. సినీనటుడు పవన్కళ్యాణ్ జనసేన పార్టీ పేరుతో ప్రజల ముందుకు వెళుతున్నాడు. ఫలితంగా ఏ పార్టీకి ఎంత శాతం ఓట్లు వస్తాయనేది ఇప్పుడు కీలకంగా మారింది. 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. పవన్ కల్యాణ్ వారికి మద్దతుగా నిలిచాడు. కానీ అసెంబ్లీ ఉప ఎన్నికలు గానీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. అయినా సరే టీడీపీ ఘన విజయం సాధించింది. వైసీపీ గత ఎన్నికల్లో ఒంటరిగా పోరాడి 67 సీట్లు సాధించింది. వారిలో 23 మంది పార్టీ మారారు. ఉన్న వారిలోను అటు ఇటు అంటున్నారు. ఫలితంగా ఆ పార్టీ ఇరకాటంలో ఉంది. బీజేపీ, టీడీపీ పొత్తు ఉంటుందా లేదా అని ఇంకా తేలలేదు. పవన్కల్యాణ్ వారితో పోటీ చేస్తాడా లేక ఒంటరిగా వెళతాడా అనేది ఇంకా తేలలేదు. కొన్ని విషయాల్లో పవన్ కల్యాణ్ తన చేతగాని తనాన్ని చూపిస్తున్నాడు. ఏపీకి వచ్చి చంద్రబాబు పాలన బాగుందన్నాడు. తెలంగాణకు వెళ్లి కేసీఆర్ స్మార్ట్ సి.ఎం అన్నాడు. ఫలితంగా అతను నిజం చెబుతున్నాడా.. లేక వారికి బాకా ఊదుతున్నాడా అనే సందేహం వస్తోంది.

తాజా సర్వేలను బట్టి జనసేన ఒంటరిగా పోటీ చేస్తే గెలిచే అవకాశాలు అంతంత మాత్రమే. ఇక చిరంజీవి ప్రజారాజ్యం గతంలో 16 శాతం ఓట్లతో 18 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అందులో రెండు తెలంగాణ, 16 సీట్లు ఏపీలోనివే. చిరంజీవి రెండు చోట్ల పోటీ చేయగా సొంతూరులో ఓటమి రుచి చూపించారు అక్కడి జనాలు. మొగల్తూరులో బడికి స్థలం ఇవ్వమన్నా ఒప్పుకోకుండా అమ్మేశారనే అపవాదును ఎప్పటి నుంచో మోస్తున్నాడాయన. ఫలితంగా అక్కడ ఓడిపోవాల్సి వచ్చింది. ఆ సంగతి పక్కన పెడితే ఇప్పుడు పవన్ జనసేన పార్టీ ప్రజారాజ్యం పార్టీకి వచ్చిన ఓట్లు కన్నా తక్కువగా 10 శాతం ఓట్లకు పరిమితం కానున్నట్లు తాజా సర్వేలు ఇదే చెబుతున్నాయి.

చిరంజీవికే సీన్ లేదు. ఇక తమ్ముడు పవన్ కల్యాణ్ వల్ల ఏమవతుందని విజయశాంతి లాంటి వారు ముందే చెప్పేశారు. జనసేన 10 శాతం ఓట్లు తెచ్చుకుని, కేవలం 9 సీట్లు మాత్రమే వస్తాయట. జనసేన ఏపీలోని గోదావరి జిల్లాలతో పాటు, కృష్ణా, విశాఖ జిల్లాలలో తక్కువగా ఉంటుందని సర్వే అంచనా. రాయల సీమ, ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో జనసేన ప్రభావం కొద్ది మేర ఉంటుందని ఆ ఆసర్వే తేల్చింది. పవన్ కల్యాణ్కు ఏం చేయాలో తెలియక పోవడం కొన్ని విషయాల్లో క్లారిటీ లేకపోవడంతో ఆయన్ను జనాలు నమ్మడం లేదని తెలుస్తోంది.

కేసీఆర్ తాట తీస్తానని ప్రగల్భాలు పలికిన పవన్ ప్రస్తుతం అతన్ని ఇంద్రుడు, చంద్రుడు అంటున్నారు. అదే పవన్ చేతగాని తనాన్ని చెబుతుందంటున్నారు. అధికార పార్టీకి సలామ్ కొట్టే తత్వం వల్ల పవన్ నే కాకుండా జనసేన నేతలకు దిక్కుతోచని పరిస్థితి తలెత్తిందంటున్నారు. అందుకే ఓటింగ్ శాతం తగ్గుతుందనేది సర్వేలు చెబుతున్న మాట. ఈ సర్వే వివరాలు పార్టీలను గట్టెక్కిస్తాయో లేదో వేచి చూడాల్సిందే మరి.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p



పుష్కరం తరువాత బడ్జెట్ ముందు జోరు; రికార్డుల్లో మార్కెట్లు

ముంబై: దేశీయ మార్కెట్లు సోమవారం సరికొత్త రికార్డుల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్ల సంకేతాలు, బడ్జెట్‌పై సానుకూల అంచనాల నేపథ్యంలో ఫిబ్రవరి డెరివేటివ్ సీజన్‌ను ఉత్సాహంగా ప్రారంభించిన సూచీలు.. చాలా సేపు ఆ జోరును కొనసాగించాయి. ఒక దశలో సెన్సెక్స్ 350 పాయింట్లకు పైగా.. నిఫ్టీ దాదావు 100 పాయింట్ల లాభంతో ట్రేడ్ అయ్యాయి. అయితే చివరి గంటల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో కాస్త ఒత్తిడికి గురైనప్పటికీ.. లాభాలను మాత్రం నిలబెట్టుకున్నాయి. కొత్త రికార్డుల్లో స్థిరపడ్డాయి.

సోమవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 233 పాయింట్లు లాభపడి 36,283 వద్ద, నిఫ్టీ 61 పాయింట్ల లాభంతో 11,130 వద్ద ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.57గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో ఐషర్ మోటార్స్, మారుతి సుజుకీ, హెచ్‌డీఎఫ్‌సీ, భారతీ ఇన్‌ఫ్రాటెల్, యూపీఎల్ లిమిటెడ్ షేర్లు రాణించాయి. కాగా.. ఫార్మా కంపెనీల షేర్లు మాత్రం కుదేలయ్యాయి. డాక్టర్ రెడ్డీస్ షేరు విలువ దాదావు 6శాతం వరకు పతనమైంది. ఇక లుపిన్, గెయిల్, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ పెట్రోలియం షేర్లు కూడా నష్టపోయాయి. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా నెల రోజుల వ్యవధిలోనే సెన్సెక్స్ 2000 పాయింట్లు ఎగబాకింది. అటు జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ నిఫ్టీ కూడా జోరును అందివుచ్చుకుంటూ 11వేల మైలురాయిని తాకింది. 2018 ఆరంభం నుంచి మార్కెట్ల జైత్రయాత్ర కొనసాగుతూనే ఉంది.



29-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,630.72
గరిష్ఠం	36,150.21
కనిష్ఠం	36,621.67
ముగింపు	**36,283.25**
మార్పు (పా)	232.81
మార్పు (శా)	0.63

నిఫ్టీ	
ఆరంభం	11,079.35
గరిష్ఠం	11,166.95
కనిష్ఠం	11,079.35
ముగింపు	**11,130.40**
మార్పు (పా)	60.75
మార్పు (శా)	0.55

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,604.76	+64.95	+0.56
S&P BSE SENSEX Next 50	36,622.06	-121.01	-0.33
S&P BSE 100	11,541.40	+48.30	+0.42
S&P BSE Bharat 22 Index	3,857.39	-27.86	-0.72

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
MPHASIS	884.40	+62.30	+7.58
ASTRAMICRO	117.70	+5.75	+5.14
LTI	1280.60	+58.10	+4.75
CANFINHOME	461.85	+18.80	+4.24
MARUTI	9634.50	+357.30	+3.85

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
JPASSOCIAT	20.25	-1.75	-7.95
IFCI	28.55	-2.20	-7.15
GRUH	553.95	-37.85	-6.40
FORTIS	147.35	-10.00	-6.36
DRREDDY	2355.75	-148.25	-5.92

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PEL	2800.80	713.95	2546182
ICICIBANK	357.30	227.87	6302170
HDFC	1953.25	207.87	1066863
GODREJCP	1060.55	103.84	972090
MARUTI	9634.50	96.76	100568

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.4983	యూరో	79.0681
యన్	58.3600	పౌండ్	90.9169

బడ్జెట్ మనకేం ఇవ్వనుంది?



- మరో మూడు రోజుల్లో బడ్జెట్
- ఆర్థిక వ్యవస్థకు ఉద్దీపనే లక్ష్యం
- వృద్ధి రేటు పెంచేలా నిర్ణయాలు
- చిన్న వ్యాపారులకు తాయిలాలు
- 'జీఎస్టీ' ఆగ్రహం తొలగేలా నిర్ణయాలు

న్యూఢిల్లీ: మరోసారి పార్లమెంట్ ఎన్నికలు జరిగేలోవు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టబోయే చివరి పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో, మరో మూడు రోజుల్లో పార్లమెంట్ ముందుకు రానున్న బడ్జెట్ పై సర్వత్ర ఆసక్తి నెలకొంది. 2025 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ, గత వారం తన దావోస్ పర్యటనలో వ్యాఖ్యానించిన నేపథ్యంలో, ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచే నిర్ణయాలతో పాటు ప్రజలకు ఆనందాన్ని కలిగించే నిర్ణయాలూ కొన్ని ఈ బడ్జెట్ లో వెలువడవచ్చని ఆర్థిక నివుణులు అంచనా వేస్తున్నారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లను, చిన్న చిన్న వ్యాపారులకు మేలు కలిగేలా తాయిలాలను జైట్లీ తీసుకు వస్తారని అంచనా వేస్తున్నారు. గడచిన రెండు సంవత్సరాలతో పోలిస్తే ఆర్థిక వ్యవస్థలో వృద్ధి రేటు పెరిగినట్టు సంకేతాలు కనిపిస్తున్నా, పంట దిగుబడి తగ్గడం, లక్షలాది మంది యువత నిరుద్యోగులుగా మిగులుతుండటం, జీఎస్టీపై ఇంకా పూర్తి అవగాహన పెరగక పోవడం, నోట్ల రద్దు తరువాత ఏర్పడిన పరిణామాలు మోదీ సర్కారుకు అడ్డంకులుగానే భావించవచ్చు. మార్చి 2018తో ముగిసే ఆర్థిక సంవత్సరం చివరకు స్థూల జాతీయోత్పత్తి రేటు 6.5శాతానికి తగ్గుతుందని ప్రభుత్వం గత అంచనాలను సవరించుకోవడానికి కూడా ఈ అడ్డంకులే కారణం. 6.5 శాతం వృద్ధి రేటు నాలుగేళ్ల కనిష్ఠం కాగా, భవిష్యత్తులో ఇది రెండంకెల సంఖ్యకు చేరుతుందని కూడా మోదీ సర్కారు ఘంటాపథంగా చెబుతున్న పరిస్థితి.

ఇక ఈ బడ్జెట్ లో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేలా అరుణ్ జైట్లీ పలు కీలక నిర్ణయాలు ప్రకటిస్తారని తెలుస్తోంది. సాధారణ ఎన్నికలకు ముందు చివరి బడ్జెట్ కావడంతో పంటల బీమా, గ్రామాల్లో గృహ నిర్మాణాలకు పెద్ద పీట వేయవచ్చని సమాచారం. ఈ విషయాన్ని పేరును వెల్లడించేందుకు ఇష్టపడని ఓ ఆర్థిక శాఖ అధికారి స్వయంగా వెల్లడించారు. ఉద్యోగ సృష్టి, వృద్ధి రేటుకు ఉద్దీపన ఈ బడ్జెట్ లక్ష్యాలని ఆయన అన్నారు. రైతులకు ప్రోత్సాహకాలు, చిన్న వ్యాపారులకు అండగా నిలిచేలా నిర్ణయాలు కూడా ఉంటాయని ఆయన అన్నారు.

జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వానికి దూరమయ్యారని భావిస్తున్న కొన్ని వర్గాలను తిరిగి అక్కున చేర్చుకునేందుకు కూడా జైట్లీ కొన్ని నిర్ణయాలను ప్రకటిస్తారని భావిస్తున్నారు. ఇక మౌలిక రంగంలోకి వస్తే, మరిన్ని జాతీయ రహదారులు, రైల్వే లైన్ల అభివృద్ధికి కూడా భారీగా కేటాయింవులు ఉండవచ్చని తెలుస్తోంది. గత సంవత్సరం నవంబర్ లోనే బడ్జెట్ ప్రతిపాదనల కసరత్తు ప్రారంభించిన జైట్లీ, ఈ మేరకు కొన్ని సంకేతాలను ఇచ్చారు కూడా. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తాను ప్రాధాన్యత ఇస్తానని జైట్లీ వెల్లడించారు.

ఇక జైట్లీకి ఉన్న ప్రధాన అడ్డంకుల్లో ఒకటి ద్రవ్య లోటు. జీడీపీలో 3.2 శాతంగా ఉన్న ద్రవ్యలోటు, ఈ బడ్జెట్ లో మరింతగా పెరగవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బడ్జెట్ సమతుల్యత అంత సులభమైన పనేమీ కాదని ప్రముఖ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ సంస్థ గోల్డ్ మన్ సాక్స్ వ్యాఖ్యానించింది. ఇప్పటికే ద్రవ్యోల్బణం పెరిగిందని, ద్రవ్య లభ్యత కఠినమైందని, బాండ్ మార్కెట్ పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉందని గుర్తు చేసింది. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన మరో ముఖ్య విషయం, ఆదాయం పెంచుకునేందుకు ప్రభుత్వం ముందున్న మార్గాలు చాలా తక్కువగా ఉన్నాయి.




మొత్తం పన్ను వసూళ్లలో దాదావు సగ భాగం ఉన్న పరోక్షపన్నులు ఇప్పుడు జీఎస్టీ పరిధిలోకి వెళ్లిపోయాయి. ఇదే సమయంలో ప్రత్యక్ష పన్నులు, కార్పొరేట్ పన్నులు, వ్యక్తిగత పన్నులపై మాత్రం ఆర్థిక శాఖ నియంత్రణ కొనసాగనుంది. సాలీనా రూ. 50 కోట్ల కన్నా తక్కువ టర్నోవర్ ఉన్న కంపెనీల్లో, జీఎస్టీ తరువాత ఏర్పడిన ఆగ్రహాన్ని చల్లార్చేందుకు జైట్లీ కొన్ని రాయితీలను ప్రకటించవచ్చని కూడా తెలుస్తోంది. ఇక 2018-19లో ప్రభుత్వ రంగ కంపెనీల్లో వాటాల విక్రయం ద్వారా కనీసం లక్ష కోట్ల రూపాయలను ఖజానాకు చేర్చేందుకు మోదీ సర్కారు నిర్ణయం తీసుకుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో, అందుకు తగ్గ రూట్ మ్యాప్ ను తన బడ్జెట్ ప్రతిపాదనల్లో భాగంగా జైట్లీ వెల్లడిస్తారని తెలుస్తోంది.

ఈ సంవత్సరం వాటాల విక్రయం ద్వారా రూ. 72,500 కోట్లను సమీకరించాలని భావించిన కేంద్రం, ఏకంగా రూ. 92,500 కోట్లను సమీకరించింది. సమీప భవిష్యత్తులోనే ప్రభుత్వ రంగ ఎయిర్ ఇండియాలో వాటాల విక్రయాన్ని తెరపైకి తేవచ్చని కూడా ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ సంవత్సరం తొలి ఆరు నెలల వ్యవధిలోనే ఎయిర్ ఇండియాలో 49 శాతం వాటాల విక్రయం పూర్తవుతుందని కూడా అంచనా. ఇక అత్యధికులు ఎదురుచూసే, వ్యక్తిగత ఆదాయవు పన్ను స్లాబ్ లు ఈ సంవత్సరం మారే అవకాశాలు కనిపించడం లేదు. ఇదే సమయంలో పన్ను చెల్లింవుదారులకు స్వల్ప ఊరటను ఇచ్చే నిర్ణయాలను జైట్లీ ప్రకటిస్తారని ఆర్థిక శాఖ వర్గాలు అంటున్నాయి.

ఈక్విటీ మార్కెట్‌తో జాగ్రత్త

- స్టాక్‌మార్కెట్‌పై ఆర్థిక సర్వే కీలక వ్యాఖ్యలు
- ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ చర్యలతోనే మార్కెట్ బూమ్
- త్వరలో బద్దలయ్యే అవకాశం
- ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్



న్యూఢిల్లీ: కొత్త రికార్డులతో దూసుకెళుతున్న దేశీయ ఈక్విటీమార్కెట్లపై ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కీలక హెచ్చరిక చేశారు. మార్కెట్‌లో బబుల్ లాంటి వాతావరణం నెలకొందని చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్రమ ఆస్తులను నిరోధించే భాగంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పెట్టుబడులు ఈక్విటీ మార్కెట్లకు తరలినట్టు తెలిపారు. ముఖ్యంగా నోట్ల రద్దు తర్వాత విధించిన పన్ను దీనికి దారి తీసిందన్నారు. నగదు నిల్వలు, ఆస్తులు, బంగారం నిల్వలపై విధించిన పన్ను కారణంగా స్టాక్‌మార్కెట్ పెట్టుబడులకు మళ్లినట్టు తెలిపారు. అయితే ఈ బబుల్ ఎవుడైనా పేలే అవకాశం ఉందంటూ ఇన్వెస్టర్లకు కీలక సూచనలు అందించారు. ఎకనామిక్ సర్వే రిపోర్టును సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మార్కెట్లు బాగా పెరిగినవుడు తప్పని సరిగా వెనక్కి రావాలని, ప్రపంచవ్యాప్తంగా ఈ ధోరణిని చూశామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అప్రతమత్తంగా వుంటూ మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్లో స్టాక్ ధరల పరంగా వేగంగా వృద్ధి చెందుతున్నట్లు మార్కెట్ అంచనా వేస్తోంది. ఏదేమైనా, ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రమాదాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలంటూ ఆర్థిక సర్వే నివేదిక ఈ భయాలను వునరుద్ఘాటించింది. ఆదాయ వృద్ధి అంచనాలు భారతదేశంలో చాలా ఎక్కువగా ఉన్నాయని సర్వే నివేదించింది. భారతదేశంలో స్టాక్ మార్కెట్ పెరుగుదలలో ఉంది. కానీ ప్రపంచ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో కార్పొరేట్ లాభం / జీడీపీ నిష్పత్తి క్షీణిస్తోందని పేర్కొంది. ఇది భారత్‌లో 3.5క్షీణిస్తే.. అమెరికా 9శాతం జీడీపీతో పటిష్టంగా ఉందని పేర్కొంది. స్టాక్ మార్కెట్ బూమ్ కాలంలో, అమెరికా రియల్ రేట్లు సగటున -1.0 శాతం ఉండగా, భారతదేశంలో ఇది 2.2 శాతంగా ఉందని సర్వే తెలిపింది.

రెండేళ్లలో బ్యాంకు ఖాతాలకు నేరుగా సొమ్ము


న్యూఢిల్లీ: దేశంలో ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాకు నెలానెలా కొంత మొత్తం ప్రభుత్వం సమకూర్చే విధానం కార్యాచరణకు నోచుకోనుంది. రానున్న రెండేళ్లలో సార్వత్రిక కనీస ఆదాయం (యూబీఐ) పథకాన్ని ఒకటి రెండు రాష్ట్రాలైనా అమలు చేస్తాయని ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నా పెద్దా, ధనిక..పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ కనీస మొత్తం చెల్లించాలని 2016-17 ఆర్థిక సర్వే ప్రతిపాదించింది. కాగా,వచ్చే రెండేళ్లలో ఒకట్రెండు రాష్ట్రాలు తప్పనిసరిగా యూబీఐని అమలుచేస్తాయని అరవింద్ సుబ్రమణియన్ చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ప్రస్తుతం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అవినీతిలో కూరుకుపోవడంతో వాటితో పోలిస్తే సార్వత్రిక కనీస రాబడి కింద అందే మొత్తం పౌరుల కనీస అవసరాలను చాలావరకూ తీర్చవచ్చునే అభిప్రాయం నెలకొంది. ఒకటి, రెండు రాష్ట్రాలు ఈ పథకాన్ని తలకెత్తుకున్నా వాటి ఫలితాల ఆధారంగా దేశవ్యాప్తంగా యూబీఐని దశలవారీగా విస్తరిస్తారు.

కృష్ణపట్నం వద్ద స్నోమాన్ వేర్‌హౌసింగ్




హైదరాబాద్: కోల్ చైన్ అండ్ ఇంటిగ్రేటెడ్ టెంపరేచర్ కంట్రోల్డ్ లాజిస్టిక్స్ సేవల సంస్థ, స్నోమాని లాజిస్టిక్స్ లిమిటెడ్ తమ నూతన ఉష్ణోగ్రత నియంత్రిత వేర్‌హౌసింగ్ సదుపాయాన్ని కృష్ణపట్నం వద్ద ప్రారంభించింది. ఈ కేంద్రంలో ఉష్ణోగ్రత నియంత్రణ వద్ద 3600 పాలెట్స్ కాగా, అదనంగా 10000 చదరపు అడుగుల డ్రై వేర్‌హౌసింగ్ సదుపాయం ఉందని సంస్థ చైర్మన్ ప్రేమ్ కిషన్ గుప్తా వెల్లడించారు. విలువ ఆధారిత సేవల కోసం పూర్తిగా అంకితం చేసిన రూమ్ ఇందులో ఉందని, సముద్ర ఆహార ఉత్పత్తుల పరిశ్రమల ఎగుమతులకు సంబంధించిన సేవలను అందించనున్నామని ఆయన అన్నారు. తమ కృష్ణపట్నం వేర్‌హౌస్ ఖాతాదారుల పట్ల నిబద్ధతను తెలుపుతుందని అభిప్రాయపడ్డారు.

వాల్‌నట్స్ ద్వారా భావోద్వేగాల వృద్ధి




హైదరాబాద్: తరచూ వాల్‌నట్స్ తీసుకునే పురుషులలో భావోద్వేగాలు వృద్ధి చెందుతాయని, యూఎస్‌లోని న్యూ మెక్సికో యూనివర్శిటీ నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. రోజూ 2 ఔన్సుల చొప్పున 8 వారాల పాటు వాల్‌నట్స్ తినేవారిలో మూడ్‌కు సంబందించిన చికాకు 27 శాతం తక్కువగా నమోదైందని తేలింది. వర్శిటీ ప్రొఫెసర్ పీటర్ ప్రిబిస్ నిర్వహించిన ఈ స్టడీలో 18 నుంచి 25 ఏళ్ల వయసున్న యువకుల్లో నిత్యమూ వాల్ నట్స్ తింటే, కాగ్నిషన్‌ను నియంత్రణ సులభమైందని, మూడ్ స్కేల్ కూడా అధికమని తెలిపారు. వీరిలో కోపం కూడా నియంత్రణలో ఉందని వెల్లడైంది.

మాన్‌శాంటో నివేదిక విడుదల



హైదరాబాద్; 'గ్రోయింగ్ బెటర్ టుగెదర్' పేరిట మాన్‌శాంటో కంపెనీ 2017 నివేదికను విడుదల చేసింది. ధారణీయత అంశానికి తాము కట్టుబడి ఉన్నామని, సాగునీటిని సమర్థవంతంగా వినియోగించడమే లక్ష్యంగా, దీన్ని తయారు చేసినట్టు సంస్థ తెలిపిందది. ప్రతి సంవత్సరం 80 బిలియన్ గ్యాలన్ల నీరు వృధా అవుతోందని, ఈ నీటిని వాడుకుంటే మరిన్ని లక్షల ఎకరాల పంట చేతికందుతుందని తెలిపింది. వ్యవసాయ రంగంలో అతిపెద్ద సవాళ్లు ఎదురవుతున్న ఈ సమయంలో 2050 నాటికి మరో 250 కోట్ల భూమిపై ఉంటారని, వారికి ఆహారాన్ని అందించడం చాలా కష్టమని, ఇప్పుడున్న ఆహార ఉత్పత్తిని మరో 50 శాతం పెంచాలని వెల్లడించింది. అందుకు ప్రతి ఒక్కరూ కలసి ప్రకృతి వనరులను వినియోగించుకుంటూ ముందుకు సాగాల్సి వుంటుందని పేర్కొంది.

అంచనాలను అధిగమించిన టెక్ మహీంద్ర



ముంబై: దేశీయ టెక్ దిగ్గజం టెక్ మహీంద్రా క్యూ3 ఫలితాల్లో అదరగొట్టింది. ఈ ఏడాది మూడో క్వార్టర్ ఆర్థిక ఫలితాలను సోమవారం విడుదల చేసింది. విశ్లేషకుల అంచనాలను బీట్ చేస్తూ క్యూ3 (అక్టోబర్-డిసెంబర్)లో నికరలాభం 12.8 శాతం పెరిగి రూ .943 కోట్లకు పెరిగింది. మొత్తం ఆదాయం 2.2 శాతం పెరిగి రూ. 7776 కోట్లకు చేరింది. నిర్వహణ లాభం(ఇబిటా) రూ. 1256 కోట్లను తాకింది. ఇబిటా మార్జిన్లు 16.3 శాతంగా నమోదయ్యాయి. డాలర్ పరంగా రెవెన్యూ 2.5 శాతం పెరిగి 1,209 మిలియన్ డాలర్లకు చేరుకుందని మార్కెట్ ఫైలింగ్‌లో కంపెనీ వెల్లడించింది. వడ్డీకి ముందు ఆదాయం 17.9 శాతం పెరిగి 990 కోట్ల రూపాయలకు చేరుకుంది.

ఆపరేటింగ్ మార్జిన్ 12.7 శాతం పెరిగింది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై తాము ఎక్కువగా దృష్టిపెట్టామని, భవిష్యత్ ఆవశ్యకతల కనుగుణంగా తమ ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నామని టెక్ మహీంద్ర వైస్ ఛైర్మన వినీత్ నయ్యర్ తెలిపారు. మరోవైవు సోమవారం మార్కెట్లు ముగిశాక ఫలితాలు ప్రకటించడంతో మంగళవారం ట్రేడింగ్‌లో సానుకూల ప్రభావం ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు.

2018 ఆర్థిక సర్వే

టెలికాంపై టారిఫ్ వార్ ప్రభావం




న్యూఢిల్లీ: దేశీయ టెలికాం రంగం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని 2017-18 ఆర్థికసర్వే విశ్లేషించింది. ముఖ్యంగా టెలికాం రంగంలోకి కొత్తగా ప్రవేశించిన రిలయన్స్ జియో మార్కెట్ సంక్షోభానికి కారణమైందని పేర్కొంది. ఇతర కారణాలతోపాటు టారిఫ్ వార్ టెలికాం సేవల సంస్థలను దెబ్బతీసిందని చెప్పడం విశేషం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొత్త టెలికాం పాలసీ తీసుకొస్తోందని చెప్పింది. దీని రూపకల్పన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. 2018 లో ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని విడుదల చేయనుందని సర్వే వెల్లడించింది. అలాగే రెగ్యులేటరీ, లైసెన్సింగ్ విధానాలు, కనెక్టివిటీ, సేవల నాణ్యత, వ్యాపార సరళీకరణ, 5జీ సేవలు, ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్ లాంటి కొత్త టెక్నాలజీపై ఈ కొత్త విధానం దృష్టిపెట్టాలని సర్వే సూచించింది.

భారీ అప్పులు, తారిఫ్ వార్, అసంబద్ధమైన స్పెక్ట్రం చార్జీలు టెల్కోలను దెబ్బతీశాయని వ్యాఖ్యానించింది. టెలికాం మార్కెట్‌లో తక్కువ ధరలతో ఎంట్రీ ఇచ్చిన రిలయన్స్ జియో మార్కెట్‌లో సంక్షోభం ఏర్పడిందనీ, దీని కారణంగా ఇతర కంపెనీల ఆదాయం పడిపోయిందని తెలిపింది. ఈ సంక్షోభం పెట్టుబడిదారులు, రుణదాతలు, భాగస్వాములతోపాటు ఈ టెలికాం కంపెనీల వెండార్స్‌ను తీవ్రంగా ప్రభావితం చేసిందని సర్వే పేర్కొంది. అయితే హేతుబద్ధమైన స్పెక్ట్రం వేలం, ఇతన ఖర్చుల హేతుబద్ధీకరణ ద్వారా దీన్ని నియంత్రించాలని సర్వే సిఫార్సు చేసింది. కాగా సెప్టెంబరు 2017 ముగిసే నాటికి, మొత్తం వినియోగదారుల సంఖ్య 1,207.04 మిలియన్లుగా ఉంది. అందులో 501.99 మిలియన్ కనెక్షన్లు గ్రామీణ ప్రాంతాలు నమోదు కాగా 705.05 మిలియన్ల కనెక్షన్లు పట్టణ ప్రాంతాలవి.

ఆదివారం ఫ్రీకాల్స్‌ను ఆపేస్తున్న బీఎస్ఎన్ఎల్

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు షాక్ ఇచ్చింది. ల్యాండ్ లైన్ ద్వారా ఆదివారంనాడు చేసుకునే ఫ్రీకాల్స్ సౌకర్యాన్ని నిలిపివేయాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి దేశ వ్యాప్తంగా ఈ నిలిపివేత అమల్లోకి వస్తోంది. దీంతో, మిగిలిన రోజుల్లో కాల్స్‌కు ఛార్జ్ చేసినట్టుగానే ఆదివారాల్లో కూడా ఛార్జ్ చేయబోతున్నారు. పాత కస్టమర్లతో పాటు, కొత్త కస్టమర్లకు కూడా ఇది వర్తిస్తుందని బీఎస్ఎన్ఎల్ తెలిపింది. మరోవైవు ఈ నెల మధ్యలో రాత్ర వూట ఫ్రీగా చేసుకునే కాల్స్ సదుపాయాన్ని కూడా బీఎస్ఎన్ఎల్ సమీక్షించింది. ఫ్రీ వాయిస్ కాలింగ్ సదుపాయాన్ని రాత్రి 9 గంటల నుంచి కాకుండా 10.30 నుంచి చేసుకునేలా మార్చింది. 2016 ఆగస్టు 21న ఫ్రీ నైట్ కాలింగ్, ఫ్రీ సండే కాలింగ్ సదుపాయాలను బీఎస్ఎన్ఎల్ అందుబాటులోకి తీసుకొచ్చింది.

'బాహుబలి'కి ఇంత విజయం ఎలా? తేల్చేందుకు అహ్మదాబాద్ ఐఐఎం అధ్యయనం



న్యూఢిల్లీ: ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఓ ఇండియన్ సినిమాగా విడుదలై, సంచలన విజయం సాధించిన 'బాహుబలి' ఘన విజయం వెనుక కారణాలపై సునిశిత అధ్యయనం చేపట్టేందుకు అహ్మదాబాద్ ఐఐఎం కదిలింది. సినిమా కథ, దర్శకత్వం, గ్రాఫిక్స్, సంగీతంతో పాటు సినిమా ప్రమోషన్ కు చిత్ర నిర్మాతలు అవలంబించిన విధానాలపై కూడా స్టడీ చేయాలని నిర్ణయించారు.

సినిమా సూపర్ హిట్ అవడానికి తోడ్పడిన అంశాలపై స్టడీ చేయాలని గెస్ట్ ప్రొఫెసర్ గా ఉన్న భరతన్ కందస్వామి సంకల్పించగా, ఆయనకు పూర్వ విద్యార్థులు కూడా తోడయ్యారు. ఐఐఎం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మేనేజ్ మెంట్ విభాగంలో ప్రత్యేక అంశంగా బాహుబలి ఘనవిజయాన్ని చేర్చాలని నిర్ణయించారు. దీంతో ఈ అంశంపై విద్యార్థులు లోతైన అధ్యయనం చేసే అవకాశం లభిస్తుంది. నాలుగునెలల్లో ఈ స్టడీ పూర్తి కానుందని ఐఐఎం వర్గాలు వెల్లడించాయి. ఇదో గొప్ప చిత్రమని, కళ, సాంకేతిక పరిజ్ఞానాలకు వ్యాపారం కూడా తోడైందని ఈ సందర్భంగా భరతన్ కందస్వామి వ్యాఖ్యానించారు. సృజనాత్మకంగా, కళాత్మకంగా ఉండే సినిమాలు మంచి కలెక్షన్లు రాబట్టలేకపోవచ్చని, కొన్నిసార్లు టెక్నాలజీని వాడినా ఉపయోగం ఉండదని గుర్తు చేసిన ఆయన, కథ బాగున్నంత మాత్రాన సినిమా హిట్ కావాలని లేదని, కథ మోస్తరుగా ఉన్న చిత్రాలూ హిట్ అయిన సందర్భాలుంటాయని చెప్పారు. కానీ బాహుబలి విషయంలో అన్నీ కుదిరాయని, అందుకే అంత విజయాన్ని నమోదు చేసిందని తెలిపారు.

వినూత్నతకు టీ-హబ్ పెద్దపీట

హైదరాబాద్: వినూత్న ఆలోచనలతో వచ్చే యువకులకు టీ-హబ్ పెదద్ద పీట వేస్తుందని తెలంగాణ ఐటీ మంత్రి కే తారక రామారావు వెల్లడించారు. 'ఆర్ఈసీ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫామ్'ను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ, ఈ కేంద్రానికి తెలంగాణ, ఏపీల్లోని 30కిపైగా ప్రభుత్వ సంస్థలు సహకారాన్ని అందిస్తాయని తెలిపారు. దాదాపు 1800 మంది ప్రభుత్వ సంస్థల ద్వారా ఎంపికైన విద్యార్థుల ఆలోచనలకు ఇక్కడ ప్రోత్సాహం లభించనుందని వెల్లడించారు. ప్రపంచానికి పెను ముప్పుగా పరిణమించిన క్లయిమెట్ చేంజ్‌పై జరిగే అధ్యయనాలకు ఇక్కడ ప్రోత్సాహం లభిస్తుందని టీ-హబ్ చీఫ్ జై కృష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పీవీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



భార్యను, అత్త, కూతురిని హత్య చేసి పరారైన భర్త

చందానగర్‌లో దారుణం

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ లో విషాద సంఘటన చోటు చేసుకుంది. వేముకుంటలోని గౌతమి నగర్ లోని అపార్ట్మెంట్ లో ఒకేకుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు సహా నాలుగేళ్ళ చిన్నారి హత్య జరిగింది. డీసీపీ విశ్వప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లుకు చెందిన అపర్ణ పది సంవత్సరాల క్రితం హైదరాబాద్ లోని చందానగర్ కు వచ్చింది. అపర్ణ చందానగర్ లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ లో సేల్స్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తూ కూకట్ పల్లి ఉండే మధును 5 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. మధుకు ఇంతకూ ముందే వివాహం జరిగింది. రెండు సంవత్సరాలుగా మధుతో గొడవలు రావడంతో అతనితో ఉండలేక తల్లి విజలక్ష్మి,కూతురు కార్తికేయిని తో చందానగర్ లోనిఅపార్ట్మెంట్ లో విడిగా ఉంటుంది. రెండు రోజులుగా అపర్ణ నివాసముండే ఫ్లాట్ తాళం వేసి ఉండడం, లోపలి నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన అపార్ట్మెంట్ వాసులు కిటికి తెరిచి చూడగా మృతదేహాలు కనిపించాయి. దీంతో ఇంటి యజమాని,స్థానికులు కలిసి పోలీసులకు సమాచారం అందించారు. వీరంతా రెండజుల క్రితమే మృతిచెంది ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేసారు .ఈ మేరకు సంఘటనా స్థలాన్ని చేరుకొని ఏసీపీ భుజంగరావు ఇన్స్పెక్టర్లు తిరుపతిరావు, హరిశ్చంద్రారెడ్డి పరిశీలించారు. మొబైల్ షాప్ నిర్వహకుడు రూప్ లాల్ అనే వ్యక్తితో ప్రస్తుతం అపర్ణ ప్రేమలో ఉన్నట్లు స్థానికుల సమాచారం. అపర్ణను బలమైన కర్ర లేదా రాడ్ తో కొట్టడంతో మృతి చెందినట్లు గుర్తించారు. రెండు రోజుల క్రితం మృతి చెందడంతో మృతదేహాలు కొద్దిగాకుళ్లినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు



ప్రపంచం దృష్టికి తీసుకెళ్తా

● చేనేత కార్మికులకు పవన్ హామీ ● పవన్ సమావేశంలో తోపులాట ● పలువురికి గాయాలు



ధర్మవరం, మేజర్‌న్యూస్ : ధర్మవరం చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం చేనేత కార్మికులతో సమావేశమయ్యారు. జిల్లాలోని ధర్మవరంలో పర్యటిస్తున్న పవన్ అక్కడ చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఓ అభిమాని అజ్ఞాతవాసి చిత్రంతో రూపొందించిన పట్టువస్త్రాన్ని పవన్‌కు బహూకరించారు. ఆ వస్త్రాన్ని పరిశీలించిన పవన్ వాళ్లను మెచ్చుకున్నారు. ధర్మవరం చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పవన్ మాటిచ్చారు. కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని, చేనేత కళ అంతరించి పోకుండా చూస్తానని, చేనేత కార్మికులెవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని పవన్ కల్యాణ్ కోరారు

సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోమవారం హిందూపురంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశం రసాభాసగా మారింది. కరువు పర్యటన పేరిట పవన్ అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం చివరిరోజు పర్యటన సందర్భంగా హిందూపురంలోని జేవీఎస్ ప్యాలెస్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అభిమానుల అత్యుత్సాహం కారణంగా ఈ సమావేశంలో తోపులాట జరిగింది. దీంతో గందరగోళం నెలకొని హాల్‌లోని గాజు అద్దాలు, కిటికీలు పగిలిపోయాయి. ఈ తోపులాటలో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను హిందూపురం ఆసుపత్రికి తరలించి చికిత్స



అందిస్తున్నారు. జయచంద్ర, నరసింహా మూర్తి, మంజునాథ్ తదితరులకి గాయాలయ్యాయి. వీరిలో జయచంద్ర పరిస్థితి సీరియస్‌గా ఉందని వైద్యులు తెలిపారు. ఇలా సమావేశం అర్ధంతరంగా రసాభాసగా మారడంతో మధ్యలోనే ముగించి పవన్ వెళ్లిపోయారు. కాగా, తీవ్రంగా గాయపడిన జయచంద్రను మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించినట్టు సమాచారం.

వికలాంగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

వికలాంగుల సంక్షేమ శాఖ వెల్లడి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వికలాంగులకు 2017–18 సంవత్సరానికి గాను 21 సంవత్సరాల పైబడిన అర్హులైన వికలాంగుల నుంచి స్వయం ఉపాధి పథకం (బ్యాంక్ లింకేజీ) ద్వారా సబ్సిడీ మంజూరు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహిళా శిశు వికలాంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత నమూనా దరఖాస్తుతో వైద్య ధ్రువీకరణ పత్రం, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వయస్సు ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు, వైకల్యం కనిపించే మూడు ఫొటోలతో పాటుగా బ్యాంకు సమ్మతి పత్రం జతపరిచి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి ద్వారా ఫిబ్రవరి 5వ తేదీలోగా జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. అర్హులైన వికలాంగులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించాలన్నారు.

రానున్న ఖరీఫ్‌కు పత్తివిత్తనం కరవు

గత ఖరీఫ్‌లో 40 లక్షల ఎకరాల్లో పత్తిసాగు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెల్ల బంగారంగా రైతులు పరిగణించే పత్తి పంట తాజాగా పెద్ద సమస్యల వలయంలో చిక్కుకుంది. రైతులు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడాల్సి వస్తోంది. 2018 ఖరీఫ్ (వానాకాలం) సీజన్‌లో పత్తి పంట వేసేందుకు విత్తనం కరవైంది. 2017 ఖరీఫ్ సీజన్లో తెలంగాణలో దాదాపు 48 లక్షల ఎకరాల్లో పత్తి పంట వేశారు. ప్రతి సంవత్సరం తెలంగాణలో సాగయ్యే మొత్తం విస్తీర్ణంలో పత్తిపంట విస్తీర్ణమే దాదాపు సగం వరకు ఉంటోంది. 2018 లోను కూడా విత్తనం దొరికితే 40 లక్షల ఎకరాల్లో పత్తివేసే అవకాశాలున్నాయి. ఇంత విస్తీర్ణంలో పత్తి వేయాలంటే కనీసం కోటి ప్యాకెట్ల పత్తివిత్తనం కావాలని వ్యవసాయరంగ నిపుణులు చెబుతున్నారు. మార్కెట్లో విక్రయించే పత్తి విత్తనం ప్యాకెట్లు రెండు లేదా మూడు అయితే ఒక్కో ఎకరానికి సరిపోతుందని, ఈ లెక్కన 40 లక్షల ఎకరాల్లో పత్తి వేసేందుకు కోటి ప్యాకెట్ల విత్తనం అవసరం అవుతుందంటున్నారు. ఈ సంఖ్య కొద్దిగా ఇటూ అటూ కావచ్చు కానీ మార్కెట్లో ప్రస్తుతం ఏ రకమైన పత్తివిత్తనం లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు.

గత దశాబ్దకాలంగా రైతులు బిటి–1 (బిజి–1), బిటి–2 (బిజి–2) పత్తి వేస్తూ వస్తున్నారు. బిజి–1 ఇప్పుడు మార్కెట్లో లేదు. ఈ స్థానం బిజి–2 ఆక్రమించింది. 2017 ఖరీఫ్ సీజన్‌లో బిజి–2 పత్తివిత్తనమే 48 లక్షల ఎకరాల్లో వేశారు. అమెరికాకు చెందిన అంతర్జాతీయ సంస్థ అయిన మోన్శాంటో మాత్రమే బిజి–2 టెక్నాలజీని అభివృద్ధి చేసింది. భారత్‌లోని మహికో అనే సంస్థతో మోన్శాంటో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పత్తిపంటకు తెగులు సోకకుండా జన్యుపరమైన సాంకేతిక విజ్ఞానాన్ని మహికోకు అందచేస్తోంది. ఈ విజ్ఞానమే భారత్‌లోని వివిధ విత్తన కంపెనీలు ఉపయోగించి బిజి–2 విత్తనం ఉత్పత్తి చేయించి విక్రయిస్తున్నాయి. దాదాపు 20 కంపెనీల వరకు మహికో నుండి సాంకేతిక పరిజ్ఞానం తీసుకుంటున్నాయి. ఈ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నందుకు మోన్శాంటోకు డబ్బు చెల్లిస్తున్నాయి. తెలంగాణతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో రైతులు 2017 ఖరీఫ్‌లో వేసిన బిజి–2 విత్తనం విఫలమైంది. అంతకు ముందు నాలుగైదు సంవత్సరాల నుండి కూడా ఈ విత్తనం వేస్తున్నప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున విఫలం కాలేదు. గులాబిరంగు పురుగు బిజి–2 పంటలపై దాడి చేయడంతో పంట బాగా దెబ్బ తిన్నది. పత్తి పంటకు ఏ పురుగు రాకుండా బిజి–2 రకం నివారిస్తుందని మార్కెట్లో ప్రవేశపెట్టారో అదే పురుగు బిజి–2 పంటలపై దాడి చేసింది. దాంతో పత్తి ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. రైతులు తీవ్రమైన నష్టానికి గురయ్యారు. మహారాష్ట్ర ప్రభుత్వం విత్తన కంపెనీలపై వివిధ రూపాల్లో వత్తిడి తీసుకువచ్చి, బిజి–2 పత్తివేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించింది. తెలంగాణలో మాత్రం ఇప్పటి వరకూ రైతులకు ఎలాంటి పరిహారం అందలేదు. ఇక్కడ సమగ్ర విత్తన చట్టం లేకపోవడమే దానికి కారణమని తెలుస్తోంది. పత్తి వేసే రైతులు ఒక్కో ఎకరాపై 25 వేల రూపాయల వరకు పెట్టుబడి పెడతారు. దిగుబడి బాగా వస్తే ఒక్కో ఎకరాలపై పెట్టుబడి పోను, 25 వేల నుండి 30 వేల రూపాయల వరకు లాభం వస్తుంది.


2017 అనుభవనాన్ని దృష్టిలో ఉంచుకుని బిజి–2 పత్తి విత్తనాన్ని మోన్శాంటో ఉపసంహరించుకున్నట్టు తెలుస్తోంది. తెలంగాణతో సహా దేశంలోని ఏ విత్తన కంపెనీ కూడా బిజి–2 లేదా దానికి ప్రత్యామ్నాయమైన ఇతర పత్తి విత్తనాన్ని తయారు చేయలేదు. వ్యవసాయ శాఖ, తెలంగాణ విత్తనోత్పత్తి సంస్థ వద్ద ఏ రకమైన పత్తి విత్తనం ప్రస్తుతం అందుబాటులో లేకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు హఠాత్తుగా పత్తి విత్తనం అందుబాటులో లేకపోవడంతో పత్తికి సంబంధించి 2018 ఖరీఫ్ సీజన్‌లో విపత్కర పరిస్థితి ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశాలున్నాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

ప్రత్యామ్నాయమే ఉత్తమం: వీసీ ప్రవీణ్రావు

పత్తి పంటకు ప్రత్యామ్నాయ పంటలే మేలని తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్–చాన్సలర్ డాక్టర్ వి. ప్రవీణ్రావు అన్నారు. పత్తిపంట విస్తీర్ణానాన్ని సగానికి సగం తగ్గించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. పొద్దుతిరుగుడు, సోయా, కందులు, జొన్న, మొక్కజొన్న, పెసర, సోయా చిక్కుడు, సజ్జ తదితర పంటలు ప్రత్యామ్నాయంగా వేసుకోవడం మంచిదన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఏకాభిప్రాయంతోనే జమిలి



బాబా సాహేబ్ అంబేద్కర్ చెబుతుండేవారు. నవ భారత కలలను సాకారం చేసుకునేందుకు ఈ 2018 ముఖ్యమైన సంవత్సరం. మన దేశం యువకుల దేశం. యువత కోసం ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా, ప్రధాన మంత్రి ముద్ర యోజన వంటి ఎన్నో పథకాలను తీసుకువచ్చింది. 2022 నాటికల్లా రైతులకు రెట్టింపు ఆదాయం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి ఒక్కరికీ అభివృద్ధిని చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాలకు కూడా అధునాతన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తోంది. కూలీల కనీస వేతనాన్ని కూడా ప్రభుత్వం పెంచింది' అని రాష్ట్రపతి తెలియజేశారు. అంతే కాకుండా, దేశంలో అవినీతిని నిర్మూలించేందుకు ప్రభుత్వం చేస్తున్న పోరాటం కొనసాగుతోందని రాష్ట్రపతి కోవింద్ చెప్పారు. గడచిన ఏడాది కాలంలో 3.50 లక్షలకు పైగా అనుమానాస్పద కంపెనీల రిజిస్ట్రేషన్లను రద్దు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆధార్ గురించి కూడా రాష్ట్రపతి ప్రస్తావించారు. ఆధార్ దళారీ విధానాన్ని రూపుమాపుతోందని, పేదల హక్కులకు ఎంతగానో దోహదపడుతోందని ప్రశంసించారు. ఆధార్ వల్ల రూ. 57 వేల కోట్లను మోసగాళ్ల చేతుల్లోకి వెళ్లకుండా ఆపగలిగామన్నారు. దీంతో పాటు ముస్లిం మహిళల కోసం తీసుకువచ్చిన ముమ్మారు తలాక్ బిల్లు గురించి కూడా మాట్లాడారు. త్వరలోనే ముమ్మారు తలాక్ బిల్లు చట్టంగా మారుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర జవాన్ల త్యాగాలను రాష్ట్రపతి కొనియాడారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులు అర్పించారు.

జగన్ పాదయాత్ర @1000 కిమీ

జననేతకు బాసటగా వాక్ విత్ జగన్ అంటూ వేలాదిమంది పాదయాత్రలతో ఉరకలెత్తారు. కాగా గత ఏడాది నవంబర్ 6న ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ నుంచి వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్రను ప్రారంభించిన విషయం తెలిసిందే.

ప్రజాసంకల్పయాత్ర 74వ రోజు సాగిందిలా : ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర నేటికి 74వ రోజుకు చేరుకుంది. నెల్లూరు జిల్లా గూడూరు మండల శివారు నుంచి ఆయన సోమవారం ఉదయం పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి ముందుగా గోగినేని పురానికి పాదయాత్ర చేరుకుంది. అటుపై చెన్నూరు క్రాస్, వెంకటగిరి క్రాస్ మీదుగా వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండలంలోకి ఆయన ప్రవేశించారు. భోజనవిరామం అనంతరం తూర్పు పుండ్ల మీదుగా సైదాపురం ఎంట్రన్స్‌కు ఆయన చేరుకుంటున్నారు. అక్కడ



బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. పాదయాత్ర నేడు 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో వైఎస్ జగన్‌కు సంఘీభావం తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపునిచ్చింది.

ప్రజాసంకల్పయాత్ర 75వ రోజు షెడ్యూల్ : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 75వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. మంగళవారం ఉదయం ఆయన వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తారు. అక్కడ నుంచి సిద్ధయ్యకోన, పొక్కనదాల క్రాస్, ఊటకూరు, గిద్దలూరు క్రాస్, తురిమెళ్ల, కలిచేడు వరకూ ప్రజాసంకల్పయాత్ర కొనసాగనుంది. ఈ సందర్భంగా వైఎస్ జగన్ తురిమెళ్లలో పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అలాగే కలిచేడులో చేనేతలతో ముఖాముఖి అవుతారు. వైఎస్ జగన్ రాత్రికి కలిచేడులోనే బస చేస్తారు. పాదయాత్ర షెడ్యూల్‌ను సోమవారం వైసీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ తలశిల రఘురాం విడుదల చేశారు.



ఉద్యమంగా జల సంరక్షణ

దిగువకు భూగర్భ జలాలు ఉన్న ప్రాంతాలపై మొదటగా దృష్టి పెట్టి, అక్కడ నీటి మట్టం పెరిగేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. రుతుపవనాలు రాక ముందు కనీసం 8 మీటర్లు, ఆ తర్వాత 3 మీటర్ల మట్టానికి భూగర్భ జలాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూగర్భాన్ని జలాశయంగా మలచాలనేది తన ఆశయమని తెలిపారు. ఎంత సాగునీరు అవసరం అనేది వ్యవసాయ శాఖ సహకారంతో అధ్యయనం చేసి అందుకుతగ్గట్టు జలవనరుల శాఖ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని తలపెట్టిన 28 ప్రాధాన్య ప్రాజెక్టులలో ఇప్పటికే ఏడింటిని ప్రారంభించగా మరో 6 ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. పోగొండ రిజర్వాయర్, పెదపాలెం ఎత్తిపోతల పథకం, గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, జీఎన్ఎస్ఎస్ మొదటి దశలో భాగమైన అవుకు టన్నెల్, పులికనుమ ఎత్తిపోతల పథకం, చినసాన ఎత్తిపోతల పథకం పూర్తయ్యాయి. మిగిలిన 15 ప్రాజెక్టు పనులు ఎంతవరకు పురోగతి సాధించాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ రెండో దశలో భాగమైన కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మాణం పూర్తిచేసి మార్చి 15 కల్లా కుప్పానికి నీరు తరలించాలని సూచించారు. చిత్తూరుకు నీరందించేలా ఏప్రిల్ 15 కల్లా అడవిపల్లి రిజర్వాయర్ సిద్ధం చేయాలని చెప్పారు. మార్చి నాటికి కొండవీటి వాగుకు 5 పంపులు బిగిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

రాజధాని అమరావతి భవిష్యత్ తాగునీటి అవసరాల దృష్ట్యా కృష్ణానదిపై వైకుంఠాపురం దగ్గర బ్యారేజ్ నిర్మించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి ఇందుకు సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) ఫిబ్రవరి 5 కల్లా అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజ్‌కు 23 కి.మీ. ఎగువున, పులిచింతల ప్రాజెక్టుకు 60 కి.మీ. దిగువున వైకుంఠాపురం బ్యారేజ్ నిర్మాణం కానుంది. మొత్తం బ్యారేజ్ పొడవు 3.068 కి.మీ. వుంటుంది. పోలవరం ప్రాజెక్టు పనులను ప్రత్యక్ష ప్రసారం ద్వారా పరిశీలించిన ముఖ్యమంత్రి, పనులు జరుగుతున్న తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గడిచిన వారం రోజుల్లో 1.90 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టితవ్వకం పనులు చేపట్టగా, 3,826 క్యూబిక్ మీటర్ల మేర స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని, డయాఫ్రమ్ వాల్ 19.6 మీటర్ల వరకు నిర్మాణం జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పోలవరం ప్రాజెక్టు మొత్తంమ్మీద ఇప్పటివరకు 774 లక్షల క్యూబిక్ మీటర్ల మేర తవ్వకం పనులు పూర్తికాగా, మరో 281 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు తవ్వకం చేపట్టాల్సి ఉంది. స్పిల్ వే, స్టిల్లింగ్ బేసిన్, స్పిల్ చానల్‌కు సంబంధించి 34.04 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు కాంక్రీట్ పనులు చేపట్టాల్సి వుండగా, ఇప్పటికి 4.92 లక్షల క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. 1,427 మీటర్లు పొడవైన డయాఫ్రమ్ వాల్‌కు గానూ 929.2 మీటర్ల వరకు నిర్మాణం పూర్తయ్యింది. సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ముఖ్యమంత్రి కార్యదర్శి గిరిజా శంకర్, ఈఎన్‌సీ వెంకటేశ్వరావు, ట్రాన్స్‌ట్రాయ్, త్రివేణి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమరావతికి రండి

సిఈఓ రవి హనుమారతో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా రవి స్పందిస్తూ.. తక్షణం 100 మంది ఉద్యోగులతో ఆంధ్రప్రదేశ్‌లో సంస్థను ప్రారంభిస్తామని, రెండేళ్లలో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సులభతరంగా ఐటీ సంస్థలు ఏర్పాటు చేసేందుకు తీసుకొచ్చిన వివిధ పాలసీలను లోకేశ్ వారికి వివరించారు. అనంతరం అడ్వాన్స్ బ్యాటరీ సిస్టమ్స్ కంపెనీ సిఈఓ రిచర్డ్ కెయిన్, వైస్ ప్రెసిడెంట్ మైక్ పాలో మీరాతోను లోకేశ్ సమావేశమయ్యారు. లిథియం అయాన్ బ్యాటరీ తయారీలో ఉన్న అడ్వాన్స్ బ్యాటరీ సిస్టమ్స్ తయారీ రంగాన్ని, ఎలక్ట్రిక్ వాహనాల తయారీని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వారికి వివరించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, వినియోగం పెంచడానికి రూపొందించిన నూతన పాలసీలను సంస్థ ప్రతినిధుల దృష్టికి లోకేశ్ తీసుకెళ్లారు. త్వరలోనే రాష్ట్రానికి వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మార్కెట్ అంచనా, పాలసీలు, రాయితీల గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. భారత్‌లో బ్యాటరీ తయారీ కంపెనీ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సిస్టమ్స్ కంపెనీ సిఈఓ రిచర్డ్ కెయిన్ భరోసా ఇచ్చారు. సాఫ్ట్ హెచ్యూ సిఈఓ క్రాంతి పొన్నం తోను మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఎంటర్‌ప్రైజెస్ స్టాఫ్ అగ్యుమెంటేషన్, మెచ్యూర్ మోడల్ ఇంటిగ్రేషన్, క్వాలిటీ కంట్రోల్, సర్వేలెన్స్ ప్లాన్ తదితర రంగాల్లో ఈ సంస్థ సేవలు అందిస్తోంది. రాష్ట్రంలో కాగిత రహిత



పాలనకు ప్రయత్నిస్తున్నామని, ఈ–ప్రగతితో పాటు బ్లాక్ చైన్, బిగ్ డేటా, డేటా అనలిటిక్స్ ఫిన్ టెక్ లాంటి అధునాతన సాంకేతికతలను ప్రోత్సహిస్తున్న తీరును లోకేశ్ వారికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో తమ కార్యకలాపాలు విస్తరించాలి అనుకుంటున్నట్లు తెలిపిన సీఈవో క్రాంతి పొన్నం త్వరలోనే పూర్తిస్థాయి ప్రణాళికతో ముందుకు రానున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐలు సహకరించాలి


రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐలు సహకరించాలని ఏపీ మంత్రి నారాలోకేష్ పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో భాగంగా లోకేష్ లాస్ఏంజిల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్‌కు ఎన్ఆర్ఐలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్ఆర్ఐ టీడీపీ, ఏపీ ఎన్ఆర్టీ సభ్యులతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొన్నామని, మూడున్నర ఏళ్లలో సమస్యలు అధిగమించి అభివృద్ధి సాధించామన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఏపీ తలసరి ఆదాయం తక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి కోసం అనేక పాలసీలు, రాయితీలు కల్పించామని వివరించారు. కియా,ఇసుజూ, అపోలో టైర్స్ లాంటి పెద్ద సంస్థలు ఏపీకి వచ్చా యని మంత్రి పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం, ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో అమెరి కాలో నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

సిస్ ఇంటెలి సీఈవోతో మంత్రి లోకేష్ భేటీ

అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి నారాలోకేష్ లాస్ఏంజిల్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. సిస్ ఇంటెలి సీఈవో రవి హనుమారతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఏపీలో ఐటి కంపెనీలు ప్రారంభించేందుకు డిటిపి పాలసీ తీసుకొచ్చామని లోకేష్ తెలిపారు. విశాఖ, తిరుపతి, అమరావతిలో ఐటి రంగం అభివృద్ధి చెందుతోందన్నారు. ఏ రాష్ట్రంలో లేని రాయితీలు ఏపీలో కల్పిస్తున్నామని, విశాఖపట్నం ఐటి హబ్‌గా మారుతోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సీఈవో రవి హనుమార స్పందిస్తూ తక్షణం 100 మంది ఉద్యోగస్తులతో ఏపీలో కంపెనీ ప్రారంభిస్తామని, వచ్చే రెండేళ్లలో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

వచ్చే ఏడాది 7.5 శాతం



పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు జీఎస్టీ కొత్త ఊపు ఇచ్చిందన్నారు. వస్తు సేవల పన్ను అమలులోకి వచ్చిన తరువాత ప్రత్యక్ష, పరోక్ష పన్నులు చెల్లించేవారి సంఖ్య 50 శాతం పెరిగిందని సర్వేలో వెల్లడించారు. మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో ఎక్కువ మంది జీఎస్టీలో రిజిస్టర్ చేసుకున్నట్లు సర్వే తెలిపింది. గతంతో పోలిస్తే యూపీ, పశ్చిమ్ బెంగాల్ నుంచి ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నట్లు పేర్కొంది. అయితే జీఎస్టీ అమలు తరువాత పారిశ్రామిక వృద్ధి రేటులో కొంత మందగమనం కనిపించినట్లు సర్వే వెల్లడించింది. ఆర్థిక సర్వే అనంతరం లోక్‌సభ ఫిబ్రవరి 1 గురువారానికి వాయిదా పడింది.



గల్లా జయదేవ్‌కు అరుదైన గౌరవం

అమరావతి, సూర్య బ్యూరో : గుంటూరు టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్‌కు అరుదైన గౌరవం దక్కింది. జయదేవ్ ఎంపీగానే కాకుండా ప్రారిశ్రామిక వేత్తగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఆయన సీఎం చంద్రబాబుతోపాటు ఏపీలో పెట్టుబడుల కోసం దావోస్ పర్యటనకు వెళ్ళిన విషయం విధితమే. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. అమరరాజా గ్రూపుతో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారంలో గల్లా అనుభవం గడించారు. దీన్ని గుర్తించిన ప్రపంచ ఆర్థిక సదస్సు ఎలక్ట్రిసిటీ ఇండస్ట్రీస్ గవర్నర్ మరియు గ్లోబల్ బ్యాటరీ అలయన్స్ ప్రిన్సిపల్‌గా జయదేవ్‌ను నియమించింది. ఈ మేరకు దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో జయదేవ్‌కు ఈ పదవులు కట్టబెట్టారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ప్రపంచ ఆర్థిక సదస్సులు జరిగినా గల్లా జయదేవ్ ఈ హోదాలో పాల్గొనే అవకాశం ఉంటుంది. జయదేవ్‌కు ప్రపంచ స్థాయిలో అత్యున్నత గౌరవం దక్కడంపై ఆయన అభిమానులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వంద కోట్లతో ఆలయ అభివృద్ధికి కృషి : మంత్రి మాణిక్యాల రావు

వెలగపూడి, సూర్య బ్యూరో : కలియుగదైవం తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకునేందుకు కొంతమంది భక్తులు నెలలో రెండు సార్లు తిరుమలకు వస్తున్నారని, అలాంటి వారి వల్ల ఏడాదికి ఒకసారి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. అందుకే భక్తుల తాకిడిని కట్టడి చేసేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. విజయవాడలో మాణిక్యాలరావు మీడియాతో మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదాయశాఖ పేరు మారుస్తామని చెప్పారు. అనారోగ్యంతో ఉద్యోగులు విధులు నిర్వహించలేకపోతే, వారి స్థానంలో వారి కుటుంబసభ్యులు పనిచేసేలా జీవో జారీ చేస్తామని మాణిక్యాలరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.


నామినేటెడ్ పదవుల కోసం పడిగాపులు

- సంక్రాంతి తరువాత అన్నారు
- ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకుంటారా?
- ఆశావహుల్లో టెన్షన్...టెన్షన్
- మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారిన వైనం
- పంచాయతీ ఎన్నికలు వస్తే ఇంతే సంగతులు
- సాధారణ ఎన్నికలకు ముందస్తు సంకేతాలు
- ఉద్యమ నాయకులను గుర్తించాలని పెరుగుతున్న డిమాండ్
- టిఆర్ఎస్‌లో తీవ్ర అసంతృప్తి

(ఖమ్మం-సూర్యప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు ప్రకటనలకే పరిమిత మౌతున్నాయనే విమర్శలు ఉన్నాయి. వాటి కోసం ఆశావాహులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. పదవులు , ఉద్యమకారులకా? ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికా అనే చర్చ జరుగుతుంది. ఇంతకాల ఓపికతో కేసీఆర్ మీద ఉన్న నమ్మకంతో ఉన్న ఉద్యమకారులు తమ గళాలు విప్పేందుకు సిద్దమౌతున్నారు. పదవుల భర్తీ వ్యవహారం మంత్రులకు, ఎంపిలకు, ఎమ్మెల్యేలకు తలనొప్పిగా తయారైంది. పంచాయతీ ఎన్నికలు నెత్తిమీదకి వస్తుండటంతో టెన్షన్ పెరిగింది. రాష్ట్రం ఏర్పడి నాలుగుసంవత్సరాలు అయిం ది. ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా పారిపాలన సాగిస్తుంది. పరిపాలన మరింత వేగవంత చేసేందుకు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రభుత్వం ఆయా మంత్రిత్వశాఖలకు సహాయపడేందుకు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తుంది. ఆ పదవుల భర్తీపై తాత్సారం జరగటంతో అసంతృప్తి పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం వస్తే పదవులు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూసిన ఉద్యమకారులకు ఇప్పటి వరకు పదవులు రాకపోవటంతో నిరాశే మిగిలింది. రాష్ట్రంలో 50 కార్పొరేషన్లు ఉన్నాయి. ఈ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించి సంవత్సరం గడిచింది. కానీ ఆకార్పొరేషన్లకు డైకర్టర్లను నియమించలేదు. 50 కార్పొరేషన్లకు 31 జిల్లాల నుంచి జాబితా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లినట్లు తెలుస్తుంది. 50 కార్పొరేషన్లకు సుమారు 400 మందికి పైగా డైరక్టర్లను నియమించాల్సి ఉంది. ఈ రకంగా జిల్లాకు 15 డైరక్టర్లు వచ్చే ఆవకాశం ఉంది. ఇవి కాక ప్రతిజిల్లాలో వక్ఫ్‌బోర్డు, వినియోగదారుల ఫోరం, ట్రాన్సుపోర్టు కమిటి, వరకట్న వ్యతిరేక కమిటీ, బాల్య వివాహల నిరోధక కమిటీలలో చైర్మన్, డైరక్టర్లను జిల్లా స్థాయి పదవులకోసం నియమించాల్సి ఉంది. ఇవి గాక మరో పదికమిటీలు కూడా స్థానికంగా ఏర్పాటు చేసుకునేందుకు ఆవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 500 మందికి పైగా నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. దేవాలయాల లాంటి కొన్ని పదవులు భర్తీచేసినా ఇంకా భర్తీ చేయాల్సిన పదవులు అనేకం ఉన్నాయి. కీలకంగా ఉన్న భద్రాచలం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా ఎవరిని నియమించలేదు. దాన్ని యదాద్రి తరహలో అభివృద్ధి చేయాలనే యోచనలో ఉన్న ముఖ్యమంత్రి కమిటీని ఇప్పట్లో వేసేందుకు సుముఖంగా లేరని తెలుస్తుంది. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్నవాళ్ళకు, ఉద్యమంలో పనిచేసిన వాళ్ళకు నామినేటెడ్ పదవులు వస్తాయని భావించినా అందుకు భిన్నంగా నిర్ణయాలు జరుగుతున్నాయనే అసంతృప్తి కార్యకర్తలో ఉంది. మొదటి రెండు సంవత్సరాలు ఏ నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయనప్పటికీ గత సంవత్సరం కొన్ని పదవులు భర్తీచేశారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూడవ సంవత్సరంలో గాని పదవుల భర్తీ గురించి ఆలోచన రాలేదు. వచ్చినా వాటికి పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదు. భర్తీ చేసిన పోస్టుల్లో కూడా ఉద్యమానికి సంబంధంలేని వారికి ఇచ్చారనే విమర్శలు వెల్లు ఎత్తుతున్నాయి. మంత్రి పదవులు, ఎమ్మెల్సీల పదవులు వారికే ఇవ్వటంపై ఇప్పటికే పెద్ద దుమారమే నడుస్తుంది. తెలుగుదేశం నుంచి వచ్చిన వాళ్లకు , తెలంగాణను వ్యతిరేకించిన వాళ్లకు పదవులు ఇవ్వటంపై కేసీఆర్ తీవ్ర విమర్శలనే ఎదుర్కొన్నాడు. ఆయినా లెక్కచేయకుండా ముఖ్యమంత్రి ముందు కు వెళుతున్నారు. అసలు నామినేటెడ్ పదవులను ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వటంలేదు. కారణాలు ఏమిటి అనే సందేహలు పార్టీకార్యకర్తల్లోనే కలుగుతున్నాయి. ప్రజాప్రతినిధులు దీనికి సమాధానం చెప్పలేక నీళ్ళు నములుతున్నారు. ఇచ్చిన కొద్దిమద్దిలో కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఉద్యమంతో ఏలాంటి సంబంధంలేని వారికి ఇవ్వటంపై కార్యకర్తలు ఉద్యమకారులు ఆగ్రహంగా ఉన్నారు. దీంతో ఉద్యమంలో పనిచేసిన వాళ్లకు పదవులు ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతున్నది.

జనవరి 1న ఖమ్మం జిల్లా టిఆర్‌యస్ పార్టీ కార్యాలయం ప్రారంభం రోజున ఉద్యమకారులు ఈ విషయాన్ని జిల్లా మంత్రి తుమ్మల నాగే శ్వరరావు దృష్టికి తెచ్చారు. త్వరలో నామినేటెడ్ పదవులు భ ర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి సిద్దంగా ఉన్నారని అంటునే ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేలు ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రాధాన్యత నిస్తూ జాబితా అందజేయాలని చెప్పారు. ఇదే సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ మండలిలో ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి 2018 సంవత్సరాన్ని నామినేటెడ్ పదవులు భర్తీచేసే సంవత్సరంగా పెట్టకున్నా రని, సంక్రాంతి తరువాత రోజునే పదవుల భర్తీ జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన కార్యకర్తలు కరతాళ ధ్వనులు చేశారు. అయితే సంక్రాంతి వెళ్లిపోయి రెండు వారాలు దాటింది. నామినేటెడ్ పదవుల ఊసేలేదు. పైగా సంక్రాంతి తరువాత పంచాయతీ ఎన్నికలను తెరపైకి తెచ్చారు. ఇప్పు దున్న పంచాయతీలే కాకుండా రాష్ట్రంలో మరో 4వేలకు పైగా పంచాయ తీలను ఏర్పాటుచేయటంతోపాటు ఫిబ్రవరిలో ఎన్నికలు జరుపుతామని కూడా స్వయం గా ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిం దంటే ఎన్నికల కోడ్ అమలు సాకుతో మరికొన్ని నెలలు నామినేటెడ్ పదవులు వాయిదా వేయవచ్చు. తరువాత జనరల్ ఎన్నికల వాతావరణం ఎలాగు వస్తుం ది. ఎన్నికలకు ఆరు నెలల ముందు నామినేటెడ్ పదవులు వస్తే ఎంత రాకపోతే ఎంత అనే ఉద్దేశ్యంతో కార్యకర్తలు ఉన్నారు. ఇక ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ది గావించేందుకు చుట్టుపక్కల 20 కి.మీ వరకు గ్రామాలను కలుపుతూ స్థంభాద్రి అర్బన్ డవలప్ మెంట్ ఆథారిటిని ఏర్పాటు చే శారు. దీనికి కమిటీ వేయాల్సి ఉన్నప్పటికి అధికారులతో మాత్రమే కమిటీ వేశారు. దీనిపై ఆశలు సెట్టుకున్నకొందరు ఇక సంగతలు అనే నిరాశతో ఉన్నారు. అయితే దీనికి జి.ఓ రావల్సిఉందని అది వచ్చిన తరువాతనే కమిటీ ఏర్పాటుకు ఆవకాశం ఉంటుం దని తెలుస్తుంది.

భూ కుంభకోణంపై బాబు సీరియస్



అమరావతి, సూర్య బ్యూరో : బెజవాడలో భూ కుంభకోణంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. చంద్రబాబుతో పోలీస్ ఉన్నతాధికారుల భేటీ అయ్యారు. భూ కుంభకోణంపై సీఐడీ ప్రాథమిక నివేదిక, డాక్యుమెంట్లు, ఎఫ్ఐఆర్ కాపీలు సీఎంకు పోలీస్ ఉన్నతాధికారులు అందజేశారు. పూర్తి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధి కారులకు సీఎం ఆదేశించారు. బోండా ఉమా పాత్రపై చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. బ్రిటీష్ పాలన నుంచి భరతమాతకు విముక్తి కల్పించేందుకు నాడు తాత పోరా డాడు. ఆ త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వం అందజేసిన భూమిని రక్షించు కునేం దుకు నేడు ఆయన వారసులు భూమాఫియాతో పోరాడుతున్నారు. రాజధాని ప్రాంతంలో చెలరేగిపోతున్న భూమాఫియా అరాచకాలకు అద్దం పట్టే ఉదంత మిది. ఈ భూదందాపై విచారణ చేపట్టిన సీఐడీ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమ సతీమణి సుజాను ఏ8గా పేర్కొంటూ ఎఫ్ఐర్ నమోదు చేసింది.

సాంకేతిక పరిశోధన కేంద్రానికి శంకుస్థాపన



విశాఖపట్నం, సూర్య బ్యూరో : విశాఖపట్నం జిల్లా అనకాపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు సోమవారం పర్యటించారు. పాడి జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్ర ప్రారం భోత్సవం, రైతురథాల పంపిణీ, శ్రేష్ట చెరకు పరిశోధన కేంద్రం, ద్రవ జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రం, ఆధునిక పంట కోత అనంతరం సాంకేతిక పరిశోధన కేంద్రం, శిక్షణ సంస్థలకు శంకుస్థాపన చేసి కిసాన్ మేళాలో వారు పాల్గొన్నారు.

ఘనంగా బైబిల్ మిషన్ మహోత్సవాలు




గుంటూరు, సూర్య బ్యూరో : గుంటూరు జిల్లా పెద్ద కాకాని బైబిల్ మిషన్ 80వ మహోత్సవం కార్యక్రమంలో సోమవారం ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాద రావు, మంత్రులు నక్కా ఆనంద బాబు, జవహర్ పాల్గొన్నారు. 80 సంవత్సరాలుగా బైబిల్ మిషన్ మహోత్సవాలు ఇక్కడ జరుపు కోవ డం సంతోషంగా ఉందని స్పీకర్ అన్నారు. ఈ మహోత్సవాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 80 శాతానికిపైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హజవుతారని, 4సంవత్సరాల చిన్న వయస్సు ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని మతాల ఆశీసులు అవసరమని, ప్రార్థన ద్వారా మానశిక ప్రశాంతత వస్తుందని తెలిపారు.

ఏసీబీ వలలో వుడా అదనపు చీఫ్ అర్బన్ ప్లానర్

విశాఖపట్నం, సూర్య బ్యూరో : విశాఖలో ఓ అవినీతి తిమింగలం ఏసిబి వలలో చిక్కిం ది. వుడా లో అదనపు చీఫ్ అర్బన్ ప్లానర్‌గా పనిచేస్తున్న పసుపర్తి ప్రదీప్ కుమార్ ఇంటిపై ఏసీబీ అధికారులు దాడి చేశారు. దస్పల్లా హిల్స్‌లోని ఆయన నివాసం నటరాజ్ టవర్స్‌లో సోదాలు నిర్వహిం చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో 12చోట్ల హైదరాబాద్, అనంతపురం, ఒంగోలు, విశాఖ, విజయవాడల్లోని తండ్రి, కుమారుడు, మామ, బంధువుల ఇళ్లలో సోదాలు చేశారు. సోదాలలో వెలుగు చూసిన అక్రమ ఈ ఆస్తుల విలువ రూ.వందల కోట్లు ఉంటుందని అంచనా. ప్రదీప్ కుమారుడి పేరుతో హెచ్ఎస్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఉన్నట్లు గుర్తించారు.

టీటీడీ తరహాలో పారదర్శకత



దుర్గగుడి ఈవో ఎం. పద్మ

విజయవాడ, సూర్య బ్యూరో : తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో కార్యక్రమాలను అధ్యయనం చేసి కనకదుర్గమ్మ ఆలయంలోనూ పారదర్శకత తీసుకు వస్తామని ఈవో ఎం. పద్మ అన్నారు. సోమ వారం విజయవాడలో దుర్గమ్మ ఆలయ పాలక మండలి సమావేశం జరిగింది. కొత్తగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఈవో ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై పాలకమండలి సభ్యులు పలు సూచనలు చేశారని, ఆలయంలో ఈ-ఆఫీస్ ఏర్పాటుపైనా కొన్ని ప్రతిపాదనలు చేశారని ఈవో తెలిపారు ఈ-ఆఫీస్ వల్ల అవినీతి తగ్గి భక్తులకు మెరుగైన సేవలు అందుతాయని ఆమె అభిప్రాయ పడ్డారు. ఫిబ్రవరి నాలుగో వారంలో భక్తులకు మల్లేశ్వరస్వామి ఆలయం అందుబాటులోకి వస్తుందన్నారు. ఆలయంలో ఎలాంటి కార్యక్రమాలు చేసినా ఆగమ శాస్త్రం ప్రకారమే జరగాలన్నారు. ఇక నుంచి ప్రతి నెల మొదటి వారంలో పాలకమండలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు ఆమె తెలిపారు.

దుర్గగుడి ఈవోగా పద్మ బాధ్యతల స్వీకరణ...

విజయవాడ దుర్గగుడి కార్యనిర్వహణాధికారిగా ఐఏఎస్ అధికారిణి ఎం.పద్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గుడి పాలన వ్యవహారాల్లో ఈ-గవర్నెన్స్ అమలు చేస్తామని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే ఇక్కడ కూడా పకడ్బందిగా పాలన వ్యవహారాలు చూడాలని అమ్మవారు కలలో కనిపించి చెప్పినట్లు ఆమె వెల్లడించారు.

ఎములాడ వెళ్లి... మేడారం మళ్లి

- రాజన్న దర్శనమయ్యాకే... అమ్మల చెంతకు
- ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీ

కరీంనగర్, సూర్యప్రతినిధి : రాజన్న దర్శనమయ్యాకే... అమ్మల చెంతకు ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీ... సన్నిధి భక్తజనుల పెన్నిధి హారంలో హర అంటూ కార్తీక మాసంలో శైవక్షేత్రంలో మార్మోగడం పరిపాటి. అలాంటిది కార్తీక మాసానికి మించి మాఘ మాసంలో దారులన్ని వేములవాడవైపే చూస్తాయి. పల్లెపల్లె కదులుతుంది. కుటుంబ సమేతంగా రాజన్న దర్శనం కోసం తరలివస్తారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలన్ని భక్తులతో నిండిపోతాయి. రెండెళ్లకో మారు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మల మహా జాతరే అందుకు ప్రధాన కారణం. గిరిజన ఉత్సవం సమీపిస్తున్న కొద్దీ వేములవాడకు వచ్చే భక్తజనుల సంఖ్య పెరుగుతుంది. రెండెళ్ల కోసారి జరిగే మేడారం మహాజాతర ఈ నెల 31 నుంచి ప్రారంభం అవుతుంది. రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతుంది. జాతర పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. నిత్యం వేలాది మంది వచ్చి తల్లులను దర్శించుకుంటున్నారు. అయితే ముందస్తు మొక్కుల్లో భాగంగా చాలామంది రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు వెళ్తున్నారు. దీంతో రాజరాజేశ్వర ఆలయం కిటకిటలాడుతుంది. ఇప్పటికే చాలామంది పరమశివుడిని దర్శించుకొని మేడారం తరలిపోతున్నారు. మరికొందరు కుటుంబ సమేతంగా వెళ్లడానికి సిద్దమవుతున్నారు. తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల నుండి



ఆర్టీసి అధికారులు జాతర సమయంలో ఎములవాడకు ప్రత్యేకంగా బస్సు సర్వీసులు నడపాల్సిన పరిస్థితి చేరుకుంది. సమ్మక్క తాత అని పూర్వీకులు చెబుతున్నారు. ఆపారమైన ప్రేమతో గౌరవించేది. ఆయన చెప్పిన మాటకు విలువనిస్తూ సూచించిన బాటలో నడిచేదట. పెద్దమ్మను మొదటగా కొలిచేందుకు వచ్చిన భక్తులకు తమ తాతను ముందుగా దర్శనం చేసుకొని వస్తేనే కోరికలు నెరవేరుస్తూ వరాలిస్తానని కలలో చెప్పినట్లు ప్రచారంలో ఉంది. పూంకాల్లో తాత మనవరాలిగా శివసత్తుల పేర్కొంటారు. ఈ ప్రాంతానికి సంబంధించి చాలామంది రాజన్నను ఇంటి దేవుడిగా కొలుస్తారు. రాజన్నకే భక్తజనులు తొలి మొక్కు సమర్పించిన తర్వాతే వరాలు కురిపించే వనదేవతల దర్శనానికి పయనమవుతున్నారు. ఈ సంప్రదాయం పూర్వం నుంచి వస్తున్న ఆచారం. చిన్న ప్రవాహంగా ప్రారంభమైన భక్తుల రాక ఆ తర్వాత సముద్రాన్ని తలపించే రీతిలో మారిపోయింది. ప్రత్యేక బస్సులు రాజన్న దర్శనం తర్వాత మేడారం జాతరకు వెళ్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. అక్కడకు వెళ్లే భక్తులు ప్రస్తుతం పెద్ద మొత్తంలో ఉన్నారు. దీంతో ప్రయాణ ప్రాంగణాలు ప్రయాణీకులతో కిక్కిరిసిపోతున్నాయి. తండోప తండాలుగా తరలిపోతున్నారు. రద్దీ పెరుగుతుంది. ఆర్టీసి వర్గాలు పేర్కొంటున్నాయి. బస్సు రాగానే ప్రయాణికులంతా ఒక్కసారిగా ఎక్కడానికి పోటీపడుతున్నారు. ఉమ్మడి జిల్లా నుండి కాకుండా తెలంగాణాలోని పలు జిల్లాల నుంచి వేములవాడకు వెళ్లే మార్గంలో సాధరణంగా 62 శాతం అక్యుపెన్సి రేషియో ఉండేదని మేడారం జాతర సందర్బంగా 72శాతానికి పెరిగినట్లు తెలుస్తుంది. పట్టువస్త్రాలు మేడారం జాతరను పురస్కరించుకొని తొలిసారిగా 2014లో వేములవాడ రాజన్న తరపున అక్కడి దేవాదాయశాఖ అధికారులు వనదేవతలకు పట్టువస్త్రాలను అధికారికంగా పంపించారు. దేవదాయశాఖ సిబ్బంది స్వయంగా పట్టువస్త్రాలను తీసుకొచ్చి మేడారంలోని అధికారులకు అందచేశారు. దీంతో సరికొత్త సంప్రదాయం అమల్లోకి వచ్చినట్లైంది. ఒకే రకమైన మొక్కులు దేవతల్లో ఒక్కొక్కరికి ఒక్కో రకమైన ప్రత్యేక మొక్కులు ఉంటాయి. ఎల్లమ్మకు బోనాలు కొమురెల్లి



మల్లన్నకు పట్నాలు.. వినాయకుడికి కుడుముల..అయ్యప్పస్వామికి ఇరుముడి ఇలా విభిన్నమైన మొక్కులు చెల్లిస్తుంటారు. కానీ సమ్మక్క, రాజన్నకు ఒకే రకమైన మొక్కులు చెల్లించే సంప్రదాయం ఉంది. వేములవాడ భక్తులు ఇంటిల్లిపాది కోడెను చేతపట్టుకుని గుడిచట్టు ప్రదక్షిణలు చేస్తారు. పిల్లలకు బెల్లం జోకడం చేస్తుంటారు. ఇలాంటి సంప్రదాయ మొక్కులు మేడారంలో కూడా కొనసాగుతాయి.


దీంతో ఇరు దేవతల మధ్య అనుబంధం ఉందనే నమ్మకం భక్తుల్లో పాతుకుపోయింది. బద్ది పోచమ్మకు చెల్లించే మొక్కులో... సమ్మక్క సారలమ్మలకు సమర్పించే మొక్కులో చాలావరకు సారుప్యత కనిపిస్తోంది. అక్కడ నిద్ర చేసిన మరుసటి రోజు మొక్కులు సమర్పిస్తారు. మేడారంలో కూడా కొందరు భక్తులు నిద్ర చేసిన తర్వాతే మొక్కులు చెల్లిస్తారు. ఆధునిక కాలంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడిన ప్రసుత తరుణంలో భక్తులు నిద్ర చేయడం తగ్గింది. తొలుత సారలమ్మ గద్దెకు వచ్చే రోజు అక్కడికి చేరుకొని సమ్మక్క దేవత గద్దెకు వచ్చే వరకు ఉంది ఆ రాత్రి తిరుగు ప్రయాణానికి బయలుదేరే వారు. తొలి గంటల గణగణ వేములవాడలో మలి గంటల గణగణ ధ్వనులు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలోను వినిపిస్తాయి.

పెలికాన్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

కైకలూరు, సూర్యబ్యూరో : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కొల్లేరు అభయా రణ్యంలోని ఆటపాక పక్షుల కేంద్రంలో పర్యాటకుల ఆనందోత్సాహాల మధ్య పక్షుల పండుగ (పెలికాన్ ఫెస్టివల్)ను అత్యంత శోభాయామానంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టరు బి.లకీకాంతం అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయ సమావేశమందిరంలో పిబ్రవరి 4వ తేదీన ఏర్పాటు చేయనున్న పెలికాన్ ఫెస్టివల్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు లకీకాంతం మాట్లాడుతూ నైజీరియా, రష్యా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా వంటి దేశాల నుండి సుమారు 3,500 కిలో మీటర్లు ప్రయాణం చేసి పెలికాన్ పక్షులు కొల్లేరు సరస్సుకు చేరుకుంటాయన్నారు. పెలికాన్ పక్షులు దేవాతా పక్షులని, ప్రకృతి అరాధించడం మన సంస్కృతి అని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సూర్యారాధన, అమ్మకు వందనం, సంక్రాంతి సంబరాలు, ఏరువాక పలు కార్యక్రమాలు అధికారికంగా చేస్తుందని కలెక్టరు అన్నారు. ఈ దేవతా పక్షులు సుదీర్ఘ ప్రాంతాల నుండి ఎటువంటి దిక్చూచి లేకుండా అనేక వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి ఈ ప్రాంతానికి అక్టోబరు మాసంలో వచ్చి తిరిగి పిల్లలతో ఏప్రిల్ మాసంలో వెళ్తాయని కలెక్టరు అన్నారు. మొదటి సారిగా పెలికాన్ ఫెస్టివల్ పండుగను ఆటపాక గ్రామంలో ఫిబ్రవరి 4వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని కలెక్టరు తెలిపారు. ప్రతీ సంవత్సరం ఫెస్టివల్‌ను డిసెంబరు, జనవరి మాసంలో పక్షుల పండుగగా చేయనున్నట్లు కలెక్టరు తెలిపారు.భవిష్యత్తులో ఆటపాకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దునున్నామని, అందుకు ఇప్పటినుండే కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నామని కలెక్టరు తెలిపారు.మనిషి ఉష్ణోగ్రత దగ్గరగా ఈ ఫెలికాన్ ఫక్షులు పోలి ఉండడం వలన ఉష్ణరక్త జీవిగా ఉంటాయన్నారు. బల్లక్ ఐబీస్, వైట్ ఐబీస్ వంటి రకరకాల పక్షులు శీతల ప్రాంతాల నుండి ఉష్ణప్రాంతమైన కొల్లేరు సరస్సుకు వచ్చి గుడ్లు పొదిగి బలీయంగా తయారై పిల్లతో తిరిగి తమ దేవాలకు వెళ్తాయన్నారు.

ఏర్పాట్లు వేగవంతం చేయండి


ఫిబ్రవరి 4న ఆటపాక గ్రామంలో నిర్వహించనున్న ఈ ఫెస్టివల్‌కు అధికారులందరూ తమ తమ శాఖలకు సంబంధించిన పనులు వేగవంతంగా చేయాలని



కలెక్టరు ఆదేశించారు.సభావేదిక 100 మంది విఐపిలు ఆసీనుయ్యే విధంగా, బార్‌కేడ్లు ఏర్పాటుచేయాలని ఆర్ బి అధికారులకు సూచించారు. బటర్‌ఫ్లై పార్కును తాత్కాలికంగా ఏర్పాటుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో టూరిజం 8 శాతం అభివృద్ధి మ్రామే ఉందని దానిని డబుల్ డిజిట్ గ్రోత్‌కు తీసుకువెళ్ళాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కృష్ణానదీ ప్రాంతంలో భవానీ ఐల్యాండ్గలో ఇటీవలి వాటర్ డిజటల్ షో ఏర్పాటు, ఫిబ్రవరి 10న అన్ని వసతులో కూడిన బోట్లను అదేవిధంగా టూరిజం ప్రైవేటు ఆర్గనైజేషన్ ద్వారా మరో 50 బోట్లును రానున్నట్లు కలెక్టరు చెప్పారు. ఈ ఫెలికాన్ ఫెస్టివల్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు యనమల రామకృష్ణుడు, డా. కామినేని శ్రీనివాస్,దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి వుల్లారావు, భూమా అఖిల ప్రియ, పార్లమెంటు సభ్యులు, శ్యానసభ్యులు, శాసన మండలి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ఫ్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ, డీఐజీ వంటి అతిరథ మహారథులు కూడా రానున్నారన్నారు. ప్రత్యేక ఆకర్షణగా సినీ నటుడు వెంకటేష్, గాయకులు వందేమాతర శ్రీనివాస్, ధనుంజయ, గీతామాధురి, ఉషా, జరదస్త్ యాంకర్ అనసూయ వంటి సలెబ్రిటీస్ ఈ ఫెలికాన్ ఫెస్టివల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారన్నారు. కార్యక్రమానికి విద్యుత్తుశాఖ అధికారులు ఇప్పటి నుండే జనరేటర్లు, ట్రాన్స్ ఫారంల ద్వారా విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. అధునాతన సాంకేతికతో ఎల్ఇడీ బ్యాక్ డ్రాప్‌ను వేదికపై ఏర్పాటు చేయా లన్నారు. జిల్లా పంచాయితీ శాఖాధికారి శానిటేషన్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, మంచినీటి సరఫరా వంటివి పర్యాటకులకు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. సభా ప్రాంగణ ప్రాంతంలో పక్షుల జీవన శైలిపై సెమినార్లు నిర్వహించుట, కడ్డీ, వాలీబాల్ వంటి స్పోర్ట్, ఎగ్జిబిషన్ ఏర్పాటు అలాగే రెండు ఎమెర్జిన్సీ బోట్లు ఏర్పాటు చేయాలని టూరిజం ఎగ్జిక్యూటీవ్ డైరెక్టరుకు అదేశించారు. మత్స్యశాఖాధికారులు, గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ ఎఫ్ నుండి కూడా సిబ్బంది రానున్నారని కలెక్టరు చెప్పారు. ముఖ్యంగా అన్ని శాఖలాధికారులు కంట్రోల్ రూమ్‌లో ఉండి శాఖాపరమైన సమాచారాన్ని ఎప్పటికపడు అందుబాటులో ఉంచే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఎం.చక్రపాణిని ఆదేశించారు.

అనంతరం ఎగ్జిబిషన్, స్పోర్ట్ కాంపిటేషన్ ఉదయం సెషన్‌లో, మధ్యాహ్నం సెషనలో భాగంగా పక్షులపై వ్యాసాలు, గ్రామస్థాయిలో నిర్వహించే నృత్యప్రదర్శన కాంపిటేషన్లు ఉంటాయన్నారు. ఈ పండుంగను ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రభుత్వం అన్నిచర్యలు చేపట్టిందని కలెక్టరు బి.లకీకాంతం తెలిపారు. కార్యక్రమంలో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ఇటవలి కలెక్ట రేట్‌కు ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను తీసుకురావడంలో అత్యంత ప్రతిభ కనబరచిన జిల్లా కలెక్టరు బి.లకీకాంతంకు, జాయింట్ కలెక్టరు విజయ్‌కృష్ణన్‌ను అధికారులు ఈ సందర్భంగా దుశాలువాతో ఘనంగా సత్కరించారు. వేదికను జిల్లా కలెక్టరు బి.లకీకాంతం, జాయింట్ కలెక్టరు విజయ్‌కృష్ణన్, గుడివాడ ఆర్డీఓ ఎం.చక్రపాణి, ఇతర జిల్లా డివిజినల్ మండల స్థాయి అధికారులతో పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి చంద్రశేఖరాజు, డిపిఓ ఆనందబాబు,పర్యటకశాఖ ఈడి మల్లిఖార్జునరావు, జేడీ మత్స్యశాఖ యాకూబ్ బాషా, డీఎస్పీ మహేష్, తహసీల్దార్లు, ఎండిఓలు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు,మంత్రి పిఏ ధనుంజయ, జెడ్పీటిసి బొమ్మబోయిన విజయలకి, ఎంపిపి బండి సత్యవతితో పాటు వివిధ శాఖలాధికారులు పాల్గొన్నారు.

బచ్చు నరసింహారావు మృతికి దోనేపూడి సంతాపం



విజయవాడ, సూర్య బ్యూరో : ఎ.పి.టెక్స్‌టైల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కృష్ణవేణి హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ వ్యవస్థాపకులు బచ్చు వెంకట నరసింహారావు మృతి పట్ల సి.పి.ఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన చేస్తూ వాణిజ్య కేంద్రమైన విజయవాడ నగరంలో వస్త్ర వ్యాపారాన్ని బచ్చు నరసింహారావు కొత్త వుంతలు తొక్కించారని, వస్త్ర వ్యాపారాన్ని రాష్ట్రంలోనే అతిపెద్ద కేంద్రంగా నగరంలో తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘ నాయకునిగా బహు ముఖ రూపాలలో సేవలందించిన ఆయన కులమతాల ప్రమేయం లేకుండా అన్నివర్గాల ప్రజలకు సాయమందించారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సాగించిన ప్రజా పోరాటా లకు ఆర్థికంగా, హార్థికంగా సహాయమందించిన నరసింహా రావు దాతృగుణాన్ని ఆయన వారసులు కూడా కొనసాగించాలని ఆకాంక్షిస్తూ ఆయప మృతికి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బచ్చు నరసింహారావు మరణవార్త తెలియగానే సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, కృష్ణాజిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, నగర సహాయకార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యవర్గసభ్యులు చీపిళ్ళ సత్యనారాయణ, తాడిపైడియ్యా, కొట్టు రమణారావు తదితరులు సోమవారం ఉదయం స్థానిక కొత్తపేటలోని నరసింహారావు స్వగృహానికి వెళ్ళి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
30 జనవరి 2018

వ్యవసాయ శాఖ ఉద్యోగుల కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

ఉద్యోగ సంఘ నేత ఎం.డి. ఇక్బాల్

వెలగపూడి, సూర్యబ్యూరో : 31న విజయవాడ నగరంలో జరగనున్న వ్యవసాయ శాఖ ఉద్యోగుల సేవా సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు రాష్ట్ర నలుమూలల నుంచి వ్యవసాయశాఖ ఉద్యోగులు తరలి వచ్చి జయప్రదం చేయాలని వ్యవసాయశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎన్.జి.వో నేత ఎం.డీ ఇక్బాల్ ఉద్యోగులకు పిలువునిచ్చారు. కౌన్సిల్ సమావేశాల నిర్వహణపై సోమవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎ.పి.ఎన్.జి.వో ం నందు ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎం.డీ ఇక్బాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన వ్యవసాయశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవాడ నగరంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఇప్పటివరకు ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం చేపట్టిన కార్యకలాపాలను సమీక్షించుకోవడం జరుగు తుం దన్నారు. ప్రస్తుత సంఘం కాలపరిమితి ముగియనున్న దృష్ట్యా నూతన కార్యవర్గ ఎన్నిక కూడా నిర్వహించాలని నిర్ణయిం చామన్నారు. ఫిబ్రవరి 1న నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోనున్నామని ఆయన తెలిపారు. 31 న విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వేక్షన్ సెంటర్ నందు జరిగే కౌన్సిల్ సమావేశాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కొల్లురవీంద్ర, విజయవాడ ఎం.పి కేశినేని నాని , కమీషనర్ డా.ఎం. హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ బి.లకీకాంతం హాజరుకానున్నారన్నారు.



అంగన్‌వాడీ, ఆయాలకు షోకాజ్‌లు

- ప్రజలకు న్యాయం జరిగేలా సత్వర ఫైళ్ల పరిష్కారం
- ఐసిడిఎస్‌పిడిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ భాస్కర్



ఏలూరు, మేజర్ న్యూస్ : పశ్చిమగోదావరిజిల్లాలో విధులకు హాజరు కాకుండా సమ్మెలో పాల్గొన్న 1706 మంది అంగన్‌వాడీ కార్యర్తలు, 1606 మంది ఆయాలను విధులనుండి ఎందుకు తొలగించరాదో కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ ఐసిడియస్ పిడి విద్యావతిని ఆదేశించారు. స్థానిక కలెక్టరు కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపుల కమిటీ సమావేశానికి కలెక్టరు అధ్యక్షత వహించారు. సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలే తప్ప అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారుల ఆలనా పాలనా గాలికి విడిచి పెట్టి జిల్లాలో 7778 మందికి గాను 3312 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు 23న సమ్మెలో పాల్గొనడం మంచిదికాదని కలెక్టరు చెప్పారు. వృత్తిపరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నా సమస్యలు ఉన్నా ప్రభుత్వంతో చెప్పి పరిష్కరించుకోవాలే తప్ప అంగన్‌వాడీ కేంద్రాలను మూసి వేసి సమ్మెలో పాల్గొనడం వల్ల వేలాది మంది చిన్నారులు ఇబ్బందులు పడ్డారని సమ్మెలో పాల్గొనవద్దని ముందస్తు హెచ్చరికలు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని సమ్మెలో పాల్గొన్న వారికి సోకాజ్ నోటీసు లు జారీ చేసి సమాధానం రాబట్టాలని ఆ తర్వాత విధులు నుండి తొలగించి కొత్తగా 1706 అంగన్‌వాడీ కార్యకర్తలు, 1606 ఆయా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కూడా చేపడితే క్రొత్త వారికి ఉద్యోగ ఉపాది అవకాశం కలుగుతాయని ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాని విద్యావతిని కలెక్టరు ఆదేవించారు. అంగన్‌వాడీ కేంద్రాలో బయోమెట్రిక్ హాజరు ఎలా తీసుకోవాలనే అంశంపై క్రొత్తగా అంగన్‌వాడీ కేంద్రాలకు డివైజ్ లు అందించడం జరిగిందని ఫిబ్రరి 1వ తేదీ గురువారం నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో 8 ప్రాజెక్టుల అంగన్‌వాడీ శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేయాలని కలెక్టరు ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పాఠాలు సక్రమంగా చెబుతున్నారా? పౌష్టికా హారం సక్రమంగా అందుతుందా? అని ఆయా ప్రాంతాలల్లోని ప్రధానో పాధ్యా యులు అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ చేసి నివేదిక సమర్పించా లని కలెక్టరు ఆదేశించారు. పశ్చిమగోదావరిజిల్లాలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, అధికారి ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని జీతం తీసుకున్న ప్రతి ఒక్కరూ విధిగా కార్యాలయానికి రావల్సిందేనేని క్యాంపు వెళితే ఆ ప్రాంత బయోమెట్రిక్ హాజరు వేయాలని కలెక్టరు సూచించారు. జిల్లాలో ప్రతి 126 మీటర్ల పరిధిలో ఒక డివైజ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖలో కనీసం 90 శాతం హాజరు ఉండి తీరాలని ఇతర శాఖల్లో 80 శాతం తగ్గరాదని గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలలో ఒక ఉద్యోగి కంటే ఎక్కువ మంది శెలవు పెట్టడానికి వీలు లేదని సమన్వయంతో సిబ్బంది శెలవు పెట్టుకోవాలే తప్ప అంటా శెలవులు పెడితే ప్రజలకు సమాధానం చెప్పడానికి కూడా కార్యాలయాలలో ఎవరూ ఉండకపోతే ఎలా అని కలెక్టరు ప్రశ్నించారు.

వైద్య ఆరోగ్య శాఖలో ఏజెన్సీ ఏరియాల్లో బయెమెట్రిక్ హాజరు తక్కువగా ఉన్నదని డిఎం హెచ్‌ఓ క్షేత్ర స్థాయి సమీక్ష చేసి నూరు శాతం హాజరు వచ్చేలా చూడాలని కలెక్టరు చెప్పారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి అధికారులను తరచూ ప్రధాన కేంద్రానికి పిలిపించి సమావేశాలు నిర్వహించే బదులు సెల్, వీడయో కాన్ఫరెన్స్‌లు నిర్వహించాలని దీనివలన సమయం ఆదా కావ డమే కాకుండా అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడానికి వీలు కలుగు తుందని జిల్లాలో మీ సేవా, జన్మభూమి తదితర కార్యక్రమాలలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను యుద్ధ ప్రాతిపదికపై పరిష్కరించాలని కలెక్టరు ఆదేశించారు. జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులు ఒక్కొక్క సమస్యకు 10 రూపాయలు చొప్పున పెనాల్టీని ప్రభుత్వానికి జమ చేయాలని కెలక్టరు ఆదేశించారు. ఇ ఫైలింగ్ విధానాన్ని సమీక్షిస్తూ గతంలో పోలిస్తే ఫైళ్ళ సంఖ్య తగ్గుముఖం పట్టాయని దీన్ని బట్టి కార్యాయాల్లో పనిభారం తగ్గుతోందని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ కదలిక పెరగాలని, బరువు పెడితేనే ఫైళ్ళు పసరిష్కరించే అవినీతి విధానానికి ప్రతి ఒక్కరూ స్వస్థి పలకాలని చట్ట పరిధిలో ప్రజలకు న్యాయం జరిగేలా సత్వర ఫైళ్ళ పరిష్కారంపై ప్రతి ఒక్క రూ దృష్టి కేంద్రీకరించాలని ఆయనసూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టరు వులిపాటి కోటేశ్వరరావు, అడిషనల్ జేసి యంహెచ్ షరీఫ్, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసులు, డ్వామా పిడీ గణేష్, ముళ్ళపూడి వెంకట రమణ, పంచాయితీ రాజ్ యస్ఇ మాణిక్యం, డిసిహెచ్‌యస్. డా. శంకరరావు, ఆర్‌డబ్ల్యుయస్ యస్ఇ అమరేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రజా సేవకు పురస్కారం



విజయవాడ, సూర్యబ్యూరో : ఫిలాంత్రోఫీ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 2018 జాతీ య కీర్తి పురస్కారాలలో జాతీయ కీర్తి పురస్కారాన్ని దక్కించుకున్న ఎపి ఎంఆ ర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యువనేత, నగర ప్రముఖులు మేదర సురేష్‌ను అభినం దించి, ప్రోత్సహించే భాగంగా ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పేరుపోగు మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగిన ఫిలాం త్రోఫీ సొసైటీ ఆధ్వర్యంలో 2018 జాతీయ కీర్తి పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రివర్యులు, మాజీ తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కోణిజేటి రోశయ్య, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా॥ జి.వివేకనంద్, పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం మాజీ కులపతి ప్రొఫెసర్ ఆవుల మంజులత, తెలుగు రక్షణ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డా॥ కత్తిమండ ప్రతాప్‌లు వంటి అతిరథ మహారధుల చేతుల మీదుగా ఎపి ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేదర సురేష్ జాతీయ కీర్తి పురస్కారాన్ని దక్కించుకోవడం అభినందనీయమన్నారు. పురస్కారాలు అందిం చిన కార్యక్రమంలో మాజీ తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కోణిజేటి రోశయ్య పురస్కారాలగ్రహీతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాతీయ కీర్తి పురస్కారాలతోపాటు సామాజిక సేవలో పాల్గొని పురస్కారానికి వన్నె తీసుకొని రావాలని యువత స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గరగపర్రులో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ఠించాలి



ఏలూరు, మేజర్‌న్యూస్ : పాలకోడేరు మండలం, గరగపర్రు గ్రామస్తులు ఎస్‌సి జాతీయ సభ్యులు రాములును కలిసి వినపతి పత్రం సమర్పించారు. సదరు వినతిపత్రంలో గరగపర్రు పాత పంచా యతీ దగ్గర అధికారికంగా అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించాలని, గరగపర్రు అంబేద్కర్ కాలనీలో వెలివేతకు గురైన ప్రతి కుటుంబానికి ఎకరం వ్యవసాయ భూమి మంజూరు చేయాలని, కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న 38 మందికి లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, యాకోబు కుటుం బానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని, రోడ్డు డ్రేజెజి నిర్మాణానికి కేటాయించిన నిధులు తాలూక బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. మరియు కలెక్టరేట్ వద్ద ధర్నా చేసారు.

ఎస్‌సి, ఎస్‌టి కేసులు నిష్పాక్షికంగా విచారించాలి

- బాధితులకు పరిహారంతో పాటు న్యాయం జరిగేలా చూడాలి
- జాతీయ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యుడు శ్రీరాములు

ఏలూరు, సూర్య బ్యూరో: షెడ్యూల్డు కులాలకు సంబంధించి అట్రాసిటీ కేసుల పరిష్కారంలో పోలీస్ రెవెన్యూ శాఖాధికారులు మంచి చొరవ చూపిస్తున్నారని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల జాతీయ కమిషన్ సభ్యు లు కె. రాములు అన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం యస్‌సి, యస్‌టి అట్రాసిటీ కేసులు, వారి సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ పథకాల ప్రగతి తీరును సంబంధితాధికారులతో రాములు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యస్‌సి, యస్‌టిలపై అత్యాచారాలు, వేధింపులు జరిగిన సమయంలో కేసులు నమోదులో నిష్పక్ష పాతంగా వ్యవహరించి వాస్తవాలను కూలంకుషంగా పరిశీలించాలన్నారు. సంబంధిత కేసుల పూర్వోపరాలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు పరిహా రంతోపాటు న్యాయం చేకూరేలా ప్రయత్నిం చేయాలన్నారు. అదే సమయంలో కేసులకు అవసరమైన సంబంధిత బాధితుల కుల ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేసే విషయంలో సంబందిత ఆర్‌డిఓ, డియస్‌పిలు సమన్వయంతో పనిచే యాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాలలో స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని, తమిళ నాడు, తదితర రాష్ట్రాలలో ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు మేరకు ఈ విషయంలో దృష్టి పెట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో అణగారిన వర్గాలకు అందిస్తున్న సహాయాన్ని ఆయా శాఖల అధికారుల ఆ వర్గాలకు చేర్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి చెందిన యస్‌సి వర్గానికి చెందిన వారైనా వారికి వారికి సమస్య వచ్చిన సమయంలో తప్పనిసరిగా కేసులు నమోదు చేసి సంబంధిత కుల ధృవీకరణ పత్రాన్ని సంబంధితాధికారుల నుండి రప్పించుకోవాలన్నారు. కోర్టుల్లో యస్‌సి, యస్‌టి అట్రాసిటీ కేసులు స్టే ఉన్న సమయంలో వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి బెంచ్‌కు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశ్చిమగోదావరిజిల్లా యస్.సి, యస్.టి కేసుల పరిష్కారం విషయంలో పోలీస్ రెవెన్యూ శాఖాధికారులు మంచి నివేదిక అందించాలని ఈ విషయంలో వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారన్నారు. గరగపర్రు గ్రామంలో తలెత్తిన సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించి ఇరు వర్గాల మధ్య మంచి స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్పించి ఆగ్రామంలో ఆ వర్గాలు పండుగలు జరువుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్లే విషయాన్ని కూడా వెంకటనే పరిష్క రించాలన్నారు. ఈ సంఘటన నేపథ్యంలో 270 మంది కుటుంబాలకు పరిహా రాన్ని అందించాలని అయినతో మరో 32 మంది ఇంకా మిగిలి ఉన్నారని వారికి కూడా తగు న్యాయం చేయాలన్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన యాకూబ్ లారీ ప్రమాదంలో మరణించారని ఈ విషయంలపై నిర్వహించిన దర్యాప్తు వివరాలను యస్‌పి రవిప్రకాష్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఎస్‌పి రవి ప్రకాష్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు చేసిన పిమ్మట గరగపర్రు లో జరిగిన సంఘటనకు ఈ యాక్సిడెంట్‌కు ఎటువంటి సంబంధం లేదని తేలిందన్నారు. సిద్దిపేట నుండి బియ్యం లోడుతో వచ్చిన ఈ లారీ ప్రయాణ మార్గాన్ని అంతటిని సిసి కెమెరాల ద్వారా విషయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. బాధిత కుటుబానికి 5 లక్షల రూపాయలు చంద్రన్న భీమా క్రింద అందించాలని ప్రభుత్వానికి ప్రతిపా దించడం జరిగిందన్నారు. ఇదే అంశంపై నరసాపురం సబ్ కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ మాట్లాడుతూ గరగపర్రు విషయంలో ఇంకా 32 మందికి పరిహారం అందాలని కోరుతున్నప్పటికి వారికి రేషన్‌కార్డులు లేని కారణంగా నిలిచిందని జనవరిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో 27 మందికి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. 120 మందికి ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్లు అందించామన్నారు. నిడమర్రు మండలం పెద నింద్రకొలను లో దళితుల భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోను ఆదేశించారు. కుకునూరు మండలం చితపల్లిలో షెడ్యూడ్లు తెగలకు చెందిన భూమి ఉన్నదని ఈ విషయంలో తలెత్తిన సమస్యను పరిస్కరించాలని హరీంద్రప్రసాద్‌ను ఆదేశించారు. జిల్లాలో దళితులకు పారిశ్రామిక వేత్తలుగా ఉంచేందుకు



ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం వద్ద నిధులు అందుబాటులో ఉన్నారని స్టాండప్ ఇండయా క్రింద కోటి నుండి ఐదు కోట్ల వరకూ ఆర్ధిక సహాయం అదించే అవకాశం ఉందన్నారు. రుణాలు అందించేటవ్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని అర్హులైన వారికి అందించాలన్నారు. గుడుంబా గురించి యస్‌సి యస్‌టి జాతీయ కమిషన్ సూభ్యులు కె. రాములు ప్రస్తావించగా జిల్లాలో ఐడి లిక్కర్ విక్రయాలు లేవని, ఐడి లిక్కర్ రహిత జిల్లాగా పశ్చిమను ఉంచడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ , జిల్లా యస్‌పి రవి ప్రకాష్, యస్.సి. యస్‌టి రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజారావు, జాయింట్ కలెక్టరు 2 యం.హెచ్. షరీఫ్, సబ్ కలెక్టర్లు సుమిత్ కుమార్ గాంధీ, హరీంద్రప్రసాద్, ఆర్‌డిఓలు చక్రధరరావు, జి. సత్యానారాయణ, మోహన్‌కుమార్, డియస్‌పిలు కె. ఈశ్వరరావు, మురళీ కృష్ణ, ఎటివి రవికుమార్, యస్‌సి యస్‌టి సెల్ వన్ డియస్‌పి మురళీ కృష్ణ, యస్‌సి, యస్‌టి సెల్2 శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో సివిఎస్‌వో తనిఖీలు



తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లె క్స్‌లో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లలో చేపట్టాల్సిన మార్పులపై టిటిడి సివి ఎస్‌వో ఆకె రవికృష్ణ సోమవారం తనిఖీ లు నిర్వహించారు. 5న జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో క్యూ కాంప్లెక్స్‌లో తోపులాటను అరికట్టాలని పలువురు భక్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ వెంటనే తగిన చర్యలు చేపట్టాలని సివిఎస్‌వోకు సూచించారు. ఈ మేరకు సివిఎస్‌వో తనిఖీలు చేపట్టి విజిలెన్స్ అధికారులకు పలు సూచనలు చేశారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 తరహాలో వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లోనూ రెండు వరుసల్లో భక్తులను పంపి తోపులాట లేకుండా క్రమబద్ధీకరించాలన్నారు. అనంతరం తిరుమలలోని ప్రధాన కల్యాణకట్టలో క్షురకులకు సివిఎస్‌వో కౌన్సెలింగ్ నిర్వహించారు. భక్తులతో గౌరవప్రదంగా నడుచుకోవాలని సూచించారు. అవకతవకలకు పాల్పడితే సస్పెండ్గ అవుతారని హెచ్చరించారు. ఏవైనా సమస్యలుంటే క్షురకులు తమకు తెలియజేయాలని, యాజమాన్యం దష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి కల్యాణకట్ట డెప్యూటీ ఈవో నాగరత్న, విజివో సదాలక్ష్మి, ఎవిఎస్‌వోలు కూర్మారావు, నందీశ్వర్, రామచంద్రయ్య, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

పందుల పెంపకానికి స్థలాలు కేటాయించాలి



ఏలూరు, మేజర్‌న్యూస్ : ఏకలవ్య ఎరుకుల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు. ఆ వినతి పత్రలో ఎరుకుల వృత్తి ద్వారా పందు లను పెంపకం మా పూర్వీకుల నుండి వస్తున్న వృత్తి అని, పందులను ప్రభుత్వంవారు నిర్మూలన చేస్తూ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మా ప్రాంతంలోని పందులను ప్రభుత్వ సిబ్బంది పట్టుకుని వెళ్ళిపోతున్నారని దానివల్ల మాకు జీవనోపాది లేకుండా పోతోందని పేర్కొన్నారు. జిల్లా అంతటా 1500 నుండి 2000 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, రోడ్డున పడకుండా చూడాలని కలెక్టరుకు మెమో రాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎరుబుడి తిరుప తయ్య(పొట్టియ్య), వైస్ ప్రెసిడెంట్, కూతాటి నాగేంద్ర, సెక్రటరీ ఎరుబుడి రాంబాబు, కార్యదర్శి కాళిదాసు మస్తాన్, ట్రెజరర్ కందుల కిషోర్, సభ్యులు పాల్గొన్నారు.

‘డయల్ యువర్ కలెక్టర్’లో పలు సమస్యలకు పరిష్కారం



ఏలూరు, మేజర్ న్యూస్ : డయల్ యువర్ కలెక్టరు కార్యక్రమంలో సమస్య లు చెప్పే వారు సూటిగా తక్కువ సమయంలో క్లుప్తంగా తమ సమస్యను చెప్పా లని జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్ ప్రజలకు సూచిం చారు. స్థానిక కలెక్టరు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి ఫోన్ ద్వారా వచ్చిన సమస్యలను విని వాటి పరిష్కారానికి సంబందితాధి కారులకు కలెక్టర్ భాస్కర్ ఆదేశాలు జారీచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం ఫోన్ ద్వారా సమస్యలు చెప్పే వారు వారి సమస్యను మ్రామే సూటిగా క్లుప్తంగా చెప్పాలని కొంత మంది సమస్యకు బదులు సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయడం, సమస్యను అర్ధం కానీ రీతిలో చెప్పడం వల్ల సమయం వృధా కావడమే కాకుండా ఎక్కువ మంది నుండి వచ్చే ఫోన్ కాల్స్‌ను కోల్పోవాల్సి వస్తుందని కలెక్టరు డా. భాస్కర్ చెప్పారు. ఈ సందర్భంగా నరసాపురం నుండి నాగేశ్వరరావు అనే వ్యక్తి మాట్లా డుతూ 28వ వార్డు వీధి లైట్లు లేకపోవడం వలన 2016లో అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఇంతవరకు వీధి లైట్లు వేయలేదని చెప్పారు. దీనిపై కలెక్టరు డా. భాస్కర్ స్పందిస్తూ వెంటనే అధికారులు పరిశీలించి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టరు డా భాస్కర్ ఆదేశించారు. నరసాపురం యన్‌టిఆర్ కాలనీకి చెందిన ఒక మహిళ మాట్లాడుతూ కాలనీ లెఓ డిడిఆర్ స్కూలు దగ్గర కొత్తగా డ్రైయిన్ నిర్మాణం మొదలుపెట్టి సగంలో నిలిపివేసారని దాని వలన మురుగు నీరు నిల్వ ఉండి దోమలు, పురుగుతు, దుర్గంధంతో అనేక ఇబ్బందులు పడు తున్నామని చెప్పారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ ఈరోజే స్వయంగా వెళ్ళి పరిశీ లించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనరును ఆదేశిం చారు. జీలుగు మిల్లి మండలం నుండి ఒక వ్యక్తి మాట్లాడుతూ ఆర్‌టిసి బస్ సౌకర్యం లేకపోవడం వలన కాలేజీలకు వెళ్ళే విద్యార్ధులు, కలెక్టరు డా. భాస్కర్ స్పందిస్తూ ప్రజల సౌకర్యార్ధం ఆర్‌టిసి బస్సు ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు వులిపాటి కోటేశ్వరరావు, అడిషనల్ జేసి యంహెచ్. షరీఫ్, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసులు, డ్వామా పిడి గణేష్, డిపివో ముళ్ళపూడి వెంకట రమణ, పంచాయితీ రాజ్ యస్ఇ, మాణిక్యం, డిపిహెచ్ యస్ డా. శంకరరావు, ఆర్‌డబ్ల్యుయస్ యస్ఇ అమరేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో పర్యటించిన
బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శి సుశీల్‌కుమార్



గోదావరిఖని, మేజర్‌న్యూస్ : సింగరేణి సంస్థకు చెందిన రామగుండం, శ్రీరాంపూర్ ఏరియాల్లో సోమవారం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుశీల్‌కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రామగుండం రీజియన్ పరిధిలోని ఓసిపి-1, 2, ప్రాజెక్టులను సందర్శించి, ఇక్కడ ఓబి, బొగ్గు వెలికితీత పనులను స్వయంగా పర్యవేక్షించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి పవర్ ప్లాంట్‌ను సైతం సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ ప్లాంట్ సర్వీసు బల్డింగ్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పవర్ ప్లాంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, ఉత్పత్తి, సరఫరా తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకొని సింగరేణిలో జరుగుతున్న బొగ్గు వెలికితీత, రవాణా, విద్యుత్ రంగంలో సైతం రాణిస్తున్న తీరును సుశీల్‌కుమార్ ప్రత్యే కంగా అభినందించారు. ఆయన వెంట సింగరేణి సంస్థ సిఅండ్‌ఎండి ఎన్. శ్రీధర్, డైరెక్టర్‌లు పవిత్రన్‌కుమార్, ఎస్.చంద్రశేఖర్, భాస్కర్‌రావు, జిఎంలు ఆంటోనిరాజా, జె. నాగయ్య, వి. విజయపాల్‌రెడ్డి, డబ్ల్యు. విజయబాబు, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

31న చంద్రగ్రహణం


టిటిడి స్థానిక ఆలయాల మూసివేత



తిరుపతి, మేజర్‌న్యూస్ : చంద్రగ్రహణం కారణంగా జనవరి 31న బుధవారం టిటిడి అనుబంధ ఆలయాలైన తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటే శ్వరస్వామివారి ఆలయం, అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయం, చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయా లను మూసివేస్తారు. సాయంత్రం 5.53 గంటలకు చంద్రగ్రహణం ప్రారం భమై రాత్రి 8.41 గంటలకు పూర్తవుతుంది. గ్రహణ సమయానికి 6 గంటలు ముందుగా ఆలయం తలువులు మూసివేయడం ఆనవాయితీగా వస్తోంది. కాగా, రాత్ర 9.30 గంటలకు ఆలయ తలువులు తెరిచి శుద్ధి, వుణ్యహవచనం, రాత్ర కైంకర్యాలు, ఏకాంతసేవ నిర్వహిస్తారు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉదయం 9.30 గంటల నుంచి రాత్ర 9.30 గంటల వరకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం తలువులు మూసివేస్తారు. ఈ సందర్భంగా ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, కుంకుమార్చన, ఫిబ్రవరి 1వ తేదీ తిరుప్పావడ సేవలను టిటిడి రద్దు చేసింది. తిరుపతిలోని శ్రీ గోవింద రాజ స్వామివారి ఆలయంలో ఉదయం 11.00 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ గోవింద రాజ స్వామివారి ఆలయం తలువులు మూసి వేస్తారు. కాగా, రాత్రి 10.00 నుండి 12.00 గంటల వరకు శ్రీ గోవింద రాజస్వామి వారు తెప్పోపై ఏడుచుట్లు తిరిగి భక్తులను కటాక్షించనున్నారు. అనంత రం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుతో భక్తులకు దర్శన మివ్వ నున్నారు. తిరుపతిలోని శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం లో ఉదయం 11.00 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఆలయం తలువులు మూసి వేస్తారు. కాగా పౌర్ణమి సందర్భంగా సాయంత్రం నిర్వహించవలసిన తిరుచ్చి ఉత్సవాన్ని టిటిడి రద్దు చేసింది. శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉదయం 10.30 గంటల నుంచి రాత్ర 9.30 గంటల వరకు ఆలయం తలువులు మూసివేస్తారు. ఈ సందర్భంగా ఆర్జితసేవలైన కల్యాణోత్సవంను టిటిడి రద్దు చేసింది. అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉద యం 11.00 గంటలకు ఆలయం తలువులు మూసివేస్తారు.


తిరుమలకు చేరుకున్న సాయి భక్తులు



తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం షిరిడి నుంచి సాయిబాబ భక్తులు సోమవారం తిరుమలకు చేరుకున్నారు. సాయిబాలాజి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 1500 మంది సాయిబాబ భక్తులు ఆదివారం సాయంత్రం పాదుకలు, పల్లకితో కలిసి తిరుపతికి చేరు కున్నారు. అనంతరం సోమవారం సాయంత్రం అలిపిరి కాలిబాట మార్గంలో తిరు మలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ విలేకరులతో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా షిరిడి నుంచి సాయి పల్లకి, పాదుకలతో అత్యంత నియమ నిష్టలతో, భక్తిశ్రద్ధలతో తిరుమలకు చేరుకొని శ్రీవారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 1500 మంది సాయి భక్తులతో తిరు మలకు చేరుకొని శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

బొండా ఉమాను పదవి నుండి తొలగించండి

దోనేవూడి శంకర్ డిమాండ్



విజయవాడ, సూర్య బ్యూరో : టిడిపి నేతల, ప్రజాప్రతినిధుల అక్రమాలకు, భూ దందాలకు అంతేలేకుండా పోయిం దని, దీనిపై ఇప్పటికైనా సీఎం చంద్ర బాబు స్పందించి చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ. నగర కార్యదర్శి దోనేవూడి శంకర్ డిమాండ్గ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు కేశిరెడ్డి సూర్య నారాయణకు చెందిన సుమారు రూ.50 కోట్ల విలువైన 5.16 ఎకరాల భూమిని తప్పుడు పత్రాలతో స్వాహా చేసిన భూకబ్జాల అక్రమార్కుడైన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును తక్షణం ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. 1981 సం॥లోనే చనిపోయిన కేశిరెడ్డి సూర్యనారాయణ కుమారుడు వెంకటేశ్వరరావు తన వాటా భూమిని 1983లో అబ్దుల్ మస్తాన్, రామిరెడ్డి కోటేశ్వరరావులకు విక్రయించినట్లు, వారిరువురు ఎమ్మెల్యే బొండా ఉమా భార్య సుజాతకు డెవలప్‌మెంట్ కోసం వ్రాసి ఇచ్చినట్లు పత్రాలు వుట్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఎటువంటి లింక్ డాక్యుమెంట్లు లేకుండా అధికారులు ఈ భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేశారని ప్రశ్నించారు. తమ భూమి కబ్జాకు గురైనట్లుగా గుర్తించిన సూర్యనారాయణ మనువడు కేశిరెడ్డి సురేష్‌బాబు ఆ భూమి వద్దకు వెళ్ళగా ఎమ్మెల్యే అనుచరులు అతనిపై దౌర్జన్యం చేశారనీ, అనంతరం అతనిచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన సి.ఐ.డి. అధికారులు ఎమ్మెల్యే భార్యతో సహా 8 మందిపై కేసులు నమోదు చేశారని, దర్యాప్తు చేసిన తరువాత వీరిపై కేసులు నమోదు చేశారంటే ఈ కబ్జా ఉదంతంలో ఉన్న వాస్తవం అర్థమౌతుందన్నారు. ఈ కేసుల్లో కూడా ఉమా భార్య సుజాతను ఎ8 ముద్దాయిగా పేర్కొనడం ఆమెను కేసు నుండి కాపాడటా నికేనని ఆరోపించారు. ఇటీవల కాలంలోనే ఎమ్మెల్యే ఉమా ఘంటసాల సంగీత కళాశాలను తన రాజకీయ అడ్డాగా మార్చుకోవాలని ప్రయత్నించడం, కండ్రికలో రూ.20 కోట్లు విలువైన కార్పొరేషన్ స్థలాన్ని తన అనుచరులకు కట్టబెట్టాలని యత్నించడం, బుడమేరు స్థలాలను తెగనమ్ముకుంటున్న వారికి అండదండలను అందించడం వంటి అక్రమాలపై నేటికీ ముఖ్యమంత్రి స్పందిం చక పోవడం శోచనీయమన్నారు. టిడిపి నేతల అవినీతి పర్వంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కనుల పండుగగా 'గ్రామీ' ఉత్సవం


అలెస్సియా కారా


ఎడ్ షీరన్

గ్రామీ అవార్డ్స్ 2018
విజేతల వివరాలు

సంగీత ప్రపంచంలో గ్రామీ అవార్డులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు. సంగీత రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినవారికి ది రికార్డింగ్ అకాడమీ ఏటా ఈ అవార్డులను అందజేస్తోంది. ఈ ఏడాది కూడా 60వ వార్షిక గ్రామీ అవార్డులను అందజేశారు. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో ఉన్న మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం రాత్రి కెండ్రిక్ లామర్ పెర్ఫార్మెన్స్‌తో ప్రారంభమైన ఈ కార్యక్రమం మరికొన్ని అద్భుత ప్రదర్శనలతో సాగింది. లాస్ వెగాస్‌లో ఓ వ్యక్తి జరిపిన కాల్పుల్లో మరణించినవారికి నివాళులర్పిస్తూ బ్రదర్స్ ఆస్బోర్న్, మారెన్ మోరిస్, ఎరిక్ చర్చ్ చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈసారి గ్రామీ అవార్డుల్లో అమెరికన్ సింగర్ బ్రూనో మార్స్ మ్యూజిక్ ఆల్బమ్ 24కె మ్యాజిక్ అవార్డులను కొల్లగొట్టింది. ఆల్బమ్ ఆఫ్ ది ఇయర్, రికార్డ్ ఆఫ్ ది ఇయర్, సాంగ్ ఆఫ్ ది ఇయర్ సహా మొత్తం ఆరు విభాగాల్లో బ్రూనో మార్స్ అవార్డులను అందుకు న్నాడు. మరోవైపు రాప్ సింగర్ కెండ్రిక్ లామర్ కూడా ఐదు గ్రామీ అవార్డులను గెలుచుకున్నాడు. బస్ట్ రాప్ ఆల్బమ్, బెస్ట్ రాప్ సాంగ్, బెస్ట్ రాప్ పెర్ఫార్మెన్స్ తదితర అవార్డులు కెండ్రిక్‌ను వరించాయి. అయితే ప్రధాన విభాగాల్లో బ్రిటిష్ సింగర్, సాంగ్ రైటర్ ఎడ్ షీరన్ సత్తా చాటాడు. బెస్ట్ పాప్ ఓకల్ ఆల్బమ్‌గా షీరన్ పాడిన డివైడ్ నిలిచింది. అలాగే బెస్ట్ పాప్ సోలో పెర్ఫార్మెన్స్ కింద షేప్ ఆఫ్ యు అవార్డు గెలుచుకుంది. అయితే ఈ అవార్డులను అందుకోవడానికి షీరన్ హాజరుకాలేదు.

ఆల్బమ్ ఆఫ్ ది ఇయర్: 24కె మ్యాజిక్ (బ్రూనో మార్స్)
రికార్డ్ ఆఫ్ ది ఇయర్: 24కె మ్యాజిక్ (బ్రూనో మార్స్)
సాంగ్ ఆఫ్ ది ఇయర్: దట్స్ వాట్ ఐ లైక్ (బ్రూనో మార్స్)
బెస్ట్ కంట్రీ ఆల్బమ్: ఫ్రమ్ ఎ రూమ్ – వాల్యూమ్ 1 (క్రిస్ స్టాప్లెటన్)
బెస్ట్ రాప్ ఆల్బమ్: డామ్న్ (కెండ్రిక్ లామర్)
బెస్ట్ పాప్ సోలో పెర్ఫార్మెన్స్: షేప్ ఆఫ్ యు (ఎడ్ షీరన్)
న్యూ ఆర్టిస్ట్: అలెస్సియా కారా
రాప్/సంగ్ పెర్ఫార్మెన్స్ : లాయల్టీ (కెండ్రిక్ లామర్, రిహన్నా)
బెస్ట్ కామెడీ ఆల్బమ్ : ది ఏజ్ ఆఫ్ స్పిన్, డీప్ ఇన్ ది హార్ట్ ఆఫ్ టెక్సాస్ (డేవ్ చాపెల్)
ట్రెడిషనల్ పాప్ వోకల్ ఆల్బమ్: టోనీ బెన్నెట్ సెలెబ్రేట్స్ 90
బెస్ట్ పాప్ డుయో/గ్రూప్ పెర్ఫార్మెన్స్: ఫీల్స్ ఇట్ స్టిల్ (పోర్చుగల్ – ది మ్యాన్)
బెస్ట్ పాప్ వోకల్ ఆల్బమ్: డివైడ్ (ఎడ్ షీరన్)
బెస్ట్ రాక్ ఆల్బమ్: ఎ డీపర్ అండర్‌స్టాండింగ్ (ది వార్ ఆన్ డ్రగ్స్)
బెస్ట్ రాప్ సాంగ్: హంబల్ (కెండ్రిక్ లామర్)
బెస్ట్ రాప్ పెర్ఫార్మెన్స్: కెండ్రిక్ లామర్
బెస్ట్ అర్బన్ కాంటెంపరరీ ఆల్బమ్: స్టార్‌బాయ్ (ది వీకెండ్)
బెస్ట్ ఆర్ బి ఆల్బమ్: 24కె మ్యాజిక్ (బ్రూనో మార్స్)
బెస్ట్ ఆర్ బి పెర్ఫార్మెన్స్: బ్రూనో మార్స్
బెస్ట్ ఆర్ బి సాంగ్: దట్స్ వాట్ ఐ లైక్ (బ్రూనో మార్స్)
బెస్ట్ డాన్స్/ఎలక్ట్రానిక్ ఆల్బమ్: 3–డి ది కేటలాగ్
బెస్ట్ జాజ్ వోకల్ ఆల్బమ్: డ్రీమ్స్ అండ్ డాగర్స్ (సెసిలె మెక్‌లారిన్ సాల్వంట్)
బెస్ట్ జాజ్ ఇన్‌స్ట్రుమెంటల్ ఆల్బమ్: రెబిర్త్ (బిల్లీ చైల్డ్స్)
బెస్ట్ కాంపిలేషన్ సౌండ్‌ట్రాక్ ఫర్ విజ్యువల్ మీడియా: లా లా ల్యాండ్
బెస్ట్ మ్యూజిక్ వీడియో: హంబల్ (కెండ్రిక్ లామర్)




బ్రూనో మార్స్


హంబల్



అద్దాల మేడలో అల్లారుముద్దుగా పెంచుతూనే ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారు!



సెలబ్రిటీల కుటుంబంలో వుట్టిన పిల్లలు ఇతర పిల్లల మాదిరి లైఫ్‌ని ఎంజాయ్ చేయలేరు. ఎందుకంటే వారికి సెలబ్రిటీ స్టేటస్‌తో పాటు.. సెక్యూరిటీ అడ్డుగా నిలుస్తుంది. అందుకే ఏసీ గదుల నుంచే వారు ప్రపంచాన్ని చూస్తుంటారు. అయితే సాధారణ జీవితాన్ని తమ పిల్లలు మిస్ కాకూడదనేది మహేష్, నమ్రతల కోరిక. అత్యంత గారాబంగా పెంచుతూనే.. వారికి సంస్కృతి సంప్రదాయాన్ని నేర్పిస్తున్నారు. బాల్యంలో తెలుసుకోవాల్సినవి వీడియో రూపంలో కాకుండా ప్రత్యక్షంగా చూపిస్తున్నారు. గత వేసవి సెలవుల్లో నమ్రతకు మట్టి కుండలు చేయడంలో సితారకు శిక్షణ ఇప్పించిన నమ్రత.. తాజాగా ఫామ్ హౌస్ ఎలా ఉంటుందో చూపించారు. అక్కడ ఎటువంటి వాతావరణం ఉంటుందో చూసి ఈ చిన్నారి మురిసి పోయింది. ఆవు వద్ద పాలు తాగుతున్న లేగదూడను చూస్తూ ఉండిపోయింది. ఆ క్షణంలో నమ్రత కూతురి ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పిల్లలకు ప్రాథమిక అంశాలు కూడా తెలియాలి. అదే ఉద్దేశ్యంతో సితారను ఫామ్ హౌస్‌కు తీసుకెళ్లాను అని నమ్రత పోస్ట్ చేశారు. తండ్రిగా మహేష్ కూడా దొరికిన సమయం మొత్తాన్ని పిల్లల్తో గడపడానికి కేటాయిస్తుంటారు. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో మహేష్ చేస్తున్న భరత్ అనే నేను షూటింగ్ క్లైమాక్స్‌కి చేరుకుంది. ఈ సినిమా ఏప్రిల్ 27న రిలీజ్ కానుంది.



గాయత్రి ఘన విజయం తథ్యం!

డా. మోహన్‌బాబు నటిస్తూ అరియానా, వివియానా, విద్యా నిర్వాణ సమర్పణలో శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్‌పై నిర్మిస్తున్న చిత్రం 'గాయత్రి'. మదన్ దర్శకుడు. తమన్ సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో వేడుక ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. డా.మోహన్‌బాబు ఆడియో సీడీలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టి.సుబ్బరామిరెడ్డి, గిరిబాబు, మంచు లక్ష్మి, తనికెళ్ళ భరణి, అనసూయ భరద్వాజ్, బ్రహ్మానందం, మంచు విష్ణు, మంచు మనోజ్, బి.గోపాల్, కోట శ్రీనివాసరావు, శ్రీయ, దర్శకుడు మదన్ తదితరులు పాల్గొన్నారు. డా. యం. మోహన్‌బాబు మాట్లాడుతూ.. 'సినిమాను కష్టపడి తీయగలుగుతాం. కానీ జయాపజయాలు ప్రేక్షకుల చేతిలోనే ఉంటాయి. ఎంత అణిగిమణిగి, సౌమ్యంగా ఉంటే అంత గొప్ప ఆశీర్వాదాన్ని దేవుడు మనకు ప్రసాదిస్తాడు. విర్రవీగితే ఓ తొక్కు తొక్కుతాడంతే. నిర్మాతగా 60కి పైగా సినిమాలు చేశాను. ఎన్నో జయాలు వచ్చాయి. అలాగే అపజయాలు వచ్చాయి. జయం వచ్చినప్పుడు పొంగిపోలేదు. అపజయం వచ్చినప్పుడు కుంగిపోలేదు. ఐదు సినిమాలు హిట్టై ఒక సినిమా ఫ్లాపయినా, ఐదు సినిమాల హిట్టు పోతుంది. గాయత్రి సినిమా కోసం ఏడాది కష్టపడ్డాం. మదన్ గొప్ప దర్శకుడు. మంచి రచయిత. ఈ సినిమాను అద్భుతంగా తీశాడు. రేపు సినిమా చూస్తే అర్థమవుతుంది. కెమెరామెన్ సర్వేష్ మురారి సినిమాను గొప్పగా, అందంగా తీశాడు. డ్యూయెల్ రోల్ చేయడం కష్టం. రెండు పాత్రలను సర్వేష్ చక్కగా చూపించాడు. హీరో నేనైతే నా యంగ్ ఏజ్‌లో రోల్‌ను విష్ణుబాబును వేయమని దర్శకుడు అన్నారు. విష్ణుకు శ్రీయా జోడీగా నటించింది. తను ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ చేసింది.

శ్రీని-నాని కలయికలో..



అవసరాల శ్రీనివాస్ (శ్రీని), నాని మంచి మిత్రులన్న విషయం తెలిసిందే. ఇద్దరి కలయికలో 'అష్టాచమ్మా, జెంటిల్ మ్యాన్' సినిమాలు వచ్చాయి. అవి విజయవంతమయ్యాయి. అయితే అవసరాల శ్రీనివాస్ ఎప్పటినుంచో నానిని డైరక్ట్ చేయాలనీ అనుకుంటున్నారు. కానీ ఇద్దరూ తమ తమ ప్రాజెక్ట్సలలో బిజీగా ఉండడం వల్ల కుదరలేదు. ఇప్పుడు సెట్ అయినట్లు తెలిసింది. నేచురల్ స్టార్ నాని కోసం అద్భుతమైన కథని అవసరాల సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం నాని.. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో 'కృష్ణార్జున యుద్ధం' సినిమా చేస్తున్నారు. నాని ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా తరువాత కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఒక సినిమా సినిమా చెయ్యబోతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'చిత్రలహరి' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. మార్చిలో ఇది సెట్స్ మీదకు వెళ్లనుంది. దీని తర్వాత అవసరాల శ్రీనివాస్ దర్శకత్వంలో నాని నటించనున్నారు. ఇద్దరు మిత్రుల కాంబినేషన్లో వస్తున్న సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి!

అడుగడుగునా హాస్యం అద్దిన హారర్ ఎంటర్‌టైనర్



శ్రీకాంత్ హీరోగా విజి చెరిష్ విజన్స్ పతాకంపై శ్రీమిత్ర చౌదరి సమర్పణలో విజి చెరిష్ దర్శకత్వంలో ఎం.విజయ్ నిర్మిస్తున్న డిఫరెంట్ కామెడీ ఎంటర్టైనర్ 'రా..రా'. శ్రీకాంత్ సరసన నజియా నటిస్తున్న ఈ చిత్రంలో సీతా నారాయణ, గిరిబాబు, ఆలీ, రఘుబాబు, పోసాని, పృథ్వి, జీవ, హేమ, షకలక శంకర్, నల్ల వేణు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈనెల 23 విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో శ్రీకాంత్, చిత్ర సమర్పకులు శ్రీమిత్ర చౌదరి, నిర్మాత ఎం.విజయ్ పాల్గొన్నారు. ఇప్పటివరకు 120కి పైగా చిత్రాల్లో నటించిన నేను మొదటిసారి చేసిన హారర్ ఫిలిం 'రా..రా'. సినిమా చాలా బాగా వచ్చింది. ఖర్చుకు వెనకాడకుండా నిర్మాత విజయ్ ఈ చిత్రాన్ని ఎంతో చక్కగా తీర్చిదిద్దారు. కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకముంది' అన్నారు హీరో శ్రీకాంత్. నిర్మాత విజయ్, సమర్పకుడు శ్రీమిత్ర చౌదరి మాట్లాడుతూ.. 'హారర్ సినిమా అయినప్పటికీ అడుగడుగునా హాస్యం అద్దిన అరుదైన హారర్ ఎంటర్టైనర్ ఇది. ఈమధ్య కాలంలో మా హీరో శ్రీకాంత్ అన్నీ సీరియస్ సినిమాలే చేశారు. కానీ ఈ సినిమాలో బ్రహ్మాండంగా ఎంటర్‌టైన్ చేస్తారు. అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈనెల 23న 'రా..రా'ను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నాం' అన్నారు.

నాగశౌర్య నట్టింట్లో పుట్టిన సినిమా ఛలో



తేజ, త్రివిక్రమ్ వంటి క్రియేటర్స్ దగ్గర పనిచేసిన వెంకీ కుడుముల అనే ప్రతిభాశాలి దర్శకుడిగా పరిచయమవుతున్న 'ఛలో'. ఐరా క్రియేషన్స్ పతాకంపై నాగశౌర్య హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వెంకీ కుడుముల మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు.

తేజ దర్శకత్వంలో రూపొందిన 'నీకు నాకు డేష్ డేష్' చిత్రానికి పనిచేయడంతో నా కెరీర్ మొదలైంది. ఆ తర్వాత రామ్ చరణ్ నటించిన 'తూఫాన్' తెలుగు వెర్షన్‌కి దర్శకత్వం వహించిన యోగి దగ్గర వర్క్ చేశాను. యోగి దర్శకత్వంలో నాగశౌర్య నటించిన 'జాదూగాడు' సినిమాకి వర్క్ చేస్తున్నప్పటి నుంచి శౌర్య (నాగశౌర్య)తో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. త్రివిక్రమ్ దగ్గర 'అ ఆ'కి పని చేసి.. 'అజ్ఞాతవాసి'కి కొనసాగుతున్న టైములో ఒక రోజు సడన్‌గా శౌర్య ఫోన్ చేసి మనం సినిమా చేద్దామన్నాడు. నేను కొంచెం షాక్ అయ్యాను. ఇంకా రెండుమూడు సినిమాలు చేశాక అప్పుడు ట్రైల్స్ స్టార్ట్ చెయ్యాలని అనుకున్నాను. శౌర్యకి ముందు ఒక క్రైమ్ కామెడీ చెప్పాను. అది నచ్చింది. కానీ ఇంకా ఏదైనా డిఫరెంట్‌గా చేస్తే బాగుటుంటుందని తపన పడుతున్నప్పుడు వుట్టిన కథే 'ఛలో'. శౌర్య సినిమాల్లో ఎక్కువగా సాఫ్ట్ క్యారెక్టర్స్ చేశాడు. కానీ రియల్ లైఫ్‌లో తను చాలా లైవ్లీగా, చాలా ఎనర్జిటిక్ గా ఉంటాడు. శౌర్య రియల్ లైఫ్ క్యారక్టర్‌కి దగ్గరగా ఉండే సినిమా ఎందుకు చేయకూడదు అన్న ఆలోచనకు ఆచరణ రూపమే ఈ సినిమా. శౌర్య వాళ్ళ ఇంట్లో కూర్చుని.. కథల కోసం కసరత్తులు చేస్తున్నప్పుడు.. వాళ్ళింట్లో వుట్టిన కథ ఇది. ఈ సినిమాని సొంత బ్యానర్‌లో చేయాలని అనుకోలేదు. ఒకరిద్దరు బయట నిర్మాతల్ని కలిశాం కూడా. కానీ కథ మొత్తం చేశాక.. బయటవాళ్ళయితే.. మేకింగ్ పరంగా కానీ.. ప్రమోషన్ పరంగా కానీ ఈ కథకు, సినిమాకు న్యాయం చేయరేమోనని భయంతోనే నాగశౌర్య ఫ్యామిలీ మెంబర్స్ సొంతంగా బ్యానర్ పెట్టి నిర్మాణరంగంలోకి దిగారు. అన్నీ సమపాళ్లలో కుదిరాయి. కచ్చితంగా హిట్ కొడుతున్నాం. ఇంత మంచి అవకాశం ఇచ్చిన శౌర్యకి, వాళ్ళ ఫ్యామిలీకి ఎప్పటికీ రుణపడి ఉంటాను.



ప్రేమాన్వేషణ

మనోజ్ నందం, సౌందర్య జంటగా నటిస్తున్న చిత్రం ఎక్కడ నా ప్రేమ. గాయత్రీ సినీ క్రియేషన్స్ సమర్పణలో నంది క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఎస్.రామకృష్ణ, వడ్డే గోపాల్ నిర్మాతలు. ఏ ఎండీ హుస్సేన్ దర్శకత్వం వహించారు. ఘనశ్యామ్ సంగీతాన్ని అందించిన ఎక్కడ నా ప్రేమ ఆడియో విడుదల కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. పలువురు సినీ రాజకీయ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు ఎస్.రామకృష్ణ, వడ్డే గోపాల్ మాట్లాడుతూ...రెండు తరాల వ్యక్తిత్వాన్ని ఎక్కడ నా ప్రేమ చిత్రంలో చూపిస్తున్నాం. ప్రేమే జీవితంగా బతికే యువత నిర్ణయాలు, పిల్లల బాగు కోసం తపించే తల్లిదండ్రుల ఆరాటాలు కథలో ప్రధాన అంశాలుగా ఉంటాయి. స్వేచే కోరుకునే యువతరం, అనుభవాన్ని చూసిన పెద్దలను ప్రతిబింబించేలా పాత్రలుంటాయి. ఆంక్షలు పెట్టిన కుటుంబ సభ్యులను వదిలి వెళ్లిన ఓ అమ్మాయిని కాపాడేందుకు యువకుడు చేసిన ప్రయత్నమే ఈ చిత్రం. ఈ క్రమంలో వీళ్లకు ఎదురయ్యే సంఘటనలు ఆసక్తికరంగా ఉంటాయి. మంచి ప్రేమ కథతో సినిమా సాగుతుంది. ప్రేమికుల్లోని ఆకర్షణ, మనస్పర్థలను దర్శకులు వినోదాత్మకంగా తెరకెక్కించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. సెన్సార్ సభ్యులు క్లీన్ యూ సర్టిఫికెట్ ఇచ్చారు' అన్నారు.



నవ్వించి.. కవ్వించి.. మెప్పిస్తా!!

మాస్ మహారాజ రవితేజ నటించిన తాజా చిత్రం 'టచ్ చేసి చూడు'. ఇందులో రాశీ ఖన్నా, సీరత్ కపూర్ హీరోయిన్లుగా నటించారు. ఫిబ్రవరి 2న సినిమా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా రాశీ ఖన్నా సినిమా గురించిన పలు విశేషాల్ని మీడియాతో పంచుకున్నారు.

సినిమాలో నా పేరు పుష్ప. సాధారణంగా హీరోయిన్లకు కామెడీ చేయడానికి స్కోప్ ఉండదు. కానీ ఈ సినిమాలో నాకు ఆ అవకాశం దొరికింది. రవితేజకు, నాకు మంచి కామెడీ సీన్స్ ఉంటాయి. డబ్బింగ్ పూర్తి కాగానే హీరో రవితేజగారు నాకు ఫోన్ చేసి చాలా బాగ్ చేశావు అన్నారు. అదే నాకు బిగ్ కాంప్లిమెంట్. అలాగే ఈ సినిమాలో నేను చాలా అందంగా కనబడేలా దర్శకుడు విక్రమ్ సిరికొండ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. రవితేజ చాలా ఎనర్జిటిక్‌గా ఉంటారు. సెట్స్‌లో ఎప్పుడూ సరదాగా నవ్వుతూ, నవ్విస్తూ ఉంటారు. ఆయనతో వర్క్ నిజంగా చాలా బాగుంటుంది. ఆయనతో ఇంకో సినిమా చేసే అవకాశం వచ్చినా చేసేస్తాను. ఇదొక సిన్సియర్ పోలీసాఫీసర్ కథ. ఇందులో మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. అందరినీ ఎంటర్టైన్ చేస్తుంది. ముఖ్యంగా నా క్యారక్టర్ చాలా బాగుంటుంది. నా అందంతో కవ్విస్తూ, హాస్యంతో నవ్విస్తూ ప్రేక్షకుల్ని మెప్పించే పాత్ర నాది!!

రాజాధిరాజ.. రాజ మార్తాండ



పరిచయ చిత్రం 'లీడర్' సహా రానా సోలో హీరోగా నటించిన 'నేను నా రాక్షసి, నా ఇష్టం' వంటి సినిమాలు అతని కెరీర్‌కి ఆశించిన స్థాయిలో ఉపయోగపడలేదు. క్రిష్ దర్శకత్వంలో రానా నటించిన 'కృష్ణం వందే జగద్గురుమ్' అతనికి నటుడిగా మంచి గుర్తింపు ఇచ్చినా ఆ చిత్రం ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్‌కి మాత్రమే చేరువయ్యింది. దాంతో కొంచెం రూటు మార్చి.. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'బాహుబలి'లో రానా పోషించిన భల్లాలదేవతో అతని కెరీర్ మొత్తం మారిపోయింది. దానికి తోడు ఘాజి, నేనే రాజు నేనే మంత్రి చిత్రాలు కూడా హిట్టవ్వడంతో రానా కెరీర్ పీక్స్‌కి వెళ్ళిపోయింది. ముఖ్యంగా బాలీవుడ్‌లో మొదట్నుంచి రానా మెయింటైన్ చేస్తున్న రిలేషన్స్ అతనికి పెద్ద ప్లస్ అయ్యాయి. తెలుగు, హిందీ భాషల్లో రానాకున్న మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొని తమిళ్, మలయాళ భాషల్లో రానాకు ఆఫర్స్ వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే తమిళంలో ఓ చిత్రం చేస్తున్న రానా తాజాగా ఓ మలయాళ సినిమాకి కమిట్ అయ్యాడని సమాచారం. 'మార్తాండవర్మ' పేరుతో రూపొందనున్న ఈ చిత్రానికి ది కింగ్ ఆఫ్ ట్రావెన్ కోర్' అనేది ఉప శీర్షిక. రానా ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన చర్చల కోసం కేరళలో ఉన్నాడు. పనిలో పనిగా అక్కడి సంస్కృతి, సంప్రదాయాలపై అధ్యయనం చేస్తున్న రానా.. మల్లూవుడ్‌లోనూ పరిచయాలు పెంచుకునేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తమిళ్, మలయాళంలోనూ పాగా వేయడం ద్వారా తన మార్కెట్‌ను మరింత విస్తృతం చేసుకోవాలని రానా చేస్తున్న ప్రయత్నాలను కచ్చితంగా అభినందించాల్సిందే!

మరో రీమేక్‌పై మనసు పడ్డాడు



దక్షిణాది సినిమాల రీమేక్‌ల పట్ల ఉత్సాహంతో ఉండే బాలీవుడ్ హీరోల్లో అక్షయ్ కుమార్ ముఖ్యుడు. 'విక్రమార్కుడు' సినిమాను 'రౌడీ రాథోర్' పేరుతో రీమేక్ చేసి సూపర్ హిట్ కొట్టిన అక్షయ్.. 'స్టాలిన్' సినిమాని కూడా హిందీలో రీమేక్ చేసాడు. అంతేకాదు కెరీర్ మొదలు నుంచి చాలా సౌత్ సినిమాలను హిందీలో రీమేక్ చేశాడు ఈ కిలాడీ హీరో. ఈ పరంపరలో.. ఈ హీరో మరో సౌత్ సినిమా రీమేక్‌కు అక్కీ ఓకే చెప్పినట్టు సమాచారం. ఈసారి హారర్ కామెడీని ఎంచుకున్నాడు. అది కూడా లారెన్స్ సినిమాను. తమిళ, తెలుగు భాషల్లో హిట్టైన కాంచన-2 సినిమాను హిందీలో రీమేక్ చేయనున్నాడట అక్షయ్.



ఆర్థిక సర్వేలో బాలీవుడ్ డైలాగ్‌లు

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ 2017-18 ఆర్థిక సర్వేను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశీయ వృద్ధి రేటు 7 నుంచి 7.5 శాతం ఉండే అవ కాశం ఉందని సర్వేలో అంచనా వేశారు. కాగా, జీఎస్‌టీ మొదలు కొని వ్యవ సాయం, వాతావరణం.. ఇలా పలు అంశాలను ప్రస్తావించిన ఆర్థిక సర్వేలో బాలీవుడ్ సినిమాల్లోని ప్రముఖ డైలాగ్‌లు, పాటలు ఉపయోగించడం ఆసక్తిగా మారింది.

ఆర్థిక సర్వేలో సుదీర్ఘమైన న్యాయ వ్యవస్థ ప్రక్రియ గురించి ప్రస్తావించినప్పుడు బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ ప్రముఖ డైలాగ్ తారీఖ్ పర్ తారీఖ్ (రోజులు రోజులు గడుస్తున్నా)ను ఉపయోగించారు. సన్నీ డియోల్ నటించిన 'దామిని' చిత్రంలో ఒక సన్నివేశంలో కోర్టు తీర్పుతో ఉద్వేగానికి, అసహనానికి లోనైన సన్నీ 'తారీఖ్ పర్ తారీఖ్.. తారీఖ్ పర్ తారీఖ్' అని గట్టిగట్టిగా అరుస్తూ న్యాయవ్యవస్థపై అసంతృప్తి వ్యక్తం చేస్తాడు.

ఈ డైలాగ్‌ను సర్వేలో ఉటంకించారు. ఇక మరో సందర్భంలో మనోజ్ కుమార్ నటించిన 'ఉప్‌కార్' సినిమాలో పాటను ఉపయోగించారు. వాతావరణ మార్పులు, వ్యవసాయం గురించి ప్రస్తావిస్తూ, 'మేరే దేశ్ కీ ధర్తీ సోనా ఉగ్లే ఉగ్లే హీరే మోతీ (నా దేశపు మట్టిలో పంటలు బంగారం, వజ్రం, ముత్యాల్లా పండుతాయి) అని పేర్కొన్నారు. దేశీయ వ్యవసాయ పరిస్థితుల గురించి ఈ పాటలో చక్కగా వర్ణించారని సర్వేలో తెలిపారు.

మోడీ ఆశలపై నీళ్లు చల్లుతున్న బీహార్ సీఎం

- జమిలీ ఎన్నికలు సాధ్యం కావు
- గుజరాత్, కర్నాటక ఎలా వస్తాయి?
- జేడీ-యూ సమావేశంలో నితీశ్ వ్యాఖ్యలు
- బీహార్‌కు 2020లోనే ఎన్నికలన్న సీఎం




పాట్నా : దేశవ్యాప్తంగా పార్లమెంట్‌కు, అన్ని రాష్ట్రాలకూ ఒకేసారి ఎన్నికలు జరిపించాలన్న నరేంద్ర మోడీ ఆశయానికి సొంత కూటమి కీలక నేతల నుంచే మద్దతు కరవైంది. వచ్చే సంవత్సరం జమిలీ ఎన్నికలు సాధ్యం కానే కావని బీహార్ ముఖ్యమంత్రి, ఎన్డీయే కూటమి నేత నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. గుజరాత్, కర్నాటక వంటి రాష్ట్రాలపై భారాన్ని వేస్తాయని కూడా అన్నారు. చాలా రాష్ట్రాలు జమిలీ ఎన్నికలకు అంగీకరించబోవని అభిప్రాయపడ్డారు. గత సంవత్సరం బీహార్‌లో మహా కూటమి నుంచి బయటకు వచ్చి బీజేపీతో జట్టు కట్టిన నితీశ్ కుమార్ ఇలా మోడీ ఆశయంగా భావిస్తున్న సంస్కరణకు అడ్డు పడడం ఇదే తొలిసారి. కాగా, నితీశ్ వ్యాఖ్యలు అధికార పక్షంలోనే విపక్షం ఉందని గుర్తు చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానించారు. అన్ని రాష్ట్రాలకూ, కేంద్రానికీ ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, కనీసం ఐదేళ్ల పాటు ఎన్నికల వాతావరణం కనిపించదన్నది మోడీ అభిప్రాయం. పాట్నాలో జరిగిన జేడీ-యూ అంతర్గత సమావేశంలో నితీశ్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. బీహార్ ఎన్నికలు 2020 అక్టోబర్ - నవంబర్‌లోనే జరుగుతాయని, వచ్చే సంవత్సరం అసెంబ్లీని రద్దు చేసి పార్లమెంట్ ఎన్నికలతో పాటే రాష్ట్ర ఎన్నికలు జరుగుతాయని వస్తున్న వార్తలు అవాస్తవమని ఆయన కొట్టి పడేశారు. కాగా, దాణా కుంభకోణంలో నితీశ్ ప్రత్యర్థి లాలూ ప్రసాద్ యాదవ్ దోషిగా తేలి, జైలుకు వెళ్లిన తరువాత జమిలీ ఎన్నికలకు బీహార్ కూడా సిద్ధమైనట్టు కనిపిస్తోందని విశ్లేషణలు వచ్చాయి. ఇటీవలే గుజరాత్ ఎన్నికలు ముగిశాయని, కర్నాటకలో మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్నాయని గుర్తు చేసిన నితీశ్ ఈ రెండు రాష్ట్రాలూ ఏడాదిలోనే మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతాయని ఎలా భావిస్తారని కూడా నితీశ్ ప్రశ్నించడం గమనార్హం.

యోగి సర్కారు.. గవర్నర్ ఘాటు వ్యాఖ్యలు

ఉత్తర ప్రదేశ్ కాస్‌గంజ్‌లో జరిగిన మత ఘర్షణలపై ఆ రాష్ట్ర గవర్నర్ రామ్ నాయక్ తీవ్రంగా స్పందించారు. ఈ అల్లర్లు రాష్ట్ర ప్రతిష్ఠకు మచ్చ వంటివని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ మత ఘర్షణలు సిగ్గుచేటు అని ఆయన వ్యాఖ్యానించారు. గత తొమ్మిది, పది నెలల్లో మత ఘర్షణలు జరగడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణలతో అట్టుడికిన కాస్‌గంజ్‌లో ప్రస్తుతం పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నా అదుపులోనే ఉంది. ఇక్కడ జరిగిన ఘర్షణల్లో ఒక వ్యక్తి మృతి చెందిన సంగతి తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓ వర్గం బైకు ర్యాలీ నిర్వహించగా మరో వర్గం నుంచి ప్రతిఘటన ఎదురైంది. ఈ సందర్భంగా చోటు చేసుకున్న రాళ్ల దాడిలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.

నదిలో పడిన బస్సు : 36 మంది మృతి



కోలకతా : పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ జిల్లాలోని బలీర్‌ఘాట్ ప్రాంతంలో సోమవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వెళుతున్న బస్సు అదుపు తప్పి వంతెనపై నుంచి నదిలోకి దూసుకువెళ్లడంతో 36 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎనిమిది మంది గాయపడ్డారు. బస్సులో సుమారు 50 మంది ప్రయాణిస్తుండగా ఇప్పటి వరకూ కేవలం ఏడుగురిని గుర్తించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు నదియా జిల్లాలోని కరీంపూర్ నుంచి ముర్షిదాబాద్‌లోని బెర్హాంపూర్‌కు బయలుదేరింది. అజయ్ నదిపై నిర్మించిన బాల్లీ బ్రిడ్జిపై వేగంగా వెళుతున్న బస్సు అదుపు తప్పి నదిలో పడిపోయింది. దీంతో ప్రయాణికులను రక్షించేందుకు స్థానికులు ప్రయత్నించారు. పోలీసులు, రెస్క్యూ టీమ్‌లకు సమాచారం అందించారు. వారు సమయానికి సంఘటన స్థలికి రాకపోవడంతో ఆగ్రహించిన స్థానికులు పోలీసుల వాహనాలపై రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు నాలుగు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. మరింత ఆగ్రహించిన ఆందోళనకారులు పోలీసుల వాహనాలకు నిప్పు పెట్టారు. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రూ. 5 లక్షల పరిహారాన్ని ప్రకటించారు.

పాకిస్తాన్‌లో అత్యాచారాలకు కారణం బాలీవుడ్డే

- పాక్ నెటిజన్ల అభిప్రాయం
- అసభ్య కార్యక్రమాల వల్లే అత్యాచారాలు
- మళ్లీ తెర మీదకి వచ్చిన రేప్‌ల అంశం
- అక్కడ సంచలనం సృష్టిస్తున్న 7 ఏళ్ల బాలిక రేప్, మర్డర్
- మహిళలకు ఫుట్‌బాల్ వీక్షణపై ఆంక్షలు
- ముస్లిం చట్టాల ప్రకారం అది తప్పని వ్యాఖ్య
- వివాదాస్పద ఫత్వాలు జారీ చేసే దేవ్‌బండ్ సంస్థ



ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో ఇటీవల జైనాబ్ అనే 7 ఏళ్ల బాలిక మీద అత్యాచారం జరిపి, హత్య చేసి శవాన్ని రోడ్డు మీద పడేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు నిరసనగా పాకిస్తాన్ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అత్యాచారాలు జరగడానికి గల కారణాల విశ్లేషణ అక్కడ చర్చనీయంగా మారింది. ఇందులో భాగంగా పొందుపరచిన హ్యాష్‌టాగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. సినిమాలు, టీవీ కార్యక్రమాల్లో చూపించే అసభ్య సన్నివేశాల కారణంగా పాక్ యువత ప్రభావితమవుతోందని నెటిజన్లు అంటున్నారు. అంతే కాకుండా అక్కడ అత్యాచారాలకు ప్రధాన కారణం బాలీవుడ్ సినిమాలేనని వారు అభిప్రాయపడుతున్నారు. అందుకే బాలీవుడ్ సినిమాలు, భారతీయ సీరియళ్లు, టీవీ షోలపై నిషేధం విధించాలని వారు కోరుతున్నారు. పాకిస్తాన్ సంస్కృతిలో అశ్లీలత భాగం కాదని, టెలివిజన్ కంటెంట్ పేరుతో అసభ్యతను సంస్కృతిలో భాగం చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చివరకు ఉదయాన్నే వచ్చే వార్తల్లోనూ అశ్లీలతను చూపిస్తున్నారని ట్విట్టర్లో ట్వీట్లు చేస్తున్నారు.

ముస్లిం మహిళలు ఫుట్‌బాల్ చూడటం నిషేధం : ఫత్వా జారీ

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన దేవ్‌బండ్ సంస్థ ముస్లిం మహిళల్లో క్రమశిక్షణ అలవరచడమనే నెపంతో మరో ఫత్వాను జారీ చేసింది. ఇందులో భాగంగా ఫుట్‌బాల్ ఆటను మహిళలు చూడడంపై నిషేధం విధించింది. ఫుట్‌బాల్ ఆటగాళ్లు మోకాళ్ల వరకు దుస్తులు ధరించడం కారణంగా వారికి ముస్లిం మహిళలు ఆకర్షితులయ్యే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మహిళలు మగవారిని ఆ విధంగా చూడటం ముస్లిం చట్టాల ప్రకారం పాపం అని దేవ్‌బండ్ ప్రతినిధి ముఫ్తీ అతర్ కస్మీ అన్నారు. 2015లో సౌదీ అరేబియాలో జారీ చేసిన ఫత్వా ఆధారంగా ఈ కొత్త ఫత్వాను విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఫుట్‌బాల్ ఆటలో స్కోర్లు చూస్తూ ఎంజాయ్ చేయడానికి కాకుండా ఆటగాళ్ల కాళ్లను, తొడలను చూడడానికే ముస్లిం మహిళలు ఆసక్తి చూపిస్తున్నారని అప్పట్లో షేక్ సాద్ అల్ హజారీ ఫత్వా జారీ చేశారు. అలాగే భార్యలను ఫుట్‌బాల్ ఆట చూసేందుకు అనుమతిస్తున్న భర్తలకు కూడా ఆ ఫత్వాలో హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు అదే ఫత్వా మార్గదర్శకాలను దేవ్‌బండ్ సంస్థ కూడా అనుసరించినట్లు సమాచారం.

డ్రాగన్ కంట్రీ మరో రికార్డు!



బీజింగ్ : టెక్నాలజీని విస్తతంగా ఉపయోగించుకుంటున్న చైనా మరో రికార్డు సృష్టించింది. కేవలం 9 గంటల్లో ఏకంగా రైల్వే స్టేషన్‌నే నిర్మించి నిర్మాణ రంగంలో తమకు తిరుగులేదని నిరూపించింది. జనవరి 19న మొత్తం 1500 మంది రైల్వే సిబ్బందితో లాంగ్యాన్ పట్టణంలోని నాన్‌లాంగ్ రైల్వే స్టేషన్‌ను నిర్మించింది. చైనాలోని మూడు ప్రధాన రైల్వే లైన్లు అయిన గాంగ్‌లాంగ్ రైల్వే, గాన్‌రుయిలింగ్ రైల్వే, ఝూంగ్‌లాంగ్ రైల్వేలను అనుసంధానం చేసేందుకు ఈ స్టేషన్‌ను నిర్మించారు. పట్టాల ఏర్పాటు నుంచి సిగ్నలింగ్ వ్యవస్థ వరకు అన్నింటిని జాగ్రత్తగా ఏర్పాటు చేశారు. కేవలం 9 గంటల్లోనే మొత్తం పనులను పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైల్వే వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చైనా 247 కిలోమీటర్ల పొడవైన ప్రాజెక్టును చేపట్టింది. ఇందు కోసం రూ. 7 లక్షల కోట్లు వెచ్చిస్తోంది. తాజాగా నిర్మించిన రైల్వే స్టేషన్ అందులో భాగమే. ఈ స్టేషన్ నిర్మాణం వల్ల మధ్య, ఆగ్నేయ చైనాల మధ్య ఉన్న 7 గంటల ప్రయాణ దూరం ఇకపై గంటన్నరకు తగ్గిపోనుంది.

పార్క్‌లో జంటగా అడుగు పెట్టాలంటే వివాహ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి



కోయంబత్తూరు : పబ్లిక్ పార్కుల్లో కొంత మంది జంటలు చేసే పనుల వల్ల, కుటుంబంతో కలసి అక్కడికి వచ్చిన వారికి చాలా ఇబ్బంది కలుగుతుంది. కేవలం అలాంటి పనులు చేయడానికే పార్కులకు వచ్చే జంటలు కూడా ఉన్నాయి. అయితే, ఇలాంటి పనులను నియంత్రించే యోచనలో కోయంబత్తూరులోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ బొటానికల్ గార్డెన్స్ కొత్త నియమాలను తీసుకువచ్చింది. ఇందులో భాగంగా జంటగా పార్కులోకి వెళ్లాలనుకున్న యువతీ యువకులు కచ్చితంగా వివాహ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని నిబంధన పెట్టారు. పొదల మాటున కొన్ని జంటలు చేసే పనుల వల్ల తమకు ఇబ్బంది కలుగుతోందని చాలా ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో తాము ఈ నిర్ణయం తీసుకున్నామని పార్క్ నిర్వహణాధికారులు తెలిపారు. పార్కులో తిరుగుతున్నప్పుడు కూడా జంటలు కనిపిస్తే సర్టిఫికెట్ గురించి అడిగే హక్కు అధికారులకు ఉంటుందని, ఆ సమయంలో సర్టిఫికెట్ చూపించలేకపోతే, వారిపై పోలీసు కేసు నమోదు చేస్తామని వారు నిబంధనలో పేర్కొన్నారు. ఈ నిబంధన కారణంగా పార్కుకు హాజరయ్యే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయినట్లు సమాచారం. అయితే, ఈ నిర్ణయంపై కొంత మంది స్థానికుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వేళ పెళ్లై ఉండి, మ్యారేజ్ సర్టిఫికెట్ లేనివారు పార్కులోకి రాకూడదంటే ఎలా కుదురుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భార్యాభర్తలు అయి ఉండి, మ్యారేజ్ సర్టిఫికెట్ చూపిస్తే, లోపల వారు ఏ పాడు పని చేసినా ఫర్లేదా? ఇదేమైన ఫ్యామిలీ బిజినెస్ పార్కా? అని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అప్పుడప్పుడు మంచం మీద పడుకొని కూడా ట్వీట్ చేస్తా

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- కొన్ని సార్లు నేను చెబుతుంటే ఇతరులు ట్వీట్ చేస్తారు
- తప్పుడు వార్తలపై స్పష్టత ఇచ్చేందుకు ట్విట్టర్ వారధి
- ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్ : సామాజిక మాధ్యమం ట్విట్టర్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా క్రియాశీలకంగా ఉంటారు. ప్రజలకు ఏదైనా చెప్పాలన్నా, ఏ విషయం గురించైనా కామెంట్ చేయాలన్నా, పాలసీలు, హెచ్చరికలు, ఖండనలు ఇలా అన్ని విషయాలకూ ఆయన ట్విట్టర్‌నే వారధిగా వాడుకుంటారు. ఇటీవల ఓ బ్రిటీష్ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను మంచం మీద పడుకుని కూడా కొన్ని సార్లు ట్వీట్ చేస్తానని, అప్పుడప్పుడు తాను చెబుతుంటే ఇతరులు ట్వీట్ టైప్ చేస్తుంటారని ట్రంప్ అన్నారు. ఏమాత్రం ఆలోచించకుండా పెట్టినట్టుగా అనిపించే ట్రంప్ ట్వీట్లను చాలా మంది విమర్శిస్తుంటారు. కానీ ట్రంప్ మాత్రం తప్పుడు వార్తలపై స్పష్టత ఇచ్చేందుకు, ప్రజలకు అందుబాటులో ఉండేందుకే తాను ట్విట్టర్‌ను ఉపయోగిస్తానని చెబుతున్నారు. 'అలాంటి సామాజిక మాధ్యమం ఉండకపోయి ఉంటే నన్ను నేను సమర్థించుకునే అవకాశం కలిగి ఉండేది కాదు. ఒక్క రోజులో నా గురించి లక్షల కొద్దీ నకిలీ వార్తలు వస్తుంటాయి. వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ట్వీట్లు చేస్తుంటాను' అని ట్రంప్ తెలిపారు. రోజంతా తాను వైట్‌హౌస్ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ ముఖ్యమైన విషయాల గురించి స్పందించడానికి పొద్దున గానీ, సాయంత్రం పూట గానీ ఎక్కువగా ట్వీట్లు చేస్తానని ట్రంప్ తెలిపారు. అలాగే ఆయన ఆహారపు అలవాట్ల గురించి, బ్రిటన్‌లో తనకు ఉన్న ఫాలోయింగ్ గురించి కూడా ట్రంప్ ఈ ఇంటర్వ్యూలో చర్చించారు.

మైనస్ 30 డిగ్రీల చలిలో రెపరెపలాడిన జాతీయ జెండా



శ్రీనగర్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మైనస్ 30 డిగ్రీల గడ్డ కట్టే చలిలో, సముద్ర మట్టానికి 18 వేల అడుగుల ఎత్తున జాతీయ పతాకాన్ని ఎగురవేసి జవాన్లు తమ దేశ భక్తిని చాటుకున్నారు. హిమాలయ సరిహద్దులోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు జెండా ఎగురవేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చేతిలో జాతీయ జెండా పట్టుకుని మంచు గడ్డల మధ్య సైనికులు నడుస్తుండడం ఈ వీడియోలో చూడవచ్చు. ఈ వీడియోను ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. వాతావరణ పరిస్థితులను లెక్క చేయకుండా భారత ప్రజలను క్షేమంగా ఉంచడమే కాకుండా, సమయానికి తగినట్లుగా తమ దేశ భక్తిని చాటుకున్న జవాన్లను ట్విట్టర్ జనం పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. వారు చూపించిన దేశ భక్తికి ఫిదా అయిన నెటిజన్లు ఈ వీడియోకు శభాష్ అని, గర్వపడుతున్నా మని కామెంట్లు పెడుతున్నారు.

కాశ్మీర్‌లో ఉద్రిక్తత : పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ

- ఇంటర్నెట్ సేవలు బంద్
- భద్రతా బలగాల వాహన శ్రేణిపై దాదాపు 250 మందికి పైగా నిరసనకారుల రాళ్ల దాడి
- అధికారి నుంచి ఆయుధాన్ని లాక్కునేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులు
- ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన సైన్యం, ఇద్దరు పౌరులు మృతి



శ్రీనగర్ : కాశ్మీర్ లోయలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. షోపియాన్ జిల్లాలోని గోవాంపురా ప్రాంతంలో భద్రతా బలగాల వాహన శ్రేణిపై దాదాపు 250 మందికి పైగా నిరసనకారులు రాళ్లు రువ్వారు. ఒక అధికారి నుంచి ఆయుధాన్ని లాక్కునేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. వారిని చెదరగొట్టేందుకు కాల్పులు జరపడంతో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. దీనితో కాశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారుల మృతికి నిరసనగా వేర్పాటువాదులు బంద్‌కు పిలుపు ఇచ్చారు. దీనితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉండేందుకు ముందస్తుగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. దీనితో అన్ని దుకాణాలు, వ్యాపార సముదాయాలు మూతపడ్డాయి. ప్రజా రవాణా స్తంభించిపోయింది. బారాముల్లా, బనిహాల్ మధ్య రైల్వే సేవలను నిలిపివేయగా, పుల్వామా, అనంత్ నాగ్, కుల్గాం, షోపియాన్ జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపేశారు. కాశ్మీర్ లోయ అంతటా ఇంటర్నెట్ స్పీడు తగ్గించారు. ఈ పరిస్థితులపై జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ విచారం వ్యక్తం చేశారు. మరో పక్క ఘటనపై పూర్తి నివేదిక సమర్పించవలసిందని రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సైన్యాన్ని ఆదేశించారు.

ఇండియా అంటే ఇష్టం



దావోస్ : భారత్ పర్యటనకు రావాలని ఉందని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, పాకిస్తాన్ యువతి మలాలా యూసుఫ్‌జాయ్ ఆకాంక్ష వ్యక్తం చేసింది. డబ్ల్యూఇఎఫ్‌లో పాల్గొన్న సందర్భంగా దావోస్‌లో ఆమె మాట్లాడుతూ, భారత్ అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది. భారతీయ సినిమాలు, టీవీ కార్యక్రమాలు చూసి హిందీ నేర్చుకున్నానని చెప్పింది. తనకు మద్దతు ఇస్తూ ఉత్తరం రాసిన ఓ భారతీయ బాలిక భవిష్యత్తులో తాను ఇండియాకు ప్రధాన మంత్రినవుతానని పేర్కొందని గుర్తు చేసుకుంది. నేటి బాలికల ఉన్నత ఆశయాలకు నిదర్శనంగా నిలిచిన ఆ ఉత్తరం తన హృదయాన్ని తాకిందని తెలిపింది. భవిష్యత్తులో తాను పాకిస్తాన్ ప్రధానినై, తమ రెండు దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు కృషి చేస్తానని మలాలా ఆశాభావం వ్యక్తం చేసింది. తన పోరాటం భారత్‌లోని బాలికల కోసం కూడా కొనసాగుతుందని ఆమె స్పష్టం చేసింది. భావి తరాలకు బాలికలే భవిష్యత్తు అన్న సంగతి మరువవద్దని ఆమె సూచించింది. బాలికలకు కేవలం విద్య అందిస్తే సరిపోదన్న మలాలా వారికి నచ్చిన రంగంలో రాణించేందుకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని సూచించింది.

మా అమ్మ, నాన్న గర్వపడ్డారు: దీపికా పదుకొణె

- బెదరింపులను తట్టుకుని నిలబడేలా నా తల్లిదండ్రులు పెంచారు
- పరిస్థితిని హ్యాండిల్ చేయగలనని వారికి తెలుసు
- సినిమా చూడగానే వీడియో కాల్ చేశారు
- మొదటి వారాంతంలో రూ. 100 కోట్ల మార్కు దాటిన 'పద్మావత్'
- సినిమాకు కలసివచ్చిన దీర్ఘ వారాంతం
- శని, ఆది వారాల్లో పెరిగిన కలెక్షన్లు
- వివాదాలు, ఆందోళనలను తలదన్నేలా వసూళ్లు
- విడుదల కుదరదని చెప్పిన మలేషియా సెన్సార్ బోర్డ్
- ముస్లింల మనోభావాలు దెబ్బ తీసే సన్నివేశాలున్నాయని వ్యాఖ్య
- ఇస్లాం మతస్థులు నిరసనలు తెలిపే ప్రమాదం



ముంబయి : 'పద్మావత్' సినిమా విషయంలో ఆ చిత్రం యూనిట్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. దీపికా పదుకొణె రాజ్‌పుత్ కర్ణి సేనకు ప్రధాన లక్ష్యంగా మారింది. ఒక దశలో దీపిక తలకు వెలకట్టిన నిరసనకారులు ఆమె చెవి, ముక్కు కోసిన వారికి నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు కూడా. అయినప్పటికీ, దీపిక ఎలాంటి ఆందోళనా వ్యక్తం చేయలేదు. నిరసనకారులకు దీటైన సమాధానం చెప్పే ప్రయత్నం చేసింది. ఇక తీవ్ర నిరసనల మధ్య విడుదలైన 'పద్మావత్' మంచి టాక్‌తో నడుస్తోంది. ఈ క్రమంలో తీవ్ర భావోద్వేగానికి గురైన దీపిక మాట్లాడుతూ, బెదరింపులను తట్టుకుని నిలబడేలా పేరెంట్స్ తమను పెంచారని తెలిపింది. ఈ వివాదం రేగిన సందర్భంలో ఒక్కసారి కూడా తమ పేరెంట్స్ నీ దగ్గరకు వచ్చి ఉంటాం అని అనలేదని చెప్పింది. ఎందుకంటే ఈ పరిస్థితిని తాను హ్యాండిల్ చేయగలనని వాళ్లకు తెలుసని చెప్పింది. ఏది తప్పు, ఏది ఒప్పు అని తెలుసుకునేలా తనను పెంచారని చెప్పింది. తనకు, తన చెల్లెలికి ధైర్యం తల్లిదండ్రులేనని తెలిపింది. 'పద్మావత్' సినిమా చూసిన వెంటనే వీడియో కాల్ చేశారని, ఆ సమయంలో వారి ముఖాలు గర్వంతో, ఆనందంతో వెలిగిపోయాయని చెప్పింది.

తీవ్ర నిరసనలు, ఆందోళనల మధ్య విడుదలైనప్పటికీ వసూళ్ల విషయంలో 'పద్మావత్' చిత్రం ఏ మాత్రం తగ్గడం లేదు. మొదటి రెండు రోజుల్లోనే రూ. 50 కోట్ల మార్కును దాటేసిన ఈ చిత్రం మొదటి వారాంతానికి రూ. 100 కోట్ల మార్కును దాటింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్ర, శని, ఆదివారాల్లో దీర్ఘ వారాంతం ఈ సినిమాకు కలసివచ్చింది. శని, ఆదివారాల్లో మెట్రో నగరాల్లో ఎక్కువ కలెక్షన్లు వచ్చినట్లు తెలుస్తోంది. పెయిడ్ ప్రీవ్యూస్‌తో కలిపి నాలుగు రోజుల్లో పద్మావత్ చిత్రం రూ. 110 కోట్ల వరకు వసూలు చేసినట్లు బాక్సాఫీస్ ఇండియా వెబ్‌సైట్ తెలియజేసిది. నిజానికి విశ్లేషకుల అంచనా ప్రకారం మొదటి వారాంతంలో రూ. 140 కోట్లకు పైగా వసూలు చేయాల్సి ఉంది. కానీ కొన్ని రాష్ట్రాల్లో సినిమా ప్రదర్శనకు అడ్డంకులు రావడంతో వసూళ్లు పడిపోయాయని బాక్సాఫీస్ ఇండియా వెల్లడించింది. ఈ చిత్రం బుధవారం రూ. 5 కోట్లు (పెయిడ్ ప్రీవ్యూస్), గురువారం రూ. 19 కోట్లు, శుక్రవారం రూ. 32 కోట్లు, శనివారం రూ. 27 కోట్లు, ఆదివారం రూ. 30 కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ, వయాకామ్ 18 సంస్థతో కలసి రూ. 180 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు.

మలేషియాలో 'పద్మావత్' సినిమా విడుదలపై నిషేధం

అష్టకష్టాల మధ్య భారత్‌లో సంజయ్ లీలా భన్సాలీ 'పద్మావత్' చిత్రం విడుదలై విజయవంతంగా నడుస్తున్న సంగతి తెలిసిందే. అయితే, మలేషియాలో మాత్రం ఈ సినిమా విడుదలకు అక్కడి సెన్సార్ బోర్డ్ ఎల్పీఎఫ్ ఒప్పుకోలేదు. ముస్లింల మనోభావాలను దెబ్బ తీసే సన్నివేశాలు ఉన్నాయని, మలేషియాలో ఎక్కువ మంది ముస్లింలు ఉన్న కారణంగా ఈ సినిమా విడుదలకు అంగీకరించడం లేదని ఎల్పీఎఫ్ చైర్మన్ మహ్మద్ జాంబేరీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. సినిమా కథాంశమే ముస్లింల భావాలకు వ్యతిరేకంగా ఉందని ఆయన అన్నారు. అయితే, సినిమాలో హిందువులను కించపరిచే విషయాలు ఉన్నాయని భారత్‌లో కర్ణి సేన నిరసనలు, ఆందోళనలు చేసిన సంగతి తెలిసిందే. మరో ముస్లిం దేశం పాకిస్తాన్‌లో ఎలాంటి కట్స్ లేకుండా ఈ సినిమా విడుదలకు అక్కడి సీబీఎఫ్సీ అంగీకరించడం ఏమిటో... మళ్లీ ముస్లింలను కించపరిచే కథాంశమంటూ మలేషియాలో నిషేధించడం ఏమిటో అర్థం కాక జనం జుట్టు పీక్కుంటున్నారు.

రాజీవ్‌పై బాదల్ సంచలన ఆరోపణలు



చండీగఢ్ : సిక్కు వ్యతిరేక అల్లర్లను అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ స్వయంగా పర్యవేక్షించారని పంజాబ్ మాజీ సీఎం, అకాలీ దళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఆరోపించారు. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం చెలరేగిన సిక్కు వ్యతి రేక అల్లర్లను పరిశీలించేందుకు రాజీవ్ తనతో ఢిల్లీ అంతటా కలియతిరిగారని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా బాదల్ ప్రస్తావించారు. జగదీష్ టైట్లర్ వ్యాఖ్యల ప్రకారం రాజీ వ్ గాంధీ సిక్కుల హత్యాకాండను దగ్గర ఉండి పర్యవేక్షించారని స్పష్టమవుతోం దని బాదల్ ఆరోపించారు. టైట్లర్ వెల్లడించిన విషయాలను సీబీఐ సీరియస్‌గా పరిశీలించాలని కోరారు. ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో జరిగిన సిక్కువ్యతిరేక అల్లర్లపై సుప్రీం కోర్టు ఇటీవల నూతన సిట్‌ను ఏర్పాటు చేసి కేసుల పునర్విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. 1984 అక్టోబర్ 31న ఇందిరా గాంధీని ఆమె బాడీగార్డులు కాల్చి చంపిన అనంతరం ఢిల్లీ, యూపీ, హర్యానా, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో చెలరేగిన అల్లర్లలో 3325 మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలోనే 2,733 మంది మరణించారు.

ధోని జట్టుపై పేలుతున్న జోకులు

చెన్నై : ఐపీఎల్‌లో రెండేళ్ల నిషేధం తరువాత పునరాగమనం చేస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై సోషల్ మీడియా వేదికగా జోకులు పేలుతున్నాయి. బెంగళూరు వేదికగా జరిగిన వేలంలో జట్టు యాజమాన్యం డబ్బులన్నీ వృథా చేసిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలానికి ముందే కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని, సురేశ్ రైనా, రవీంద్ర జడేజాలను రిటైన్ పద్ధతిలో అట్టిపెట్టుకున్న విషయం తెలిసిందే. మిగిలిన 22 మంది ప్లేయర్లను సీఎస్‌కే వేలంలో దక్కించుకుంది. అయితే, జట్టు ఎంపికపై అభిమానులు తీవ్ర నిరాశ చెందారు. యువ క్రికెటర్లను కాదని సీనియర్ క్రికెటర్లను తీసుకోవడంపై వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జట్టు యాజమాన్యం కొనుగోలు చేసిన మొత్తం 25 మంది ఆటగాళ్లలో 11 మంది ప్లేయర్లు వయసు రీత్యా 30 ఏళ్లకు పైబడినవారే కావడం విశేషం. ఈ వ్యవహారమే అభిమానులకు ఆగ్రహం తెప్పిస్తోంది. సోషల్ మీడియాలో వారి ఫోటో షాప్ నైపుణ్యానికి పని చెప్పి మరి సీఎస్‌కే యాజమాన్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కాకుండా హర్భజన్ సింగ్‌ను తీసుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ధోని జట్టుకు పెన్షన్ పథకం అమలు చేయండని కొందరంటే ఆట కంటే వయస్సునే పరిగణనలోకి తీసుకున్నారని మరికొందరు ట్రోల్ చేస్తున్నారు.

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇదే

- మరోసారి బౌలర్లను నమ్ముకున్న సన్‌రైజర్స్
- రీటెయిన్డ్ ఆటగాళ్లుగా డేవిడ్ వార్నర్, భువనేశ్వర్ కుమార్
- రైట్ టు మ్యాచ్ కింద రషీద్ ఖాన్, శిఖర్ ధావన్, దీపక్ హుడా
- మిగిలినవారంతా జట్టుకు కొత్తే



హైదరాబాద్ : ఐపీఎల్ సీజన్ 11కు ఆటగాళ్ల వేలం ముగిసింది. దీంతో ఐపీఎల్‌లో పాల్గొనే జట్లు పూర్తి రూపు సంతరించుకున్నాయి. బౌలింగే బలంగా సన్‌రైజర్స్ గతంలో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ సారి కూడా సన్‌రైజర్స్ బౌలర్లనే నమ్ముకుంది. దీంతో మరోసారి బలమైన బౌలింగ్‌తో టైటిల్ వేటకు బయలుదేరుతోంది.

సన్ రైజర్స్ హైదరాబాదు జట్టు ఆటగాళ్ల వివరాల్లోకి వెళితే, డేవిడ్ వార్నర్ (12.5 కోట్లు), మనీష్ పాండే (11 కోట్లు), రషీద్ ఖాన్ (9 కోట్లు), భువనేశ్వర్ కుమార్ (8.5 కోట్లు), శిఖర్ ధావన్ (5.2 కోట్లు), వృద్ధిమాన్ సాహా (5 కోట్లు), సిద్ధార్థ్ కౌల్ (3.8 కోట్లు), దీపక్ హుడా (3.6 కోట్లు), ఖలీల్ అహ్మద్ (3 కోట్లు), సందీప్ శర్మ (3 కోట్లు), కేన్ విలియమ్సన్ (3 కోట్లు), బ్రాత్‌వైట్ (2 కోట్లు), షకీబ్ ఉల్ హసన్ (2 కోట్లు), యూసుఫ్ పఠాన్ (1.9 కోట్లు), శ్రీవత్స గోస్వామి (కోటి), మహ్మద్ నబీ (కోటి), క్రిస్ జోర్డాన్ (కోటి), బాసిల్ థంపి (95 లక్షలు), స్టాన్ లేక్ (50 లక్షలు), టి. నటరాజన్ (40 లక్షలు), సచిన్ బేబి (20 లక్షలు), బిపుల్ శర్మ (20 లక్షలు), మెహ్దీ హసన్ (20 లక్షలు), రికీ భుయ్ (20 లక్షలు), తన్మయ్ అగర్వాల్ (20 లక్షలు)లను సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. ఈ మొత్తం ఆటగాళ్ల కోసం జట్టు యాజమాన్యం 79.35 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. జట్టు వద్ద ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఇంకా 65 లక్షల రూపాయలు మిగిలి ఉండడం విశేషం. రీటెయిన్డ్ ఆటగాళ్లుగా డేవిడ్ వార్నర్, భువనేశ్వర్ కుమార్‌లను ఉంచుకున్న జట్టు, రైట్ టు మ్యాచ్ రిజర్వ్‌గా రషీద్ ఖాన్, శిఖర్ ధావన్, దీపక్ హుడాలను ఎంచుకుంది. మిగిలిన ఆటగాళ్లను వేలంలో సొంతం చేసుకుంది.

గంభీర్ చేజేతులా చేసుకున్నాడు : కేకేఆర్

కోలకతా : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అనగానే గుర్తు వచ్చే ఆటగాళ్లలో గౌతమ్ గంభీర్ కచ్చితంగా ఉంటాడు. అయితే, తాజాగా జరిగిన ఐపీఎల్ వేలంలో అతడిని సొంత జట్టు కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రెండు సీజన్లలో కేకేఆర్‌కు ఐపీఎల్ టైటిల్స్ అందించిన క్రికెటర్‌కు అవమానం జరిగిందని అంటూ కేకేఆర్ ఫ్యాన్స్ కొందరు ట్వీట్లు చేశారు. అయితే, దీనిపై కేకేఆర్ సీఈఓ వెంకీ మైసూర్ వివరణ ఇచ్చుకున్నారు. గంభీర్‌కు సారీ చెబుతూ కేకేఆర్ టీమ్ వదులుకోవడానికి ఆ క్రికెటరే కారణమని అది ఎలాగో వివరించాడు. సోషల్ మీడియాలో ఈ విషయాలు వైరల్ అవుతున్నాయి. ఈ వేలంలో స్టార్ క్రికెటర్, మాజీ కెప్టెన్ గంభీర్‌ను తీసుకోవాలని ముందుగానే కేకేఆర్ యాజమాన్యం ప్లాన్ చేసుకుంది. అతడిపై మాకు ఎప్పటికీ నమ్మకం ఉంది. కానీ వేలానికి ముందు గంభీర్ తమకు కొన్ని విషయాలు చెప్పాడు. తన కోసం వేలంలో ఆసక్తి చూపించవద్దని, ఆర్టీఎం (రైట్ టు మ్యాచ్) ద్వారా కూడా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించవద్దని అన్నాడు. గంభీర్ ప్లాన్స్ ఎలా ఉన్నాయో.. అతడు దేని కోసం ఎదురుచూస్తున్నాడో మాకు తెలియదు. దీనితో గౌతీకి ఏ విధంగా సాయం చేయలేకపోయామని, సారీ గంభీర్ అంటూ కేకేఆర్‌తో తమ ఏడేళ్ల అనుబంధాన్ని సీఈఓ గుర్తు చేసుకున్నారు. కేకేఆర్ ఫ్యాన్స్ గంభీర్ నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గౌతీని ఢిల్లీ డేర్‌డెవిల్స్ రూ. 2.8 కోట్లతో సొంతం చేసుకుంది. దీనితో గంభీర్ తిరిగి సొంత గూటికి చేరినట్లయింది.

అండర్ 19 వరల్డ్ కప్

నేడు భారత్, పాక్ క్రికెట్ పోరు

- స్టేడియం ఫుల్!
- క్రీస్ట్ చర్చ్ లో సెమీస్ ఆడనున్న రెండు దేశాలు
- టిక్కెట్లు హాట్ కేకులే
- తొలి సెమీస్‌లో ఆఫ్గన్‌ను ఓడించిన ఆసీస్



క్రైస్ట్‌చర్చ్ : క్రికెట్‌లో చిరకాల శత్రువులైన భారత్, పాకిస్తాన్ మధ్య మంగళవారం న్యూజిలాండ్‌లో కీలకమైన పోరాటం సాగనుంది. అండర్ 19 వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్ మైదానంలో ఇండియా, పాక్ జట్లు సెమీఫైనల్ మ్యాచ్‌లో తలపడనున్నాయి. భారత కాలమానం ప్రకారం, మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానున్నది. ఇక భారత్, పాక్ క్రికెట్ మ్యాచ్ అంటే, అది ప్రధాన టీమ్ ఆడినా, అండర్ 19 ఆడినా ఒకటేనని ఈ మ్యాచ్‌కు అమ్ముడైన టిక్కెట్ల సంఖ్యే సూచిస్తోంది. స్టేడియం కెపాసిటీ మొత్తం అమ్ముడయ్యాయని, అభిమానుల నుంచి వచ్చే డిమాండ్‌ను బట్టి అదనపు స్టాండ్ ఏర్పాటుకు వీలు ఉందని స్టేడియం నిర్వాహకులు ప్రకటించారు. కాగా, తొలి సెమీస్‌లో పసికూన ఆఫ్గనిస్తాన్ జట్టు ఆస్ట్రేలియాను దాదాపు ఓడించినంత పని చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 4 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేయగా, ఆఫ్గన్ జట్టు 181 పరుగులకు ఆలౌట్ అయింది. ఇక, భారత్, పాక్ మ్యాచ్ విజేతతో ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ ఆడనున్నది.

ఐపీఎల్ వేలంలో పాల్గొన్న అతిపిన్న వయస్కురాలు జాన్వి మెహతా

- ఆమె నటి జూహీ చావ్లా కూతురు
- లండన్‌లో చదువుకుంటున్న 17 ఏళ్ల జాన్వి
- కోలకతా నైట్‌రైడర్స్ జట్టు ఫ్రాంచైజీలో జూహీ ఒకరు



బెంగళూరు : ఇటీవల బెంగళూరులో నిర్వహించిన ఐపీఎల్ ఆటగాళ్ల వేలంలో ప్రీతి జింటా తరువాత అందరి దృష్టిని ఆకర్షించిన యువతి మరొకరు ఉన్నారు. పక్కన ఉన్నవారి సూచనల మేరకు ఆటగాళ్ల కోసం వేలంలో పోటీ పడిన ఈ 17 ఏళ్ల యువతి పేరు జాన్వి మెహతా. బాలీవుడ్ నటి జూహీ చావ్లా కూతురు. కోలకతా నైట్‌రైడర్స్ జట్టు ఫ్రాంచైజీలో జూహీకి భాగస్వామ్యం ఉంది. అందుకే వేలంలో పాల్గొనడానికి తల్లితో పాటు జాన్వి కూడా హాజరైంది. వేలానికి హాజరైన వారిలో అతిపిన్న వయస్కురాలిగా జాన్వి నిలిచింది. ప్రస్తుతం లండన్‌లో చదువుకుంటున్న జాన్వి ఈ మధ్యే ఇండియా వచ్చింది. వేలం అనంతరం మీడియాతో మాట్లాడిన జాన్వి తమ జట్టు క్రిస్ లిన్‌ను సొంతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పింది. త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ మ్యాచ్‌లకు కూడా తల్లితో కలసి జాన్వి హాజరయ్యే అవకాశం ఉందని ఓ అంచనా.

ఐపీఎల్ చిత్రాలు!

- అపర కుబేరుడికి దక్కింది రూ. 30 లక్షలే అయితే, సెక్యూరిటీ గార్డుకు రూ. 20 లక్షల జాక్‌పాట్
- బిర్లా వారసుడిని దక్కించుకున్న రాజస్థాన్ రాయల్స్
- పంజాబ్ ఫ్రాంచైజీకి చేరిన సెక్యూరిటీ గార్డు మంజూర్‌దార్
- ఐపీఎల్ వేలం తరువాత హాట్ టాపిక్



బెంగళూరు : ఆర్యమాన్ విక్రమ్ బిర్లా! ఇండియాలోని వ్యాపార దిగ్గజ కుటుంబాల్లో ఒకటైన బిర్లా సామ్రాజ్యానికి వారసుడు. కుమార మంగళం బిర్లా కుమారుడు. పుట్టుకతోనే నోటిలో వెండి చెంచా పెట్టుకుని పుట్టాడని చెప్పవచ్చు. మంజూర్‌దార్! కాశ్మీర్‌లో కూలి పని చేసుకునే వ్యక్తి ఇంట పుట్టిన బిడ్డ. రోజు గడిచేందుకు సెక్యూరిటీ గార్డుగా పని చేస్తుంటాడు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. కానీ, వారిద్దరి కలా ఒక్కటే. క్రికెటర్‌గా రాణించాలని, తమను తాము నిరూపించుకోవాలని తపన పడుతుంటారు. అందుకు అనునిత్యమూ శ్రమిస్తుంటారు కూడా. ఇక వారిద్దరూ ఐపీఎల్ 11వ సీజన్ వేలం కోసం రాగా, ఆర్యమాన్‌ను రాజస్థాన్ రాయల్స్ జట్టు రూ. 30 లక్షలకు కొనుగోలు చేయగా, పంజాబ్ ఫ్రాంచైజీ మంజూర్‌దార్ ను రూ. 20 లక్షలకు సొంతం చేసుకుంది. భిన్న నేపథ్యాలు కలిగిన వారిద్దరూ ఐపీఎల్ వేలం తరువాత హాట్ టాపిక్‌గా మారారు. తన చేతులతో కోట్లు ఖర్చు పెట్టే ఆర్యమాన్‌కు రూ. 30 లక్షల మొత్తం చాలా తక్కువ కాగా, పేదరికంలో మగ్గే మంజూర్‌కు ఈ రూ. 20 లక్షలు ఎంత ముఖ్యమో వేరే చెప్పనక్కరలేదు. ఓ రకంగా అతనికి ఇది లైఫ్ టైమ్ అవకాశాన్ని కలిగించిన జాక్‌పాటే. ఇక మరి రెండు నెలల తరువాత జరిగే పోటీల్లో ఎవరి సత్తా ఏ మేరకు తమ ఫ్రాంచైజీలకు మేలు కలిగిస్తుందో వేచి చూడాలి.

అయోడిన్ లోపం వలన పర్యవసానాలను నివారించుట

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం

NATIONAL HEALTH MISSION

అయోడిన్ లోపం వలన :-
మాతృత్వ సమయంలో
• గర్భ విచ్ఛిన్నం
• చలనరహిత పుట్టుక
• అసంపూర్ణ పిండ అభివృద్ధి
• పిండం ద్వారా మెదడు దెబ్బతినడం
శైశవంలో
• గాయిటర్ (మెడలో వాపు)
• Hypothyroidism
• క్రెటినిజమ్
• గాయపడిన మెదడు మరియు శారీరిక అభివృద్ధి
యవ్వనంలో
• గాయిటర్ (మెడలో వాపు)
• Hypothyroidism
• గాయపడిన మానసిక స్థితి

ప్రతిరోజూ చాలా తక్కువ పరిమాణాలలో అయోడిన్ అవసరము

సిఫార్సు చేయబడిన ప్రతిదిన అయోడిన్ అలవెన్స్

0-5 సం॥లు	-	90 µg/రోజుకి
6-12 సం॥లు	-	120 µg/రోజుకి
≥13 సం॥లు	-	150 µg/రోజుకి
గర్భిణులు/బాలింతలు	-	250 µg/రోజుకి

కేవలం అయోడైజ్డ్ ఉప్పునే వినియోగించండి



అయోడైజ్డ్ ఉప్పు దేశం మొత్తంలో లభిస్తోంది

అయోడిన్ లోపం వలన ఇబ్బందుల నుండి మిమ్మల్ని సంరక్షించుకోండి

davp 17135/13/0020/1617

GIVE IDEAS & SUGGESTIONS FOR
MANN KI BAAT
YOUR THOUGHTS MAY BE SHARED BY THE PM WITH THE ENTIRE NATION!
SHARE YOUR INPUTS ON THE NARENDRA MODI APP
THROUGH A MISSED CALL ON 1922
OR LOGIN TO WWW.MYGOV.IN

నేషనల్ అయోడిన్ డెఫిషియెన్సీ డిస్‌ఆర్డర్స్ కంట్రోల్ ప్రొగ్రామ్(NIDDCP)
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
www.mohfw.nic.in

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·